# సీపీఐ (మావోయిస్టు) పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్‌కు అరుణారుణ జోహార్లు



పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ దేవ్‌కుమార్ సింగ్ (అరవింద్, సుజిత్, నిశాంత్) 2018, మార్చి నెల 3వ వారంలో తీవ్ర అనారోగ్యంతో 65 సం॥ల వయస్సులో తుదిశ్వాస విడిచాడు. ఆయన చాలా కాలం నుండి బీపీ, సుగర్ వ్యాధులతో పోరాడుతుండే. 3సం॥ క్రితం కండ్లు బాగా దెబ్బతిన్నాయి. ఆయన చివరికి గుండెపోటుతో అమరుడయ్యాడు. బీహార్ రాష్ట్రం జహానాబాద్ జిల్లాలో దేవ్‌కుమార్‌సింగ్ ఒక మధ్య తరగతి రైతుకుటుంబంలో జన్మించాడు. పాట్నాలో బీఎస్సీ పూర్తి చేసాడు. విద్యార్థి దశలోనే ఆనాటి విద్యార్థి యువజనోద్యమ వెల్లువలో క్రియాశీల పాత్ర పోషించాడు. ఆ క్రమంలో విప్లవోద్యమంలోకి ప్రవేశించి సహచర విప్లవకారులతో కలిసి కమ్యూనిస్టు క్రాంతికారీ సంఘటన్ (సీకేఎస్)లో చేరాడు. ఆ తర్వాత సీకేఎస్‌ను మునుపటి పార్టీ యూనిటీలో విలీనం చేసాడు. పార్టీయూనిటీలో పనిచేసి కేంద్రకమిటీ నాయకులలో ఒకరిగా ఎదిగాడు. 1998లో పీపుల్స్‌వార్, పార్టీయూనిటీ రెండూ విలీనం కావడంతో ఐక్య పీపుల్స్‌వార్ పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడుగా పనిచేసాడు. పీపుల్స్‌వార్-ఎమ్‌సీసీఐ రెండు స్రవంతులు 2004లో విలీనమై సీపీఐ (మావోయిస్టు) ఏర్పడిన తర్వాత సీసీఎమ్‌గా, సీఎమ్‌సీ, ఈఆర్‌బీఎం సభ్యుడుగా పనిచేసాడు. 2013లో జరిగిన సీసీ-4వ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యుడుగా కోఆప్ట్ అయ్యి అమరుడయ్యేవరకు అదే బాధ్యతల్లో కొనసాగాడు. బీహార్-జార్ఖండ్ విప్లవోద్యమంలో 4 దశాబ్దాల పైబడిన విప్లవాచరణతో ఆయన విప్లవోద్యమ పెరుగుదలకు, విస్తరణకు చేసిన కృషి ఎంతో విలువైనది.

1970వ దశకం నాటి తీవ్ర కల్లోల పరిస్థితుల్లో, ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో విద్యార్థి యువజనుల్లో పెల్లుబికిన కసి ఆనాటి ప్రజాస్వామిక ఉద్యమ వెల్లువకు తోడ్పడింది. అటువంటి వెల్లువలో మిలిటెంట్ విద్యార్థి నాయకుడు దేవ్‌కుమార్‌సింగ్ గొప్ప అనుభవాన్ని సంపాదించాడు. అప్పుడే బెంగాల్‌లో సీఎమ్ నాయకత్వంలోని నక్సల్బరి సాయుధ రైతాంగ పోరాటం దేశవ్యాపితంగా ప్రభావం చూపడంతో దేవ్‌కుమార్‌సింగ్ యొక్క సరైన పంథా అన్వేషణ ఫలించింది. జేపీ నడిపిన సంపూర్ణ విప్లవ ఉద్యమం తనకు నెగెటివ్ టీచర్ అని, అది నక్సలిజం అనే సరైన మార్గానికి చేర్చిందని చెప్పాడు. అదే కాలంలో మధ్య బీహార్‌లో జరిగిన చారిత్రక భోజ్‌పూర్ రైతాంగ సాయుధ పోరాటం, కామ్రేడ్ జోహార్ ప్రభావం బలంగా ఉన్నాయి. ఆ ఉద్యమాల్లో దొర్లిన పొరపాట్లను సరిదిద్దుకునే వైఖరిని చేపట్టిన వారందరూ 1977-79 మధ్య సీకేఎస్‌లో చేరారు. ఇది కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ విప్లవ జీవితంలో తొలిమెట్టు.

కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ డెహరీ-ఆన్-సోన్ (రోహతాస్) ప్రాంతంలో కార్మిక ఉద్యమంతో సంబంధాలు పెట్టుకుని, అభివృద్ధి చేయడంలో విజయాలు సాధించాడు. ఆ క్రమంలోనే కామ్రేడ్ నారాయణ సన్యాల్ నేతృత్వంలోని సీపీఐ (ఎంఎల్) పార్టీయూనిటీతో సంబంధాలు ఏర్పడ్డాయి. 1980లో వారితో సీకేఎస్ యూనిట్


# క్రాంతి


### లోపలి పేజీల్లో...


| | | |
|---|---|---|
| 5 రాష్ట్రాల ఎన్నికలు | ... | 4 |
| ట్రంప్ తెచ్చిన సుంకాల | ... | 10 |
| ఆర్‌బీఐ | ... | 15 |
| భీమాకోరేగాం | ... | 18 |
| మేధావుల నిర్బంధం | ... | 21 |
| పార్టీ | ... | 24 |
| రామ మందిరం | ... | 29 |
| అమరులు | ... | 31 |
| పోరాట వార్తలు | ... | 37 |



**సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి., తెలంగాణ, ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక**

**సంపుటి: 43 సంచిక: 1** **2019, ఫిబ్రవరి** **వెల: పది రూపాయలు**

విలీనమై యూనిటీ ఆర్గనైజేషన్‌గా మార్పు చెందింది. 1982లో ఇదే పంజాబ్ కామ్రేడ్స్‌ను కలుపుకుని సీపీఐ (ఎమ్ఎల్) పార్టీ యూనిటీగా సంఘటితమయ్యింది. ఇది కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ విప్లవ జీవితంలో రెండవ మెట్టు.

పీయూ పార్టీ 1980 దశకంలో మధ్య మరియు దక్షిణ బీహార్‌లలో సాయుధ పోరాటాన్ని ప్రారంభించింది. మగధ్, కోయల్-కైమూర్ ప్రాంతాలలో కేంద్రీకరించి పనిచేసింది. కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ పీయూ నాయకత్వంలో తన స్వంత ప్రాంతమైన జహనాబాద్‌లో తనలాగే జేపీ ఉద్యమ భ్రమల నుండి బయటపడిన మిలిటెంట్ యువకులపై ఆధారపడి భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాన్ని, వ్యవసాయక విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేసాడు. 1980ల మధ్య నాటికి పాట్నా, జహనాబాద్, గయ, ఔరంగాబాద్ జిల్లాల్లోని వందలాది గ్రామాల్లో రైతాంగ పోరాటాలు తెగువతోను, త్యాగ సాంప్రదాయాలతోను కొనసాగాయి. భూమిసేన బేనర్ కింద ప్రతీఘాతుక కుర్మీ భూస్వాములంతా ఏకమై విప్లవోద్యమ ప్రజాపునాదిని అణగదొక్కడానికి పెద్దఎత్తున దాడి చేసారు. పీడిత ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో మిలిటెంట్ ప్రతిఘటనా పోరాటాలు జరిగాయి. వాటిని ముందుకు తీసుకువెళ్ళేందుకు మొదటి రెగ్యులర్ ఎర్ర ప్రతిఘటనా సాయుధ దళాల నిర్మాణం జరిగింది.

కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ గొప్ప ఉద్యమ కారుడు. తన ఉపన్యాసాల ద్వారా రైతాంగాన్ని ఉత్సాహపరచి మిలిటెంటు పోరాటాలకు సిద్ధపరిచేవాడు. రైతాంగ మిలిటెంట్ పోరాటాలతో భూస్వాములు గ్రామాలను వదిలి పట్టణాలకు పారిపోయారు. భూస్వాముల ప్రైవేట్ సేనలను రైతాంగం వర్గకసితో పోరాడుతూ మిలిటెంట్ దాడుల్లో శిక్షించారు. సికారియ గ్రామానికి చెందిన రాంపర్వేష్, దుఖాన్‌సింగ్ లాంటివారిని, కన్సారా, రాంపూర్‌ఛాయి వంటి మారణకాండలు జరిపిన క్రూరమైన భూస్వాములను, రాజాయాదవ్, షేఖన్ వంటి బందిపోటు ముఠాలని నిర్మూలించారు. మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ సమితి నాయకుడుగా దేవ్‌కుమార్‌సింగ్ పాత్ర ప్రధానమైనది. అతడు పీడిత రైతాంగ నాయకుడుగా సమర్ధవంతంగా ప్రతిఘటనకు నాయకత్వం వహించి రైతాంగాన్ని భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటంలో ముందుకు నడిపించాడు.

మగధ్ రీజియన్‌లో పిప్రా, రురాస్, బిఘా, బెల్చీ, భగోడిహ్ వంటి చోట్ల దళితులపై అగ్రకుల భూస్వామ్య సైన్యాలు సాగిస్తున్న హత్యాకాండలకు నిరసనగా దళితులను సమీకరించి భూస్వామ్య ప్రైవేట్ సైన్యాలపై ప్రతిఘటనా చర్యలను విజయవంతం చేసాడు. 50కి పైగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాడు. రైతాంగం, దళితులు భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో కదిలి విప్లవోద్యమం అభివృద్ధి చెందడం, అనేక ప్రాంతాలకు విస్తరించడంతో భూస్వాముల పునాదులు కదిలి, వారి అధికారం కూలిపోసాగింది. 1984 నుండి భూమిసేన నాయకులు ఎమ్‌కేఎస్ఎస్ పెట్టిన షరతులకు లొంగి వచ్చారు. వారిపై రైతాంగం జరిమానాలు విధించింది. ఆ ప్రాంతంలో పోలీసు క్యాంపులు ఎత్తివేశారు. రైతాంగం పై పెట్టిన తప్పుడు కేసులు ఉపసంహరించి, జైలు నుండి విడుదలచేసారు.

ఈ పరిణామాలను రాజ్యం చూస్తూ ఊరుకోలేదు. గయ డివిజన్‌లోకి వేల కొలది పోలీసు, పారామిలటరీ బలగాలు వచ్చాయి. క్యాంపులు పెట్టారు. దాడులు ప్రారంభించారు. 1983 లో మదువాలో ఎమ్‌కేఎస్ఎస్ మహాసభపై దాడిచేసి జరగకుండా విచ్ఛిన్నం చేసారు. 1986లో ఏప్రిల్ 19న అర్వల్‌లో ఎమ్‌కేఎస్ఎస్ రాష్ట్ర మహాసభపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 23 మందిని హత్యచేసారు. 70 మందిని గాయపరిచారు. దీనిని 'మినీ జలియన్‌వాలాబాగ్' అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల మందిని అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసి జైళ్ళల్లో పెట్టారు. రాజ్య నిర్బంధానికి వ్యతిరేకంగా సర్వత్రా ప్రజా చైతన్యం వెల్లువెత్తింది. ఒకగొప్ప అల లాగ లక్షలాది మంది ప్రజలు సమీకృతులు కావడంతో సమరశీల ప్రజా ప్రతిఘటనా ఉద్యమాలు ముందుకు వచ్చాయి. అర్వాల్ సంఘటనకు నిరసనగా 1987లో రాష్ట్ర అసెంబ్లీని ఘెరావ్ చేసేంత ఉన్నత స్థాయికి ప్రజా నిరసనోద్యమం చేరుకుంది. ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను తాత్కాలికంగా ఉపసంహరించినా, తర్వాత ఎమ్‌కేఎస్ఎస్‌పై నిషేదం విధించి అసెంబ్లీ ఘెరావ్‌ను పాశవిక దాడులతో అడ్డుకుంది.

మగధ్ రీజియన్‌లో చారిత్రక ప్రజా వెల్లువకు దారితీసిన విప్లవోద్యమ నిర్మాత కామ్రేడ్ దేవ్‌కుమార్ నుండి నేర్చుకోవలసిన నూతనాంశాలు చాలానే ఉన్నాయి. 1. ప్రజా ఉద్యమాన్ని చట్ట వ్యతిరేకంగా నడపడం 2. చిన్న ప్రాంతంలోనే ఉద్యమం జరుగుతున్నా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి ప్రజా సంఘనిర్మాణం చేయడం. 3. ఎమ్‌కేఎస్ఎస్‌ను క్రియాశీలంగా నడపడం. 4. వేల సంఖ్యలో క్రియాశీలక కార్యకర్తలు, వారి సంఖ్యకు పదింతలు సభ్యత్వంతో సంఘాన్ని నడపడం. 5. సాయుధ దళ కార్యకలాపాలను ప్రజా ఉద్యమంతో సమన్వయించడం 6. బహిరంగ ప్రజాసంఘాన్ని రహస్య సంఘ నిర్మాణంతో మిలితం చేసి నడపడం 7. అగ్రకుల భూస్వామ్యాన్ని ఓడించేందుకు అన్ని కులాల పీడితవర్గాన్ని ఐక్యంగా నిలబెట్టి మిలిటెంట్ పోరాటం చేయడం మొదలైనవి.

మొత్తం పలామా జిల్లా అంతటా, రోహతాస్, భబువా, ఔరంగాబాద్, పట్నా, భోజ్‌పూర్, బక్సర్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాలకు ఉద్యమం విస్తరించింది. 1988-90ల మధ్య కోయల్ కైమూర్ ప్రాంతంలో కూడా ఒక ప్రజావెల్లువవచ్చి మరి కొన్ని గెరిల్లా దళాల్ని ఏర్పరిచారు. మిలీషియా మద్దతుతో టీసీఓసీల ద్వారా శత్రు సైనిక ఆపరేషన్లను విజయవంతంగా నిలువరించగలిగారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాల నుంచి విముక్తి ప్రాంతాల లక్ష్యంతో గెరిల్లా జోన్ల నిర్మాణానికి జరిగిన కృషిలో కామ్రేడ్ దేవ్‌కుమార్ అవగాహన, ఆచరణ తోడ్పడ్డాయి. బీహార్‌లో గెరిల్లాజోన్లు ఏర్పాటు మూల

మలుపుకు కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ కీలక భూమికను పోషించాడు. 1987 నుండి దేవ్‌కుమార్‌సింగ్ రాజకీయ, నిర్మాణ, సైనిక కార్యక్రమాలను రూపొందించడంలోను, రాజకీయ, సైనిక శిక్షణ అందించడంలోను, మిలిటరీ కమాండ్ వ్యవస్థల నిర్మాణంలోను, శత్రు బలగాల నుండి ఆయుధాలు స్వాధీనం చేసుకుని గెరిల్లా దళాలను సాయుధం చేయడంలోను ముఖ్యమైన పాత్రను నిర్వహించాడు. ఆవిధంగా పార్టీ చేసిన కృషి ఫలితంగా బీహార్‌లో 1995 నుండి రాజ్య వ్యతిరేక సాయుధ పోరాటం ప్రధాన లక్షణంగా మారింది.

1994-2000 మధ్య కాలంలో 9 ఆంబుష్‌లు, 10 రెయిడ్లు విజయవంతం చేసారు. 60 మంది పోలీసులను ఖతంచేసి 176 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అనేక టీసీఓసీలలో దేవ్‌కుమార్‌సింగ్ ప్రధాన పాత్ర పోషించడమే కాక పీఎల్‌జీఏ నిర్మాణంలో కూడా ప్రధానం అయ్యాడు. ఆ విధంగా గెరిల్లా యుద్ధాన్ని, పార్టీ పంథాను అభివృద్ధి చేయడంలో ముఖ్యమైన పాత్ర నిర్వహించాడు.

కామ్రేడ్ అరవింద్ గెరిల్లా యుద్ధాన్ని ఉన్నతంగా అభివృద్ధి చేసాడు. నిర్దిష్ట గెరిల్లా యుద్ధ చర్యల ద్వారా చలన యుద్ధానికి సంబంధించిన లక్షణాలను అభివృద్ధి చేయడం కోసం ఆయన తీవ్రంగా కృషి చేశాడు. జహానాబాద్ జైల్ బ్రేక్, భండరియా, ధర్‌ధరియా, అమువాటికర్ వంటి పలు గెరిల్లా చర్యలు ఇందుకు నమూనాలుగా నిలుస్తాయి. ఈఆర్‌సి పరిధిలో బీహార్ రీజియన్‌లో కోయల్-కైమూర్ ప్రాంతంలో ఏర్పడిన మొదటి కంపెనీకి ఆయన ప్రత్యక్ష నేతృత్వం వహించాడు. నిర్విరామ కృషి సాగించడం ద్వారా గెరిల్లా యుద్ధంలో అనేక నూతన అనుభవాలను అందించాడు. రాజకీయ-సైనిక క్యాంపుల నిర్వహణలో క్రియాశీల ఆత్మరక్షణా పద్ధతులను అభివృద్ధి చేసి ఒక నమూనాను పార్టీ, పిఎల్‌జీఏ ముందుంచాడు. కేవలం మిలటరీ పథకాలను రూపొందించడమే కాక వాటిని నిర్దిష్టంగా అమలు చేయడంలో ఆయన ప్రత్యక్ష నేతృత్వం వహించాడు. ఆయన నిరంతరం ఫీల్డ్‌లో పీఎల్‌జీఏ కంపెనీలో ఉంటూ పార్టీకీ, పీఎల్‌జీఏకూ ప్రత్యక్ష నేతృత్వం వహిస్తూండిన ఫలితంగా శత్రువుకు ప్రధాన టార్గెట్లలో ఒకడుగా మారాడు. వందలాది-వేలాది శత్రు బలగాలు ఆయనను అంతమొందించడం కోసం నిరంతరం వేట సాగిసుండేవి. అయినప్పటికీ శత్రు దాడులను ఆయన ఏమాత్రం లక్ష్యపెటేవాడు కాదు. శత్రువుకు ఎన్నడూ వెన్ను చూపలేదు. ఆయనను మట్టుబెట్టడానికి ప్రత్యేకంగా శత్రువు కౌంటర్ గెరిల్లా ఆపరేషన్లు చేపట్టిన చాలా సందర్భాలలో వాటిని ఎదురుదెబ్బతీయడం కోసం ఆయన నేతృత్వంలో పీఎల్‌జీఏ బలగాలు అనేక సాహసిక కౌంటర్ దాడులు నిర్వహించాయి. వీటిలో శత్రు బలగాలను ఒక మేరకు నిర్మూలించాయి. ఇందులో దుమ్‌రా ఎన్‌కౌంటర్ (లాతేహార్, 2008), బోర్హా కౌంటర్ దాడి చర్య (గుమ్లా, లోహర్‌దగా, లాతేహార్ సరిహద్దు, 2010), పిరీ మకన్‌పూర్ కౌంటర్ దాడి చర్య (లాతేహార్, 2011) ఆపరేషన్ ఆక్టోపస్ బ్రేక్ (పలామూ, 2012)లో భాగంగా జరిగిన కరండీహ్ ఎన్‌కౌంటర్, కరండీహ్ హెలికాప్టర్‌పై దాడి, చెమో-సానేయా ఎన్‌కౌంటర్, సివిల్-లురూ కెరాకోనా ఎన్‌కౌంటర్ (గుమ్లా, 2013), భోర్‌వాఖండ్ రాజ్‌గఢ్ కౌంటర్ దాడి చర్య (లాతేహార్, 2013), కుమాడీ బోర్హా కౌంటర్ దాడి చర్య (గుమ్లా, 2014), చాంపీ పాఠ్-బాంస్ పహార్ వద్ద శత్రు ఆంబుష్‌ను విఫలం చేసిన చర్య (గుమ్లా, 2015), సనాయీ టాంగర్ ఘాఘ్‌రా కౌంటర్ దాడి చర్య (గుమ్లా, 2015), దుబచాహీ ఖైరా వద్ద శత్రు ఆంబుష్‌ను విఫలం చేసిన చర్య (లాతేహార్, 2015), బుఢా పహాడ్ కౌంటర్ దాడి చర్య (లాతేహార్, 2015), బుఢా పహాడ్‌లో శత్రు ఆపరేషన్ 'ప్రచండ'ను తిప్పికొట్టిన చర్య (ఝార్ఖండ్‌లోని లాతేహార్, గఢవా జిల్లాల, ఛత్తీస్‌గఢ్‌లోని బలరాంపూర్ జిల్లా మధ్య సరిహద్దు ప్రాంతం, 2016), బుఢా పహాడ్ కౌంటర్ దాడి చర్య (2017) మొదలైన ముఖ్యమైన అత్యంత సాహసోపేతమైన కౌంటర్ దాడడి చర్యలుగా పేర్కొనవచ్చు.

2007లో జరిగిన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్‌లో అన్ని కమిటీలలోకి తిరిగి ఎన్నికకావడం జరిగింది. రీజనల్ మిలటరీ కమిషన్‌లో ఉండి పలు టీసీఓసీలకు, కేంద్రీకృత ఆపరేషన్లకు నేతృత్వం అందించాడు. పార్టీలో ఉన్నత స్థాయి ఉత్తమ కమాండర్లలో కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ ఒకడిగా కేడర్ల ప్రేమాభిమానాలను చూరగొన్నాడు. చొరవ, దృఢసంకల్పం, ధైర్య సాహసాలు, త్యాగనిరతి, సమయస్ఫూర్తి దేవ్‌కుమార్‌సింగ్‌లో నున్న యుద్ధకళను ఇనుమడింపచేసాయి. సైనిక అవసరాలు పరిష్కరించే విధంగా సప్లై బాధ్యతలు నిర్వహించడంలోను, ఐఈడీలను రూపొందించడంలోను, శిక్షణనివ్వడంలోను దేవ్‌కుమార్‌సింగ్ పాత్ర ఎన్నదగినది.

కామ్రేడ్ దేవ్‌కుమార్‌సింగ్ రెండుసార్లు అరెస్టయ్యి చిత్రహింసలను, జైలు నిర్బంధాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నాడు. కార్మిక కర్షక యోధుడు, కమాండర్, నాయకుడు దేవ్‌కుమార్‌సింగ్ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు.

కామ్రేడ్ ఆరవింగ్ జీవితం పార్టీకీ, భారత పీడిత వర్గాల యువతీ, యువకులకు ఆదర్శం:

మొత్తంగా చూస్తే, కామ్రేడ్ అరవింద్ జీవితం దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గంలో ఎన్ని ఎగుడు-దిగుళ్లు, ఆటు-పోట్లు, మెలికలు-మలుపులు ఎదురైనా, ఎంతమంది తన సహచర కామ్రేడ్స్ తన కళ్లముందే అమరులైనా ఎన్నడూ నిరాశ అనేది దరిచేరనీయకుండా నిర్విరామంగా కృషి చేస్తూ ప్రజలపై, పార్టీపై, ప్రపంచ కార్మికవర్గంపై విశ్వాసముంచి పోరాడిన చరిత్రతో కూడినది. భారతదేశంలో ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయడంలో ప్రత్యేకించి పార్టీ పంథాను నిర్దిష్టంగా అన్వయించడంలో ఆయన సేవలు అపారమైనవి. తీవ్రమైన అనారోగ్యంతో ఉండి కూడా చివరి వరకూ అజ్ఞాతంలో వ్యూహాత్మక ప్రాంతంలోనే ఉంటూ పార్టీ శ్రేణులకు, పీఎల్‌జీఏ బలగాలకు ప్రత్యక్ష నేతృత్వం అందించాడు.

# ఐదు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

2018 నవంబర్, డిసెంబర్ మాసాలలో ఐదు రాష్ట్రాలలో శాసనసభల ఎన్నికలు జరిగి డిసెంబర్ 11న ఫలితాలు వెల్లడయ్యాయి. ఐదు రాష్ట్రాలలోను బీజేపీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు చెప్పారు. మూడు రాష్ట్రాలలో బీజేపీ పాలన పోయి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంది. మిజోరాంలో మిజో నేషనల్ ఫ్రంట్ కాంగ్రెస్ నుండి అధికారాన్ని చేజిక్కించుకుంది.

ఈ ఎన్నికలు రేపు జరగబోయే 2019 సార్వత్రిక ఎన్నికలకు (17వ లోక్‌సభ, కొన్ని శాసనసభలకు) సెమీఫైనల్స్‌గా అందరూ భావించారు. ఎన్నికల ఫలితాల సరళి, ఆ వెంటనే జరుగుతున్న పరిణామాలు రాజకీయ పార్టీల్లో ముఖ్యంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ వర్గాల్లో కలుగుతున్న కలవరం, వెంట వెంటనే అవి తీసుకుంటున్న నిర్ణయాలు, అలాగే బీజేపీ యేతర పార్టీల ఐక్య కూటమి ప్రయత్నాలు ఫైనల్స్‌కు జరుగుతున్న సన్నాహాలుగానే ఉన్నాయి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత అన్ని రాజకీయ పార్టీలు తమ తమ విశ్లేషణలను ముందూ వెనుకగా ప్రకటించాయి. ఆ విశ్లేషణలలో నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటాయని మనం ఆశించలేం. వారి వారి చెప్పుచేతల్లో ఉండే ప్రచార, ప్రసార మాధ్యమాల్లో, సోషల్ మీడియాలో ఆయా పార్టీల నాయకులు, వారి వివిధ శ్రేణులు వెలుబుచ్చే అభిప్రాయాలు కూడ విశ్వసనీయతను కల్పించడం లేదు. ఈ ఎన్నికల ఫలితాలు వారి వారి కార్యాచరణను, నైజాలను బయట పెట్టాయి. విస్తృత స్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను, నాయకుల వ్యవహార శైలిని ప్రజలు అర్థం చేసుకున్నారు.

2014 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కేంద్రంలోకి వచ్చినప్పటి నుండి అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలే ఇప్పుడు ఐదు రాష్ట్రాలలోని మూడు రాష్ట్రాలలో ఓటమికి, మిగిలిన రెండు రాష్ట్రాలలో కూడా వ్యతిరేకత బలపడడానికి కారణమయ్యింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సంక్షోభంతో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నా రైతులకిచ్చిన హామీలు అమలుకాలేదు. నాలుగున్నర సం॥లలో వ్యవసాయాభివృద్ధికి చేసింది ఏమీ కనబడలేదు. సం॥కి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నెరవేరలేదు సరికదా నాలుగున్నర సం॥లలో మరో 2 కోట్ల ఉద్యోగాలు ఊడ బెరికి నిరుద్యోగ సమస్యను రెండింతలు చేసారు. ఈ మధ్య ఎన్ఎస్ఎస్ విడుదల చేసిన సర్వేలో దేశంలో నిరుద్యోగం పెరిగినట్లుగా ప్రకటించింది. ధరలు, ద్రవ్యోల్బణం, దరిద్రం, ఆకలి చావులు, అనారోగ్య మరణాలు యదావిధిగా కొనసాగాయి. ఈ పరిస్థితుల్లో ఏక పక్షంగా, వ్యక్తిగతంగా మోదీ తీసుకున్న నోట్లరద్దు ప్రజల దగ్గరున్న ఆఖరి రూపాయని కూడా ఊడ్చి పెట్టింది. మొత్తం ఆర్థిక వ్యవస్థను, ఉత్పత్తి రంగాన్ని ప్రభావితం చేసింది. ప్రజల జీవన ప్రమాణాలు ఒక్కసారిగా పడిపోయాయి. దీనికి తోడు వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) తో కొట్టిన దెబ్బ ప్రజలు తిరిగి కోలుకోలేని విధంగా పడింది. చేతి వృత్తులు, చిరు వ్యాపారాలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడడంతో మిగిలిన జీవనాధారాలన్ని పోయి, బతుకు మార్గం మూసుకుపోయింది. అసలే నిత్యవసర వస్తువులు కొనలేని వారికి అవి లేకుండాబతకడం తప్పని సరిగా మారి ప్రజల జీవితాలు నెగెటివ్‌గా ప్రభావితం అయ్యాయి. ఇవన్నీ ఆర్థికాంశంతో ముడిపడిన, జీవన పోరాటంపై పడిన కోలుకోలేని దెబ్బలయితే, మరో పక్కన జీవితానికి సంబంధించిన సామాజిక, రాజకీయ అంశాలలో సైతం అనేక గట్టి దెబ్బలే పడ్డాయి.

బ్రాహ్మణ హిందూ ఫాసిస్టు విధానాలతో, కుహన దేశభక్తితో బీజేపీ అనుసరించిన విధానాల వలన ముస్లిం మైనారిటీలు, దళితులు, ఆదివాసులు, మహిళలకు ప్రాణ, మాన రక్షణకు ప్రమాదం ఏర్పడింది. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఉద్యమ శక్తులను, విస్థాపన సమస్య బతుకు సమస్యగా మారిన ప్రజలు పోరాట మార్గం ఎంచుకున్నందుకు ఆ ప్రజలను,

---

వారి మధ్యనే ఆయన అమరుడయ్యాడు. ఆయన నిస్వార్థంగా విప్లవం కోసం కృషి చేసిన కార్మికవర్గ యోధుడు, కమాండర్, నాయకుడు, ప్రజలతో, పార్టీ కేడర్లతో మమేకమై, వారి విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడు. పార్టీకి రాజకీయంగా ఎంత దృఢంగా నాయకత్వాన్ని అందించేవారో, అలాగే నిరంతరం హాస్యోక్తులతో ప్రజలను, కేడర్లను రంజింపజేసేవాడు. సహచర కామ్రేడ్స్‌కు తన అపార విప్లవ అనుభవాలను అందిస్తూ వారిని ఉత్తేజపరిచేవాడు. ప్రత్యేక విషయాలపై అధ్యయనం కొనసాగించేవాడు. సాదాసీదా కమ్యూనిస్టు జీవితం గడిపాడు. ఆయన ఆవిష్కరించిన ఆదర్శాలు పార్టీలో పై నుంచి కింది వరకూ క్యాడర్లకు, పీఎల్‌జీఏ కమాండర్లకు, యోధులకు, నూతన తరం క్యాడర్లకు, వివిధ పీడిత వర్గాల ప్రజలకు ఆదర్శనీయం. ఆయన అమరత్వంతో భారత విప్లవం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. అయితే భారత విప్లవోద్యమంలో, అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమంలో, పీడిత ప్రజల హృదయాల్లో ఆయన సదా జీవించే ఉంటారు. వీరందరికీ సాదా ప్రేరణనిస్తూనే ఉంటారు.

రండి! భారత విప్లవ నాయకులలో ఒకరుగా విప్లవోద్యమానికి ఎనలేని సేవలు చేసిన కామ్రేడ్ అరవింద్ ఆదర్శాలను ఎత్తిపడదాం! విప్లవోద్యమం ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితిని అధిగమించడానికి ఆయన చూపిన మార్గంలో పురోగమించి విప్లవోద్యమాన్ని మరింత ఉన్నత స్థాయికి అభివృద్ధి చేద్దాం! ఆయన కలలు గన్న నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేస్తూ సోషలిజం-కమ్యూనిజం స్థాపించేంత వరకూ అవిశ్రాంతంగా పోరాడుతామని శపథం చేద్దాం! ✦

ఆదివాసులను లక్ష్యంగా చేసుకున్నారు. ఆయా ప్రాంతాలను యుద్ధ క్షేత్రాలుగా మార్చివేసి వివిధ ఆపరేషన్ల పేరుతో నిరంతరం దాడులు చేస్తూ బూటకపు ఎదురుకాల్పుల పేరిట కాల్చి చంపుతున్నారు. మీడియాను, యంత్రాంగాన్ని పూర్తిగా కంట్రోల్‌లో ఉంచుకుని అసత్య ప్రచారం చేస్తున్నారు. హిందుత్వ రాజ్యాన్ని 'నూతన భారతాన్ని' నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారు. అనేక జాతులు, మతాలు, కులాలు, సెక్షన్ల ప్రజానీకంతో కూడిన భారతదేశాన్ని కుల, మత, జాతి విద్వేషాలు రెచ్చగొట్టి చీల్చి అనైతికంగా పరిపాలిస్తున్న బీజేపీ విధానాలకు ప్రజలు విసిగి వేసారి ఉన్నారు. అందుకే సెమీఫైనల్స్‌లో రాబోయే ఫైనల్స్ చిత్రాన్ని అర్థమయ్యేంతగా ప్రజలు (ఓట్లువేసి) ఆడి చూపించారు. ఇప్పుడు రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో బయల్పడిన బీజేపీ ప్రభుత్వ అవినీతి కుంభకోణం దేశ రాజకీయాలను ఒక కుదుపు కుదుపుతున్నది.

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి పెద్ద షాక్ అని చెప్పవచ్చు. బీజేపీ, సంఘ్‌పరివార్ శక్తులు కన్నకలల పేకమేడ కూలిపోయింది. 2014 ఎన్నికల్లో గెలిచాక 'కాంగ్రెస్ నుండి భారతదేశాన్ని విముక్తి చేసి' 50 సం॥ నిరాటంకంగా హిందుత్వ శక్తుల రాజకీయ, సామాజిక ఆధిపత్యాన్ని కొనసాగించాలని కలలుగన్నారు. మోదీ ఆ తర్వాత ఆదిత్యనాథ్ అంటూ తమ శ్రేణులల్లో ప్రచారం చేసుకున్నారు. 2014లో ఘన విజయం తర్వాత 4 1/2 సం॥ కాలంలో వారి ఆధిపత్యం కొనసాగడం కారణంగా వారి దీర్ఘకాలిక లక్ష్యమైన హిందుత్వ రాజ్యస్థాపనకు శత విధాల ప్రయత్నిస్తున్నారు. ఆ ఆశయాలు నెరవేర్చుకునే పథక రచనలు ఎదురుతిరగడంతో (అదీ ముఖ్యంగా వారికి బలమున్న హిందీ రాష్ట్రాలలో) వారికి మింగుడుపడడం లేదు.

బీజేపీ ఐదు రాష్ట్రాలలో ఏ ఒక్క రాష్ట్రంలోను ఆశించిన ఫలితాలను పొందలేకపోయింది. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇదే సరళి ఉంటే కేంద్రంలో కూడా అధికారాన్ని నిలుపుకోగలదా అనే అనుమానాలు, భయాలు సంఘ్ పరివార్ క్యాంపులో అలజడి సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను విస్మరించింది. మరో పక్కన హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, హిందుత్వ శక్తుల్ని అన్ని కేంద్ర సంస్థలలోకి చొప్పించి, ఆధిపత్యం చెలాయించడం కోసం ప్రయత్నించడంతో విద్యా, న్యాయవ్యవస్థలు, ఆర్‌బీఐ, సీబీఐ లాంటి కేంద్ర సంస్థలు స్వతంత్రతను కోల్పోతున్నాయి. మరీ ముఖ్యంగా భారత రాజ్యాంగ ప్రాదేశిక సూత్రాలకు భిన్నంగా వ్యవహరించడం, కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, ప్రాంతీయ విబేధాలు సృష్టించడం, కేంద్ర సంస్థల స్వతంత్రతను దెబ్బతీయడం, ప్రజల తిండి మీద, విశ్వాసాల మీద దాడి చేయడం (మూకదాడులు), ప్రశ్నించిన మేధావుల్ని అరెస్టు చేయడం, ప్రకృతి వనరులను సామ్రాజ్యవాదులకు దోచిపెట్టడాన్ని, ప్రతిఘటించిన ప్రజల్ని కాల్చి చంపడం, వారి పక్షాన నిలిచినందుకు ప్రజాస్వామిక కార్యకర్తలను కుట్ర కేసులు పెట్టి జైళ్ళలో నిర్బంధించడం, దేశాన్ని ఫాసిస్టు రాజ్యంగా మార్చి వేయడంతో వాటిని సహించని ప్రజలు కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

కేంద్రం గ్రామీణ ప్రాంతాలను, వ్యవసాయాన్ని, రైతాంగ సమస్యలను, ప్రత్యేకించి రైతాంగం ఆత్మహత్య చేసుకుంటున్నప్పటికి వారి బతుకుల్లోకి తొంగి చూడని పరిస్థితి కారణంగా, అనేక రాష్ట్రాల రైతాంగం దూరప్రాంతాల నుండి లాంగ్ మార్చ్‌లతో పెద్ద పెద్ద ప్రదర్శనలు నిర్వహించారు. ముంబాయి, ఢిల్లీ వీధుల్లో వారికి అన్ని సెక్షన్ల ప్రజలు మద్దతునిచ్చారు. వాళ్ళు వ్యవసాయం భారమవుతుందన్నారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించాలని, రుణాల సమస్య పరిష్కరించాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు.

కేంద్రంలో అనుసరించిన విధంగానే బీజేపీ ఈ మూడు రాష్ట్రాలలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించింది. కేంద్ర పాలనకు వ్యతిరేకంగా ప్రజల మనోభావాలు ఎలా రూపొందాయో అలానే బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విధానాలు కూడా ఉండి ప్రజలు విసిగిపోయారు. మధ్యప్రదేశ్‌లో రైతాంగ సమస్య చాలా తీవ్రమైన సమస్య. రైతాంగానికి 'సబల యోజన' 'భావాంతర ఫథకాలకు' ప్రాణం పోసి బోనస్ ఇస్తామని అన్నారు. 'ఈ-నాయి' (జాతీయ వ్యవసాయ మార్కెట్‌ను) ముందుకు తెచ్చి, చిన్న రైతులకు పంట రుణాలు 40 వేల రూపాయలకు పెంచుతామన్నారు. ఒక పక్కన రైతు మిత్ర పథకాలను ప్రకటిస్తూ అమలు చేయకుండా, మరో పక్కన రైతాంగం పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని, రుణాలు మాఫీచేయాలని డిమాండ్ చేసినందుకు వేల సంఖ్యలో ప్రదర్శన చేస్తున్న రైతాంగంపై మందసౌర్‌లో నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి, ఆరుగురు రైతులను హత్య చేసారు. ఆ ఘటనకు బాధ్యులైన పోలీసులను ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వెనకేసుకు రావడంతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. అలాగే టీకంగఢ్‌లో పోలీసులు రైతాంగం పై చేయి చేసుకున్నారు. దానితో బుందేల్‌ఖండ్ రైతాంగం భగ్గుమంది. మధ్యప్రదేశ్‌లో 'వ్యాపం కుంభకోణం' దేశంలోనే అతిపెద్ద కుంభకోణం. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసిన అవినీతి కుంభకోణం. ఆ కేసు విచారణ సమయంలోనే 40 మందికి పైగా సాక్షులు హత్యకు గురయ్యారు. రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు తోడు దుష్ట హిందుత్వ శక్తుల దుర్మార్గం, దౌర్జన్యం, అత్యాచారాలు, మూక హత్యలు గత నాలుగున్నర ఏళ్ళగా ప్రజలను పీడించి వేధించాయి.

రాజస్థాన్‌లో ఐదేళ్ళ వసుంధర రాజే పాలనలో రైతాంగం ఆత్మహత్యలు, నిరుద్యోగం, అవినీతి, అక్రమాలు, అధిక ధరలు లాంటి తీవ్ర సమస్యలతో ప్రజలు విసిగిపోయారు. వసుంధర రాజే రాచరిక ఆధిపత్య విధానాలతో బీజేపీలోనే తీవ్ర వ్యతిరేకత, కుమ్ములాటలు కొనసాగి అనైక్యతా వాతావరణం నెలకొన్నది. ఆ పార్టీలో సీనియర్ నాయకులైన మానవేంద్రసింగ్, గన్‌శ్యాం తివారీ, జాటుల నాయకుడు హనుమాన్ బేనియాల్ లాంటి వారు బీజేపీని వదిలి పోయారు. వీటికి తోడు హిందుత్వ శక్తుల దాడులు

మరింతగా పెరగడంతో ప్రజలు బీజేపీ పాలనపట్ల వ్యతిరేకతను పెంచుకున్నారు. అనేక పథకాలతో 'రాజశ్రీ' పథకం, 'భామాసాహు' పథకం అలాగే రైతాంగం కోసం ప్రకటించిన 'అన్నపూర్ణ' పథకం అన్నీ అవినీతిమయమై పాలకులే ఆ నిధులు భోంచేసారు. రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగ సమస్య, అవినీతి, దళితులు, ముస్లింలపై దాడులు, మీడియాపై ఆంక్షలు, లలిత్‌మోడీకి కొమ్ముకాయడం, జాట్లు ఆందోళన, వివిధ రకాల నేర ప్రవృత్తులు పెరగడం కారణాలతో బీజేపీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరిగింది.

ఛత్తీస్‌గఢ్‌లో 15 సం॥రాల రమణ్‌సింగ్ పాలనా కాలంలో అతి విలువైన, అపారమైన ప్రకృతి సంపదలను దేశ దళారీ పెట్టుబడుదారులకు, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు దోచి పెట్టడంతో బీజేపీ ప్రభుత్వం పట్ల సర్వత్రా వ్యతిరేకత పెరిగింది. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర బలగాలను దింపి, పాశవిక అణచివేత దాడులను, ఎన్‌కౌంటర్ల పేరట హత్యాకాండను, మహిళలపై అత్యాచారాలను కొనసాగించడంతో ఆదివాసీ ప్రాంతాలలో పూర్తి వ్యతిరేకత నెలకొంది. గ్రామీణ ప్రాంతంలో కనీస కూలి పనులు దొరకక అర్థాకలితో జీవిస్తున్న రైతాంగం, యువత కడుపు చేతబట్టుకొని కూలి పనులు కోసం వలస పోతున్నారు. అన్ని వర్గాల (కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళల సహా) సమస్త సెక్షన్ల ప్రజలలో నిరసన, వ్యతిరేకత పెరిగాయి. ముఖ్యంగా గత నాలుగున్నర సం॥రాలుగా కేంద్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావడంతో పెరిగిన హిందుత్వ దాడులు, 'ఘర్‌వాపసి' (పునరాగమనం) లాంటి మత విద్వేష క్యాంపెయిన్‌లు, గోవును రాష్ట్ర పశువుగా ప్రకటించడమే కాకుండా ఆదివాసీలకు ప్రియమైన గోమాంసాన్ని నిషేధించడం, వారి సంస్కృతిని అవమానించడం లాంటి మతోన్మాద చర్యలు కూడా బీజేపీ పట్ల వ్యతిరేకతను పెంచాయి. సల్వాజుడుం, ఆపరేషన్ గ్రీన్‌హంట్, ఇప్పుడు సమాధాన్ లాంటి ఫాసిస్టు, విధ్వంసకర క్యాంపెయిన్‌లు నిర్వహిస్తూ, మావోయిస్టు పార్టీని, ఆదివాసీ ప్రజల పోరాటాన్ని తుడిచివేయాలని ప్రయత్నించడంతో దేశ, విదేశాల్లో రమణ్‌సింగ్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు. ఈ హిందీ భాషా రాష్ట్రాలలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రాల పరిపాలనా విధానాలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారు. బీజేపీని ఓడించారు.

కాంగ్రెస్ పార్టీ గత కాలంలో అనుసరించిన సామ్రాజ్యవాద అనుకూల విధానాలు, దేశ ప్రజలను దోపిడీ పీడనలతో పరిపాలించిన తీరు కారణంగా అది పూర్తిగా ప్రజల నుండి దూరమైంది. మిజోరాంలో కూడా గత 10 సం॥రాలుగా అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలు ఫలితంగా ఇప్పుడు అక్కడ కూడా ఘోరంగా ఓటమిపాలై అధికారాన్ని కోల్పోయింది. చిన్న రాష్ట్రం, తక్కువ జనాభా ఉన్నప్పటికీ దట్టమైన అడవులు, ఎత్తైన పర్వతాలు, అపారమైన ప్రకృతి సంపదలు ఉన్న మిజోరాంలో వివిధ తెగలు స్వయం ప్రతిపత్తి సాధనకోసం అనేక దశాబ్దాలుగా పోరాడుతున్నాయి. సాయుధంగా కూడా పోరాడారు. అలా పోరాడి ఆ తర్వాత పోరాట మార్గం వదిలిపెట్టిన వారు పార్టీగా మిజో నేషనల్ ఫ్రంట్ పార్లమెంటరీ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఆ పార్టీ ఒక్కప్పుడు అధికారంలోకి వచ్చి పరిపాలించింది. ఆ తరువాతనే, గత 10 ఏళ్ళగా కాంగ్రెస్ పరిపాలించింది. కాంగ్రెస్ పరిపాలనా కాలంలో ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైంది. జాతి ఆకాంక్షలను నేరవేర్చలేదు. సంపూర్ణ మద్య నిషేధం అమలను ప్రజలు, క్రిస్టియన్ సంస్థలు బలంగా కోరుతున్నప్పటికీ అమలు చేయలేదు. బ్రూకాందీశీకుల సమస్య అక్కడ తీవ్ర సమస్యగా మారినప్పటికీ పరిష్కరించ లేదు. మిజోరాంలో కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలో మిజోరాంలో పేదరికం అనేక రెట్లు పెరిగింది. అందుకే అక్కడి ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ముఖ్యమంత్రి రెండు చోట్ల ఓడిపోయాడు.

కాంగ్రెస్ పార్టీ అనుసరించిన, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, బడా భూస్వామ్య అనుకూల విధానాలతో పరిపాలించిన 70 సం॥రాల చరిత్రలో కేంద్రంలోను, రాష్ట్రాలలో ఒక్కటొక్కటిగా అధికారాన్ని కోల్పోతూవచ్చింది. అయితే పార్లమెంటరీ ఎన్నికల వ్యవస్థలో దోపిడీ పాలకవర్గాలకున్న అనుకూలతల రీత్యా బీజేపీ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌కు అనుకూలించి మూడు రాష్ట్రాలలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో అధికారాన్ని తిరిగి పొందింది. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీలో వచ్చిన కొత్త మార్పుకు సంకేతం కాదు. ఏవో కొత్త విధానాలు తెస్తుందన్న నమ్మకం కాదు. అది అప్పుడూ ఇప్పుడూ అవే రాజకీయ విధానాలను, అదే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుని ఉంది. అంతర్గత కుమ్ములాటలు, కుటుంబ పాలన, అవినీతి జాడ్యాలతో పీకలలోతు సమస్యలతో అనైక్యంగా కొనసాగుతుంది. ప్రజల మౌలిక సమస్యల పట్ల పట్టింపు లేని విధానమే కొనసాగుతుంది. ఒక్క ఛత్తీస్‌గఢ్ తప్ప మిగిలిన రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ గెలుపు నామమాత్రమైన గెలుపే. ఛత్తీస్‌గఢ్‌లో కూడా క్రింద నుండి ప్రజల్లో బీజేపీ పట్ల పెరిగిన వ్యతిరేకతే కాంగ్రెస్‌కు అనుకూలించింది తప్ప కాంగ్రెస్ స్వయంగా సాధించుకున్న అనుకూలత కాదు. మొత్తంగా జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ రెండూ ప్రాంతీయ పార్టీలు బలంగా లేని చోట అధికారాన్ని మార్చుకుంటున్నాయనేదే స్పష్టమవుతున్నాయి. అదే ప్రాంతీయ పార్టీ బలంగా ఉన్న తెలంగాణ, మిజోరాంలలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ రెండూ కూడా గతంలో తాము సంపాదించుకున్న సీట్లను కూడా సంపాదించుకోలేక పోయాయి.

తెలంగాణ పరిస్థితి కొంత భిన్నంగా అర్థమవుతుంది. తెలంగాణ ప్రజలలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ భావనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఉద్యమ కాలంలో కాంగ్రెస్, టీడీపీల పట్ల ఏర్పడిన వ్యతిరేకత, అవిశ్వాసం కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా సమైఖ్య ఆంధ్రా

పోరాటం నడిపిన టీడీపీ పట్ల, చంద్రబాబు పట్ల ఇంకా ప్రజలల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతుంది. కాంగ్రెస్‌పార్టీ టీడీపీతో కలిసి మహాకూటమి ఏర్పాటు చేయడం, చివరి రోజుల్లో చంద్రబాబు ఎన్నికల ప్రచారానికి తెలంగాణలో తిరగడం లాంటివి టీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సెంట్‌మెంటును ఉపయోగించుకుని లాభపడడానికి తోడ్పడింది. అలాగే పరిస్థితి మీద సరైన అంచనాకి వచ్చిన కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం పట్ల ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకత నిర్మాణ రూపం దాల్చక ముందే, ప్రతిపక్షాలు ఐక్యం కాకముందే ముందస్తు ఎన్నికలకు సిద్ధపడడం టీఆర్ఎస్‌కు ఉపకరించింది. అందులో భాగంగానే ముందస్తుగానే అన్ని సన్నాహాలు చేసుకొని పథకం ప్రకారమే గెలుపు అవకాశాన్ని మెరుగుపర్చుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కొన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి నీరు ఇవ్వడం, కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉండడంతో టీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగితే తమ వ్యవసాయానికి నీరు లభిస్తుందనే ఆశతో టీఆర్ఎస్‌కు రైతాంగం ఓట్లు వేసారు. చంద్రశేఖర్ రావు చేపట్టిన సంస్కరణలతో రాష్ట్రం మిగులు బడ్జెట్ స్థితి నుండి మౌళిక సదుపాయాలు కోసం పెద్ద ఎత్తున అప్పుచేసింది. దీనితో రాబోయే రెండేళ్ళలో ఇప్పుడు అమలు అవుతున్న సంస్కరణలు అమలు చేయడం సాధ్యం కాకపోవడంతో పాటు ఇప్పటికే చేసిన వాగ్ధానాలు నెరవేరకపోవడంతో ప్రజల్లో ప్రభుత్వంపై అసంతృప్తి పెరిగి ప్రజా ఆందోళనలు ముందుకు వస్తాయి. ముఖ్యంగా అన్ని సెక్షన్ల ప్రజలకు ప్రజాకర్షణ పథకాలతో తక్షణ ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చడంతో టీఆర్ఎస్ మెజార్టీ సీట్లను, ఓట్లను గెలుచుకోగలిగింది. దీనితో పాటు ప్రధాని మోదీ, గవర్నర్ నర్సింహంల అండదండలతో కేంద్రం చేసుకున్న లోపాయికారి ఒప్పందాలతో తాత్కాలిక ప్రభుత్వంలో ఉంటూ కూడా ఎన్నికల కమిషన్ పైన, ప్రభుత్వ యంత్రాంగం పైన పూర్తి అదుపుని కలిగి పోలీసు యంత్రాంగాన్ని కూడా తనకు అనుకూలంగా పనిచేసేలా చేసుకున్నాడు. ఓటరు లిస్టులో లోపాలున్నాయని స్వయంగా రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ రజత్‌కుమార్ ఒప్పుకున్నాడు. అనుమతి లేకుండా స్ట్రాంగ్ రూంను తెరవంతో వికారాబాద్ కలెక్టర్‌ను కేంద్ర ఎన్నికల కమీషన్ సస్పెండ్ చేసింది. అధికార యంత్రాంగాన్ని, పెద్ద మొత్తంలో డబ్బు, మద్యంలను అధికార పార్టీ అయిన టీఆర్ఎస్ ఉపయోగించింది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని మహాకూటమి చివరి రోజు వరకు సీట్లు సర్దుబాటులోనే మునిగిపోవడంతో ప్రజల దగ్గరకు ఓట్లు అడిగే అభ్యర్థి చేరుకోని దుస్థితిలోపడింది. ఇది కూడా టీఆర్ఎస్‌కు బాగా ఉపకరించింది.

టీఆర్ఎస్ ప్రభుత్వం గత నాలుగున్నర ఏళ్ళ పాలనలో పునాది వర్గాల ప్రజలకిచ్చిన ఏ ఒక్క వాగ్ధానాన్ని అమలుపర్చలేదు. దళితులకు హామీ ఇచ్చిన మూడు ఎకరాల భూమి, ఇండ్లు లేనివారికి డబల్‌బెడ్‌రూం ఇండ్లు అమలు చేయలేదు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా ఆ తరువాత టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుచేయలేదు. తెలంగాణ విద్యార్థి యువజనులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. కార్మికుల, రైతుల, విద్యార్థుల, ఉద్యోగుల, మహిళల, అన్ని సామాజిక సెక్షన్ల సమస్యలను పరిష్కరించలేదు సరికదా వారి వారి సమస్యల కోసం ఉద్యమించిన వారిపై నిర్బంధాన్ని అమలు చేసారు. ధర్నాచౌకును ఎత్తివేయడం, వాక్‌సభా స్వతంత్రాలను కాలరాయడం, మావోయిస్టు ఎజెండా అమలు చేస్తున్నానని అంటూనే మావోయిస్టులను కాల్చిచంపడం వరకు ఫాసిస్టు నిర్బంధాన్ని అమలు చేసారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉన్నప్పటికీ మరో అవకాశం ఇవ్వాలనే దృష్ట్యా కేసీఆర్ ముఖ్యమంత్రిగా అదే తరహా పాలనకు మళ్లీ అవకాశం దొరికింది. కేసీఆర్ మీద వచ్చిన కుటుంబ పాలన, వ్యక్తిగత నిర్ణయాలు, సెక్రటరేట్‌కు రాకపోవడం లాంటి విమర్శలు, టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలు, వాక్‌సభా స్వతంత్రాలను కాలరాచివేయడం, దళితులు, ఆదివాసులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, రైతాంగ ఆత్మహత్యలు, నిరుద్యోగం లాంటి అనేక సమస్యలు వాస్తవాలే. వాటిపై రాబోయే రోజుల్లో ప్రజలు మరిన్ని ప్రజా ఉద్యమాలు చేస్తారు. ఈ ఉద్యమాలకు మరింత బలంగా విప్లవ, ప్రజాస్వామిక శక్తులు నాయకత్వం వహించడంతో తెలంగాణలో బలమైన ప్రత్యామ్నాయాన్ని నిర్మించడం వీలవుతోంది.

ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఆయా రాష్ట్రాలలో నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. సెమీఫైనల్స్ ఇచ్చిన షాక్‌తో, బీజేపీ కంగుతిని వెంట వెంటనే గతంలో తను చేసిన తప్పుల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి సీరియస్‌గా ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగా జీఎస్టీ కౌన్సిల్ తన 31వ సమావేశంలో అనేక వస్తువులపై స్లాబు రేటును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. 32వ సమావేశంలో మరికొన్ని సవరణలు చేసింది. జీఎస్‌టీ నిర్ణయం తప్పని పరోక్షంగా అంగీకరిస్తుంది. తాజాగా లోక్‌సభ శీతాకాల సమావేశాల చివరి రోజులలో ఆఘమేఘాల మీద 'పౌరసత్వ సవరణ బిల్లు'ను, ఆర్థికంగా వెనుకబడిన (అగ్రవర్ణాలకు) వారికి 10 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి నెగ్గించుకుంది. ఈ రెండు బిల్లులు బ్రాహ్మణ వాదాన్ని బలపరిచేవే. అలాగే బడ్జెట్ సమావేశంలో (ఓట్ ఆన్ అకౌంట్) రైతాంగానికి సంవత్సరానికి 6 వేల రూపాయలు సహాయం (మూడు విడతల్లో) ఇవ్వడానికి, ఇంకా ఎన్నికలు దృష్ట్యా ప్రజలను మభ్యపెట్టే ప్రజాకర్షక పథకాలు అమలుకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేసారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో 25 కోట్ల మందికి ఎర వేసింది. అందులో 12 కోట్ల మంది రైతులకు 6 వేల రూ॥ చొప్పున బ్యాంకుల్లో జమా, 3 కోట్ల మంది మధ్యతరగతి ఉద్యోగులకు రాయితీలు, 10 కోట్ల మంది అసంఘటిత కార్మికులున్నారు. వారికి ఫించన్ సదుపాయం కల్పిస్తానంటుంది. నాలుగున్నర సం॥గా నిర్లక్ష్యం చేసి చివరి 3 నెలల బడ్జెట్‌లో ఇవ్వడం ఎంత హాస్యాస్పదం. అయితే ఇవన్నీ ఈ ఎన్నికల్లో గట్టెక్కేందుకు బీజేపీ అనుసరించే కుప్పిగంతులే

(మిగతా 20వ పేజీలో....)

# ఫ్రాన్స్‌లో రెక్క విప్పిన మెరుపు పసుపు చొక్కా ఉద్యమం

మెరుపు పసుపు చొక్కా పారిస్ వీధులతో సహా దేశమంతటా మిరుమిట్లు కొల్పుతున్నది. ప్రతివారం ఈ చొక్కాలు ధరించిన ప్రజలు జరుపుతున్న ఉద్యమం ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రభుత్వానికి సవాలుగా మారుతున్నది. ఏమిటి ఈ మెరుపు పసుపుపచ్చ చొక్కా? ప్రభుత్వానికి సవాలుగా మారిన ఈ ఉద్యమం ఎక్కడి నుండి పుట్టుకొచ్చింది? ఈ ఉద్యమంలో పాల్గొంటున్న వాళ్ళు ఎవరు? అనేవి అత్యంత ఆసక్తి దాయకమైన విషయాలు.

ఈ ఉద్యమంలో పాల్గొంటున్న వారంతా మెరుపు పసుపు చొక్కాలు ధరించి వీధుల్లోకి వస్తున్నందున ఈ ఉద్యమాన్ని 'పసుపు చొక్కా' (ఎల్లోవెస్ట్) ఉద్యమం అంటున్నారు. అలాగే 'గిలెట్స్ జావునెస్' ఉద్యమం అని కూడ అంటున్నారు. వాహనంలో ఇంధనం లేకగాని, ఇతర సాంకేతిక సమస్యలు, ఏదైన ప్రమాదం జరిగినప్పుడు అత్యవసరమైన సమయంలో సహాయం కోసం ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ఫ్రాన్స్ ప్రభుత్వం వాహనదారులు మెరుపు పసుపు చొక్కాలు ఉంచుకోవాలని చెప్పింది. కారు ఆకస్మికంగా ఆగిపోతే ఆ వాహనం నుండి ఆ చొక్కా వేసుకొని దిగిపోతే ఏదో సమస్య తలెత్తిందని రోడ్లపై వెళ్ళేవారికి తెలికగా అర్థమవుతుందని, అప్పుడు పోలీసులు కూడ వచ్చి సహాయం చేస్తారు. ఈ చొక్కాలు ప్రతి ఒక్కరి దగ్గర విధిగా ఉండి తీరాలని ప్రభుత్వం కిందటి అక్టోబర్‌లో మళ్ళీ ఆదేశించింది. లేనిచో ప్రభుత్వం భారీగా జరిమాన విధిస్తుందని కూడ తెలియజేసింది. దీనితో ఫ్రాన్స్ ప్రజలు ఈ చొక్కాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేసారు. ఈ చొక్కానే మేక్రాన్ ప్రభుత్వం పై ప్రజల మెరుపు ఉద్యమానికి, వారి సమైఖ్యతకు ఆలంబన అయ్యింది.

గత సంవత్సరంలో అక్టోబర్‌లో మేక్రాన్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోయినట్టు ప్రకటించింది. జనవరి 1, 2019 నుండి ఈ ధరలు అమల్లోకి వస్తాయని, దీనికి 'కార్బన్ టాక్స్' అని ప్రభుత్వం పేరు పెట్టింది. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఉద్దేశించిన పారిస్ ఒప్పందాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయాలంటే కార్బన్ టాక్స్ విధింపు అవసరమని, ఈ టాక్స్ ఎంతగా పెంచితే వాహన వినియోగదారులు అంతగా ఇంధనం వినియోగాన్ని తగ్గిస్తారని మేక్రాన్ ప్రభుత్వం చెబుతున్నది. ఒకప్పుడు పెట్రోల్ వినియోగాన్ని తగ్గించమని చెప్పిన ప్రభుత్వం డీజిల్ వినియోగాన్ని ప్రోత్సహించింది. దీనితో దేశంలో కాలుష్యం పెరిగిపోయింది. దీనికి పరిష్కారం కోసమని ప్రజలపై కార్బన్‌టాక్స్ విధించడం 'చల్లకోసం వచ్చి ముంత దాచిన' విధంగా ఉంది. దేశంలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోయి ప్రజలపై పన్నుల భారం వేసి సంక్షోభం నుండి గట్టెక్కాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ విధమైన విధానాలను చేపడుతున్నది. కాని పర్యావరణాన్ని కాపాడాలనే ఏకైక ఉద్దేశ్యంతో ఈ చర్య చేపట్టలేదు. ఈ రకంగా ప్రజలపై పన్నుల భారం మోపి ఫ్రాన్స్ ప్రభుత్వం ఆశిస్తున్నట్లుగా 2040 నాటికి దేశంలో పెట్రోల్, డీజిల్‌తో నడిచే కార్లను నిషేధించడం సాధ్యం కాదు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున ఉద్యమాలకు రావడం జరుగుతుంది. పారిస్ ఒప్పందాన్ని అమలు చేయాలంటే ప్రజల సహకారం లేకుండా ఏ విధంగాను సాధ్యం కాదు.

పసుపు చొక్కా ఉద్యమం సోషల్ మీడియాలో ప్రారంభమై, ఆకస్మికంగా ఫ్రాన్స్ దేశపు వీధుల్లోకి వచ్చింది. ప్రభుత్వం ఊహించనంత వేగంగా ఈ ఉద్యమం ముందుకు వచ్చింది. ఈ ఉద్యమం జరుగుతున్నప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు జి-20 దేశాల సమావేశాల్లో పాల్గొంటున్నాడు. ఈ ఉద్యమకారులు నవంబర్ 17ను దేశవ్యాప్త నిరసన దినంగా ప్రకటించారు. రోడ్లను బ్లాక్ చేస్తూ, రోడ్లపై వెళుతున్న ప్రజలను ఈ ఉద్యమానికి మద్దతు తెలియజేయవలసిందిగా కోరడం కోసం ఈ పిలుపునిచ్చారు. అయితే ఎవరు ఊహించని విధంగా ప్రజలు రోడ్లపైకి వచ్చారు. నవంబర్‌లో జరిగిన రెండు శనివారాల్లో 3 లక్షల 80 వేల మందికిపైగా పాల్గొన్నారు. 2400 చోట్ల రోడ్లు దిగ్బంధించారు. రెండవ రోజు అయిన నవంబర్ 24న దేశవ్యాప్త నిరసనోద్యమంలో పట్టణం కూడళ్ళు కేంద్రాలుగా మారాయి. లయన్, లిల్లి, టేలేజ్, మెంటొపిల్లర్ మార్సిల్లర్స్ లాంటి చోట్ల గిలెట్స్ జావున్‌లు నిరసన ప్రదర్శనలు చేసారు. మేక్రాన్ నివసిస్తున్న 'ఇలీస్‌ప్యాలెస్' (Eiysee palace rebout)కు కొన్ని అడుగుల దూరంలో ఉన్న 'ఛాంప్స్-ఇలీసస్ ఎవెన్యూ (Champs Eiysees)లోకి ప్రవేశించి 5 వేల మందికి పైగా రోజంతా ప్రదర్శన నిర్వహించారు. (దీన్ని 50 ఏళ్ళ క్రితం డీగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1968 మే-జూన్‌లో విద్యార్థులు, కార్మికులు జరిపిన తిరుగుబాటు సంఘటనగా పేర్కొంటున్నారు) ఇక్కడ ప్రదర్శన కారులకు, ఫ్రెంచ్ పోలీసులకు మధ్య ఘర్షణ రణరంగంగా మారింది. ప్రదర్శకులు వీధుల్లో కర్రలతో బారికేడ్లను నిర్మించి రాళ్ళను తీసికొని పోలీసులతో తలపడగా, పోలీసులు పొగబాంబులు, నీటి గొట్టాలు, టియర్‌గ్యాస్ షెల్స్‌తో ప్రదర్శన కారులుపై దాడి చేసారు. పోలీసులు జరిపిన దాడిలో 600 మంది గాయపడ్డారు. ఫ్రాన్స్ ప్రధాన భూభాగానికి దూరంగా ఎక్కడో మెడగాస్కర్‌కు తూర్పుదిశగా హిందూ మహాసముద్రంలో ఉన్న ఫ్రెంచ్ ఆధీనంలోని దీవిలో ఇంధన ధరలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేస్తే మేక్రాన్ ప్రభుత్వం దాన్ని అణిచివేయడానికి వేలాది మంది సైన్యాన్ని దించింది. దేశవ్యాప్తంగా సమ్మెలు, ప్రదర్శనలపై నిషేధం విధించింది. అయినప్పటికీ ప్రజలు ఆందోళన విరమించలేదు.

మొదటివారం ఆందోళనల తర్వాత దేశ ప్రధాని ఎడ్వర్డ్ ఫిలిప్ ప్రదర్శకులపై విరుచుకపడినాడు. మీరు ఏమి చేసుకొంటారో చేసుకొండి, ధరలు మాత్రం తగ్గించేది లేదు అని ప్రకటించగా, ఇంటీరియర్ మినిస్టర్ క్రిష్టఫో క్యాస్టనర్ ఆందోళనకారులపై

దుర్భాషలాడాడు. దీనితో ఆందోళన కారులు మరింతగా ఉద్యమాన్ని తీవ్రం చేసారు. ఒకవైపు ధనికులకు పన్నుల్లో అనేక రాయితీలు ఇస్తూ, సాధారణ ప్రజలపై కార్బన్‌టాక్స్ విధించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

ఈ ఉద్యమాన్ని సాధారణ ప్రజలు ప్రారంభించారు. అయితే ఈ ఉద్యమానికి అన్ని పార్టీలు, సంస్థలు ట్రేడ్ యూనియన్‌లు మద్దతు ప్రకటించాయి. ఈ ఉద్యమం పుంజుకుంటున్న నేపధ్యంలో ఫ్రాన్స్‌లో ఫాసిస్టు పార్టీలైన నేషనల్ ఫ్రంట్, డిబేట్ లా ఫ్రాన్స్ నాయకులు లీపెంగ్, నికోలస్‌లు ఈ ఉద్యమానికి మద్దత్తు పలికారు. ఫ్రాన్స్‌లో ఈ ఉద్యమం 'గొప్ప రాజకీయ ఉద్యమ పునరుద్ధనంగా' ఫ్రాన్స్ కమ్యూనిస్టు పార్టీ పేర్కొంది. ఎల్ఎఫ్ఐ పార్టీ నాయకుడైన జీన్స్-లుక్ మెల్కన్ మాట్లాడుతూ గిలెట్స్ జావునెస్ ఉద్యమం బహుళ ప్రజాదరణతో కూడిన స్వచ్ఛంధ నిర్మాణం కలిగిన ఉద్యమం అని చెప్పాడు. ఈ ఉద్యమంలో ఫాసిస్టుల నుండి వామపక్ష, మితవాద పార్టీల వరకు పాల్గొంటున్నారు. చివరకు మేక్రాన్ పార్టీకి చెందిన 'లా రిపబ్లిక్' సభ్యులు 49% మంది ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు.

దేశవ్యాప్తంగా ట్రేడ్‌యూనియన్లు ఈ ఉద్యమంను బలపరచడానికి ముందుకు రావడమే గాకుండా, ఆందోళనల్లో చురుకుగా పాల్గొంటున్నాయి. వామపక్షాలకు చెందిన సిజిటి ట్రేడ్‌యూనియన్ మొదట ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించినప్పటికీ, ఆ వెనువెంటనే ఈ ఉద్యమానికి పూర్తి మద్దత్తు ప్రకటించింది. ఫ్రాన్స్ డాక్‌యార్డులు, రిఫైనరీలు, కెమికల్ ఇండస్ట్రీలు, టాన్స్‌పోర్టులతో సహ నిర్మాణ రంగంలో గల కార్మికుల్లో బలం గలిగిన ఈ సంస్థలు ముందుకు రావడంతో పెద్దమొత్తంలో కార్మికవర్గం ఈ ఉద్యమంలో పాల్గొంటున్నది. గిలెట్‌జావునెస్ ఉద్యమంలో చేతి వృత్తులవారు, ఇంటి పనులు చేసేవారు. నర్సులు, నిరుద్యోగులు, వివిధ తరగతుల ప్రజలు పాల్గొంటున్నారు.

మేక్రాన్ ప్రభుత్వం ఒక వైపు దేశంలోని కార్పొరేట్ వర్గాలకు పన్నుల్లో భారీ రాయితీలు కల్పిస్తూ మరోవైపు కార్మికవర్గంపైన తీవ్రమైన భారం మోపుతున్నది. ప్రజలపై పన్నులు పెంచింది. జీతాలు, పెన్షన్‌లకు కోతలు విధించింది. ప్రభుత్వరంగ ఉద్యోగులను తొలగించి, కార్మికులకు చాలీచాలని జీతాలు ఇచ్చే ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్నది. మరోవైపు దేశ వనరులను సైనికీకరణ వైపు మళ్ళిస్తోంది. ఈ ఏడాది జులై 13న మేక్రాన్ 2019-25 సంవత్సరాలకు గాను ఆరేళ్ళకు సైనిక ప్రణాళిక చట్టం ప్రకటించాడు. దీని ప్రకారం 2025 నాటికి ఫ్రెంచ్ సైనిక ఖర్చులు దేశ జీడీపీలో 2 శాతానికి పెరగాలి. ఈ వ్యయం 2018లో 2,420 కోట్ల యూరోలు (సుమారు 3 లక్షల కోట్ల రూపాయలు) నుండి 2025 నాటికి 20,000 కోట్ల యూరోలకు (24 లక్షల కోట్ల రూపాయలు) పెరుగుతోంది. జర్మనీ కూడ సైనికీకరణవైపు పరుగులు పెడుతోంది. మేక్రాన్, జర్మనీ చాన్సలర్ మెర్కెల్ ఇద్దరూ సైనికీకరణ గురించి చెబుతూ 'యూరోపియన్ సైన్యం' ఏర్పాటు చేసుకోవాలని నొక్కి చెబుతున్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల్లో ఇదే పరిష్కార మార్గం అంటున్నారు.

రెండో ప్రపంచ యుద్ధానికి ముందు కూడ యూరప్‌లో ఇటువంటి పరిణామాలే జరిగాయి. మహా మాంద్యం సృష్టించిన సంక్షోభం ప్రజలను దివాళ తీయించింది. నిరుద్యోగం, పేదరికం, విలయతాండవం చేసాయి. ఫలితంగా ప్రజాందోళనలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చాయి. వీటిని అణిచివేయడానికి పాలకవర్గాలు తీవ్ర దమనకాండకు పూనుకొన్నాయి. జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ నాయకత్వంలో ఫాసిజం అధికారంలోకి వచ్చింది. ఇతర దేశాల పాలకవర్గాలు కూడ ఫాసిస్టు చర్యలను చేపట్టాయి. ప్రస్థుతం ప్రపంచవ్యాప్తంగా సుడులు తిరుగుతున్న ద్రవ్య, ఆర్థిక సంక్షోభ భారాన్ని ప్రజలపై మోపాలని పాలక వర్గాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే ఫ్రాన్స్‌లో కార్బన్ పన్ను విధింపు మేక్రాన్ ప్రభుత్వం చేపట్టింది. పర్యావరణ పరిరక్షణ మంత్రంతో మేక్రాన్ ప్రజలపై భారాన్ని మోపుతున్నాడు. పారిస్ ఒప్పందాన్ని రక్షణ కవచంగా వాడుకుంటున్నాడు. అయితే ఫ్రాన్స్‌లో ప్రజలు పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అలాగే యూరప్ అంతటా కార్మిక, ప్రజల ఆందోళనలు సాగుతున్నాయి. ఫ్రెంచ్ నిరసనోద్యమం యూరప్ అంతటికి విస్తరిస్తున్నది. ఫ్రెంచ్ ప్రజాపోరాటానికి మద్దత్తుగా బెల్జియంలో శనివారం నాడు రిఫైనరీల దిగ్బంధనానికి కార్మికవర్గం పూనుకొంది. బెల్జియం సెర్బియాలో కూడ ఇంధనంపై పన్నుల పెంపుకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి.

నవంబర్ 23న ఐరోపాలోని అన్ని దేశాల్లో అమెజాన్ సంస్థ గోదాముల్లో పనిచేసే వేలాది మంది కార్మికులు ఐక్య ఉద్యమానికి దిగారు. జర్మనీ, స్పెయిన్, పోలాండ్, బ్రిటన్ తదితర దేశాల్లో కార్మికవర్గం పై మోపుతున్న పని భారాన్ని నిరసిస్తూ ఒకరోజు వేలాది మంది కార్మికులు సమ్మె చేసారు. నవంబర్ 8వ తేదీన లండన్‌లో అండర్ గ్రౌండ్ రేల్వేడ్రైవర్లు 24 గంటల సమ్మెకు దిగడంతో రోజు 8 లక్షల మంది ప్రయాణికులను గమ్యానికి చేరవేసే రైల్వే వ్యవస్థ ఎక్కడికక్కడ నిలిచి పోయింది. బ్రిటన్‌లోని రెండు ప్రైవేట్ రైల్వే సంస్థల్లో 6000 మంది కండక్టర్లను తొలగించి డ్రైవర్లతో సర్వీసులు నిర్వహించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా నవంబర్ 3 నుండి 24 వరకు ప్రతి శనివారం కార్మికులు 24 గంటల సమ్మె నిర్వహించారు. ఐరోపాలోని ర్యాన్ ఎయిర్ సంస్థ విమాన సిబ్బంది సెప్టెంబర్‌లో బెల్జియం, నెదర్లాండ్స్, స్పెయిన్, పోర్చుగల్, జర్మనీ తదితర దేశాల్లో ఒకేసారి సమ్మెకి దిగారు. గ్రీస్‌లో ప్రభుత్వ కోతలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు సమ్మెకు దిగారు. బుఖారెస్టు మెట్రో కార్మికులు మెరుగైన వేతనాల కోసం సమ్మెచేస్తున్నారు. ఈ పోరాటాలన్నింటిలోకి ప్రస్థుతం ఫ్రాన్స్‌లో జరుగుతున్న పోరాటం విస్తృతమైనది. 14 వారాలైనా ఇంకా సాగుతూనే ఉంది.

# ట్రంప్ తెచ్చిన సుంకాల జగడం
# ప్రపంచ వాణిజ్యంలో అమెరికా - చైనాల మధ్య యుద్ధం

1940 తర్వాత అంతర్జాతీయ ద్రవ్య, వాణిజ్య సంస్థలను నెలకొల్పి వాటిని వ్యవస్థీకృతం చేసి ప్రపంచీకరణ విధానాలు అనుసరించడంతో అవి అమెరికా ప్రపంచాధిపత్యానికి, మార్కెట్ విస్తరణకు ఉపయోగపడ్డాయి. అమెరికా అగ్రరాజ్యంగా ప్రపంచ పోలీసుగా వ్యవహరించింది. డాలర్ చుట్టూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తిప్పుకుంది. సోషలిస్టు శిబిరం కూలిపోవడం, రష్యా మరో అగ్ర రాజ్యంగా అవతరించినా ఆ స్థాయిలో నిలవలేక పోవడం లాంటి పరిణామాలతో ప్రచ్ఛన్న యుద్ధాలు చాలానే జరిగాయి. ప్రస్తుతం ప్రపంచీకరణ విధానాలు పెట్టుబడిదారీ విధానంలోని సంక్షోభాన్ని మరో రకంగా ముందుకు తెస్తున్నాయి.

2008లో అమెరికాలో మొదలైన సబ్ ప్రైం క్రైసిస్ ప్రపంచ సామ్రాజ్యవాద సంక్షోభంగా మారింది. ట్రంప్ తన దేశ స్వీయ రక్షణకోసం ప్రపంచ వాణిజ్య సంస్థలో (డబ్ల్యూటీఓ) రూపొందించుకున్న, నియమాలకు భిన్నంగా దిగుమతులపై సుంకాలు వేయటం ద్వారా ప్రపంచ వాణిజ్య రంగంలో యుద్ధానికి తెరతీసాడు. ఉక్కు దిగుమతులపై 25%, అల్యూమినియం దిగుమతులపై 10% సుంకాలు పెంచాడు. మార్చ్ 1న డిక్రీస్ జారీ చేస్తూ "వాణిజ్య యుద్ధాలయితేనే మంచిది, సులువుగా గెలవవచ్చు" అని వ్యాఖ్యానించాడు. ట్రంప్‌కు ప్రధాన లక్ష్యం అతివేగంగా దూసుకొస్తున్న చైనా. కానీ ఈ చర్య అన్ని దేశాల్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ప్రపంచ వ్యాప్తంగానే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అమెరికా 1950 దశకంలో తానే నిర్మించి నిర్వహించిన అంతర్జాతీయ సంస్థలను నాశనం చేస్తుందని వ్యాఖ్యానించారు.

చరిత్రలో వెనక్కి వెళ్లితే 1930లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మహా మాంద్యం పెద్దది. దాని నుండి బయటపడటానికి సామ్రాజ్యవాద దేశాలు పోటీపడి సుంకాలను పెంచాయి. అమెరికా పరిశ్రమలను, స్వదేశీ మార్కెట్‌ను రక్షించుకునేందుకు స్మూత్-హాలే టారీఫ్ చట్టం (జూన్ 1930) రూపొందించింది. ఆ చట్టం వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ దిగజారడంతో పాటు ప్రపంచదేశాలన్నీ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి. ఆ సంక్షోభం పునాదిగా వచ్చినదే రెండవ ప్రపంచ యుద్ధం. ఆ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనకుండానే గెలిచి రక్షకుడిగా, నాయకుడిగా అమెరికా ముందుకు వచ్చిన విషయం మనకు తెలుసు. ఇందులో భాగంగానే పెట్టుబడిదారీ విధాన పునర్నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ ఆవిర్భవించాయి. ఆ తర్వాత ఏర్పడినదే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ). ఈ సంస్థలు అమెరికా కేంద్రంగా సామ్రాజ్యవాద రాజకీయార్థిక విషయాలను కొనసాగించాయి. ఇప్పుడు మళ్లీ ట్రంప్ వాణిజ్య యుద్ధాలు మొదలుపెట్టి మరో ప్రపంచ యుద్ధానికి బాటలు వేస్తున్నాడు.

నేడు ప్రపంచంలో 2వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందిన చైనా సోషల్ సామ్రాజ్యవాదంతో వాణిజ్య యుద్ధం వలన అమెరికాకే నష్టమని ఆర్థికవేత్తలు, వాణిజ్య విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మిగిలిన దేశాలు కూడా అమెరికా సరుకులపై సుంకాలు విధిస్తే దాని ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద (అమెరికాతో సహా) తీవ్రంగా ఉంటుందని అంటున్నారు. 1990లో సోవియట్ రష్యా విచ్ఛిన్నం కావటంతో అమెరికా ఆధిపత్యానికి అడ్డులేకుండా పోయింది. ప్రపంచ వాణిజ్యంపై గుత్తాధిపత్యానికి పరుగులు తీసింది. ఇప్పుడు సుంకాల పెంపు ద్వారా ప్రత్యర్థి దేశాలపై ఓ పెద్ద ఆర్థిక క్రూయిజ్ క్షిపణిని ప్రయోగించినట్లు చెబుతున్న ట్రంప్ అమెరికా ఉత్పత్తుల ధరలు పెరిగి మార్కెట్‌లేక కంపెనీలు మూతపడుతాయని, దాని ప్రభావం ఉపాధి మీద ఉంటుందని, వాణిజ్య లోటు పెరిగిపోతుందని అర్థం చేసుకోలేక పోతున్నాడు.

ఒకపక్కన డబ్ల్యూటీఓ ఒప్పంద నియమావళి ఉండగా మరో పక్కన అమెరికా అనేక దేశాలతో ద్వైపాక్షిక వర్తక ఒప్పందాలు కుదుర్చుకుంది. 1. యూఎస్-కెనడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, 2. నాఫ్టా (నార్త్ అమెరికన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్), 3. దక్షిణ కొరియా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, 4. ట్రాన్స్-పసిఫిక్ పార్టనర్ షిప్ (టిపిపి), 5. సెంట్రల్ అమెరికన్ రిపబ్లిక్ ఫ్రీ టేడ్ అగ్రిమెంట్ (సిఎఫ్‌టిఎ).

---

ఐరోపాను ఆర్థిక సంక్షోభం అతలాకుతలం చేస్తుంటే, అక్కడ ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని దారి మళ్ళించేందుకు ఐరోపా పాలక పక్షాలు మితవాద, ఫాసిస్టు శక్తులకు ఊతమిస్తున్నాయి. దేశాలను సైనికవాదం వైపు మళ్ళీస్తున్నాయి. సామాజిక వాదం సృష్టించిన యుద్ధ బీభత్సాలు పేదరికం నుండి తప్పించుకోవడానికి ఐరోపాకు వస్తున్న వారికి వ్యతిరేకంగా స్థానిక ప్రజల్లో ప్రచారం చేస్తూ జాత్యాహంకారాన్ని రెచ్చగొడుతున్నాయి.

గిలిట్స్ జావునెస్ పోరాటం ఫాసిస్టు, మితవాద శక్తుల ప్రభావంలోకి వెళ్ళకుండా, కార్మికుల, ప్రజాస్వామిక వాదుల, వివిధ తరగతుల ప్రజల పై ఆధారపడి పాలక వర్గాల దమననీతికి వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే తమ హక్కులు సాధించుకోవడంతో సహ ఫాసిస్టు, ప్రతిఘాతుక, సామ్రాజ్యవాద దోపిడి పాలక వర్గాలకు వ్యతిరేకంగా నిజమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించగలుగుతారు. అందుకే నేడు ఫ్రాన్స్‌లో వినిపిస్తున్న ఈ నినాదాన్ని వారి ఉద్యమంలో ప్రతిబింబించాలి.

"నేడు ఫ్రాన్స్ నిస్సహాయత, నిరాశ, దారిద్ర్యంలో ఉంది: మెక్రానైజేషన్, యుబరైజేషన్, అమెజానైజేషన్‌ను వ్యతిరేకించండి"!

✦

చైనాకు చెందిన 1102 ఉత్పత్తులపై 5000 కోట్ల డాలర్లమేర అమెరికా సుంకాలు విధిస్తే అంతే మోతాదులో చైనా కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధించింది. 28 దేశాలతో కూడిన యూరోపియన్ యూనియన్ (ఈయూ) అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. వాటి విలువ 4,500 కోట్ల డాలర్లు. తాజాగా భారత్ కూడా 241 మిలియన్ డాలర్ల మేర సుంకాలు విధించింది.

ఉత్పత్తిదారు నుంచి అంతిమ వినియోగదారుకు వస్తువులను చేరవేయడంలో కంపెనీలదే ముఖ్యపాత్ర. కంపెనీలు తమ ఉత్పత్తి, పంపిణీ కార్యకలాపాలను వేర్వేరు దేశాల్లో నిర్వహిస్తున్నాయి. అందుకే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానాన్ని, వ్యాపార విధానాన్ని వేరు చేసి చూడలేం. ట్రంప్ సుంకాలు పెంచినప్పటి నుంచి అమెరికన్ కంపెనీలు తమ ఉత్పత్తుల విడిభాగాలను చైనా నుంచి కాకుండా ఇతర ఆసియా దేశాల నుంచి తెచ్చుకోవడానికి పెట్టుబడులు పెడుతున్నాయి. ట్రంప్ సుంకాల తాకిడి నుంచి తప్పించుకోవడానికి చైనాతో పాటు బహుళజాతి సంస్థలు కూడా ఆసియా దేశాల్లోని చౌక కార్మిక శక్తిని వినియోగించుకోవాలని అనుకొంటున్నాయి.

ట్రంప్ హయాములో అమెరికా-చైనాలు వాణిజ్య సమరాన్ని ఎంత సాగలాగితే కొన్ని దేశాలకు అంత మేలు. ఈ రెండు దేశాల వ్యాపారంలో కొంత భాగం ఇప్పటికే ఐరోపా సమాఖ్యకు, జపాన్, దక్షిణ కొరియా, భారత్ వంటి ఆసియా దేశాలకు మళ్లుతోంది. 2017 ఏప్రిల్-2018 మార్చి మధ్య చైనాకు జపాన్ ఎగుమతులు 18.3 శాతం పెరిగాయి. అవి అంతక్రితం సంవత్సరం కన్నా 7.5 శాతం ఎక్కువ. మరోవైపు 2007 నుంచి చైనాకు అమెరికా ఎగుమతులు 8.5 శాతం మేర తగ్గాయి. అమెరికా-చైనా వాణిజ్య సమరం నుంచి కొన్ని దేశాలు లబ్ధి పొందవచ్చు. ఇంతవరకు అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకున్న చైనా, ఇప్పుడు కొంతభాగాన్ని భారత్ నుంచి పత్తిని దిగుమతి చేసుకొంటోంది. దీంతో గత రెండు నెలల్లో చైనాతో భారత్ వాణిజ్య లోటు కాస్త తగ్గింది. చైనా నుంచి ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అమెరికా సుంకాలు పెంచగా, చైనా అమెరికా నుంచి సోయా దిగుమతులను తగ్గించేస్తూ బ్రెజిల్ నుంచి దిగుమతులను పెంచుతోంది. పోటాపోటీ సుంకాలు తమ వ్యాపారానికి గండి కొడుతున్నాయని చైనాలో కార్యకలాపాలు సాగిస్తున్న 430 అమెరికన్ సంస్థలు వాపోతున్నాయి. ప్రస్తుతం చైనా సరకుల ఎగుమతుల్లో 43 శాతం అక్కడ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)తో నడిచే బహుళజాతి సంస్థల ద్వారా జరుగుతోంది. ట్రంప్ సుంకాల వల్ల ఈ కంపెనీల ఎగుమతులు ఖరీదైపోతున్నాయి.

చైనాకు అమెరికా నిలిపివేసిన 100 సరకుల ఎగుమతులను భారత్ భర్తీ చేసి లబ్ధి పొందవచ్చునని వాణిజ్య శాఖ గుర్తించింది. గత ఏడాది ఈ సరుకుల ఎగుమతుల విలువ 13,000 కోట్ల డాలర్లు (దాదాపు రూ.8,70,000 కోట్లు). భారత్ అందులో కొంత భాగాన్ని ఎగుమతి చేయగలిగినా చైనాతో వాణిజ్య లోటు కొంత భాగం తగ్గుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ రూ.86,015 కోట్ల విలువైన సరకులను చైనాకు ఎగుమతి చేయగా, చైనా మనకు రూ.4.91 లక్షల కోట్ల మేరకు ఎగుమతులు చేసింది. అంటే భారత్ వాణిజ్య లోటు నాలుగు లక్షల కోట్ల రూపాయలు. అమెరికా నుంచి నిలిచిపోయిన ఎగుమతులను భర్తీ చేయడం ద్వారా భారత్ ఈ లోటును తగ్గించుకోవాలి. ఉదాహరణకు అమెరికా నిరుడు రూ.70 కోట్ల విలువైన తాజా ద్రాక్ష పండ్లు, పింజ తీసిన పత్తి, క్యూరింగ్ చేసిన పొగాకు, ల్యూబ్రికెంట్లు, బెంజీన్ వంటి రసాయనాలను చైనాకు ఎగుమతి చేసింది. మరో రూ.70 కోట్లకు పైగా విలువైన కమలా పండ్లు, అక్రోట్, బాదం, జొన్న, మొక్కజొన్న, పేస్టా తయారీకి ఉపయోగించే గోధుమలనూ ఎగుమతి చేసింది. సుంకాల యుద్ధం వల్ల నిలిచిపోయిన ఈ ఎగుమతులను ఇతర దేశాలు చేపట్టవచ్చు. అమెరికా నుంచి వచ్చే ఈ సరకులపై చైనా 15-25 శాతం సుంకాలు విధించేది. ఇవే సరకులు ఇతర దేశాల నుంచి వస్తే 5-10 శాతం సుంకం చెల్లిస్తే చాలు. అదీ కాకుండా ఆసియా పసిఫిక్ వ్యాపార ఒప్పందం (ఆప్టా)లో భాగస్వామి కావడం వల్ల భారత్‌కు పలు సరుకులపై ఆరు నుంచి 35 శాతం వరకు రాయితీలు లభిస్తున్నాయి. 2017-18లో భారత్ ప్రపంచ విపణికి 14.36 కోట్ల డాలర్ల విలువైన మొక్కజొన్నలు ఎగుమతి చేయగా, అదే సంవత్సరం చైనా 60 కోట్ల డాలర్ల విలువైన మొక్కజొన్నలను దిగుమతి చేసుకుంది. అంటే చైనాకు మన ఎగుమతులు పెంచడానికి సమృద్ధిగా అవకాశాలున్నాయి. అమెరికా మొక్కజొన్నపై చైనా 25 శాతం సుంకం విధిస్తుంటే, ఆప్టా సభ్య దేశాలు మాత్రం సుంకం కింద పైసా చెల్లించనక్కర్లేదు. భారత్ కూడా క్రమక్రమంగా వీటిని ఆకర్షించసాగింది. ఐక్యరాజ్య సమితి సులభతర వాణిజ్య సూచీలో భారత్ ర్యాంకు మెరుగుపరచుకున్నా పెద్దనోట్ల రద్దు, వస్తుసేవల పన్ను వల్ల సరఫరా గొలుసులు విచ్ఛిన్నమయ్యాయి.

అమెరికా దిగుమతులపై సుంకాలు పెంచటంతో ఈయూ దేశాలు తమ స్వంత మార్కెట్‌లను ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో ముఖ్యంగా మధ్య ప్రాచ్యం, చైనా, భారత్ వంటి దేశాల్లో వెతుక్కుంటున్నాయి, బలపడుతున్నాయి. ఇరవై ట్రిలియన్ డాలర్ల జీడీపీతో అగ్రగామి దేశంగా ఉన్న అమెరికాకు చైనా మార్కెట్. చైనా ఆర్థికాభివృద్ధి పెద్ద తలనొప్పిగా తయారైంది. సిల్క్ రోడ్డు అభివృద్ధిలో భాగంగా అనేక దేశాలలో చైనా వాణిజ్యాన్ని పెంచుకుంటున్నది. చైనాతో అమెరికా పోటీపడలేక పోతుంది.

2017లో అమెరికాకు, చైనాకు మధ్య జరిగిన వాణిజ్యంలో 375 బిలియన్ డాలర్లు అమెరికాకు వాణిజ్యలోటు ఉంది. ఇది ప్రతి సం॥20% పెరుగుతున్నది. భవిష్యత్‌లో కూడా చైనా ఎగుమతుల విషయంలో పైచేయి సాధించటం సాధ్యమనీ స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనే 3 లక్షల కోట్ల డాలర్ల విదేశీ రిజర్వ్ కరెన్సీతో చైనా ఆర్థికవ్యవస్థ బలంగానూ, ఆరోగ్యకరంగా ఉన్నది. అమెరికా ఆర్థికవ్యవస్థ ఇరవై లక్షల కోట్ల డాలర్ల అప్పులతో అనారోగ్యకరంగా ఉన్నది.

# కార్పొరేట్ కింగ్ అంబానీ, ప్రధాని మోదీల అనుబంధం
# రాఫెల్ కొనుగోళ్ళలో వేల కోట్ల అవినీతి

భారత ప్రధాని కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా పాలిస్తున్నారని బలంగా నిరూపించే రాఫెల్ కొనుగోళ్ళు ఉదంతం ఇప్పుడు రాజకీయాల్లో పెద్ద చర్చగా నడుస్తున్నది. బోఫోర్స్ కన్నా ఎన్నో రెట్లు పెద్ద కుంభకోణం ఇది.

ప్రతిపక్ష కాంగ్రెస్, అధికారపక్ష సభ్యుల నుండి దర్యాప్తు సంస్థలకు, కాగ్‌కు రాఫెల్ కొనుగోళ్ళపై విచారణ కోరుతూ అభ్యర్థనలు అందాయి. ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కూడా దర్యాప్తును డిమాండ్ చేసారు. విచారణ జరుపుతున్న నేపథ్యంలోనే కొన్ని వాస్తవాలు బయటకొచ్చాయి. అనీల్ అంబానీకి చెందిన రిలయెన్స్ డిఫెన్స్ సంస్థను భారత్‌లో ఆఫ్‌సెట్ పార్టనర్‌గా చేసుకోవడం తప్పనిసరి (మ్యాండెటరీ) అని చెప్పే అంతర్గత ఒప్పంద పత్రం బయట వెలుగుచూసింది. ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు ఫ్రాన్స్‌వో వోలన్ ఈ విషయాన్ని గతంలోనే వెల్లడించాడు. అది నిజమని ధృవపడింది. అలాగే ఫ్రెంచి కార్మిక సంఘాల నివేదికల్లో కూడా రిలయెన్స్ డిఫెన్స్ సంస్థనే ఆఫ్‌సెట్ పార్టనర్‌గా తీసుకోవడం తప్పనిసరి అయినట్లు పేర్కొన్నారు. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు, ఒప్పందం నిర్ణయాల ప్రక్రియకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఒప్పంద వివరాలతో పాటు యూపీఏ, ఎన్‌డీఏ ప్రభుత్వ కాలంలో విమాన కొనుగోలు ధరలను పోల్చుతూ వివరాలను కూడా అందజేయాలని కోర్టు కోరింది.

రక్షణ రంగ ఉత్పత్తులలో 5 దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) సాంకేతిక పరిజ్ఞానం, సామర్థ్యశక్తితో సుఖోయ్, మీరజ్ లాంటి యుద్ధ విమానాలను తయారు చేసిన హాల్‌ను కాదని రిలయెన్స్ డిఫెన్స్ సంస్థను ఎన్నుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? నిజానికి ఈ సంస్థకు రిఫ్రిజిరేటర్ లాంటి చిన్న పరికరాలను తయారు చేసేందుకు కూడా స్థలం, కర్మాగారం, పెట్టుబడి లేని పరిస్థితి. మోదీ ఆశీస్సులతోనే మహరాష్ట్ర ప్రభుత్వం నాగపూర్ దగ్గర మిహాన్‌లో 289 ఎకరాల స్థలాన్ని ఈ సంస్థకు కేటాయించిన విషయం తెలిసినదే. 64 కోట్ల రూ॥లకే ఇప్పించడంలో ఎంత అవినీతి, అధికార దుర్వినియోగం ఉన్నాయో చెప్పనక్కరలేదు. అంబానీకి చెందిన 2జీ స్పెక్ట్రమ్ లాంటి పలు కంపెనీలు, లక్షల కోట్ల మేర అప్పుల్లో కూరుకుపోయి కోలుకోలేని స్థితిలో ఉన్న సందర్భంలో వీరి డిఫెన్స్ సంస్థతో ఒప్పందం చేసుకోవడంతో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

---

కెనడాలో జరిగిన జీ-7 సమావేశం నుండి ట్రంప్ నిష్క్రమించడం చూస్తే. 2008 నుంచి కొనసాగుతున్న పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడే సమిష్టి వ్యూహం ఏదీ సాధ్యం కాదని స్పష్టమయింది. అమెరికా కంపెనీలు ఉత్పత్తి చేసిన సరుకుల ధరలు పెరిగి ఉత్పాదకత మందగించింది. ఇప్పుడు ఈయూ-అమెరికాల మధ్య పూర్తి స్థాయిలో వాణిజ్య యుద్ధం జరిగే అవకాశాలున్నాయని, ప్రపంచ ఆర్థిక రంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడేలా ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఇదే సమయంలో పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగటం ద్వారా ట్రంప్ ప్రపంచ పర్యావరణానికే ప్రమాదకారి కాబోతున్నాడనీ అందరూ అంటున్నారు.

జీ 20 దేశాల మీటింగ్ సందర్భంగా ట్రంప్ దిగివచ్చి వంద సరుకులుపై ఆంక్షలు ఎత్తివేసాడు. అలాగే చైనా కూడా కొన్నిటిపై ఆంక్షలు ఎత్తివేసింది. ఇది తాత్కాలికంగా ఘర్షణ తగ్గడానికి తీసుకున్న చర్య.

జర్మనీ, ఫ్రాన్స్, గ్రీస్ దేశాలలో ఆర్థిక కార్యకలాపాలు మందగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోను ఇదే పరిస్థితి రానున్నది. అమెరికా, ఇరాన్‌పై ఆంక్షలు కొనసాగిస్తుంది. టర్కీ కరెన్సీ లీరా పతనం అయ్యింది. భారతదేశంలో రూపాయి విలువ బాగా తగ్గి సంక్షోభ తీవ్రతను చెబుతున్నది. దీనికి తోడు భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులు తగ్గి దిగుమతులపై ఆధారపడడం పెరిగింది. 2017-18లో దేశీయ వంట నూనె, పప్పుధాన్యాలు దిగుమతి చేసుకున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటునిస్తే ఈ రకమైన దిగుమతులను తగ్గించుకోవచ్చు. ఎగుమతులను పెంచుకోవచ్చు. విలాసవస్తువుల దిగుమతి కూడా విపరీతంగా పెరిగింది. వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయడం లేదు. అవసరమైన దిగుమతులు పట్ల శ్రద్ధ ఉండి ఎగుమతులు పెంచే కృషి చేస్తే వాణిజ్యలోటును తగ్గించుకోవచ్చు. ఇదంతా మనదేశంలో జరగాల్సిన కృషి. ఇది మన దేశ ఆరోగ్యకరమైన వాణిజ్యానికి సహకారం. అయితే మార్కెట్ అంటే సామ్రాజ్యవాద మార్కెట్ కనుక ఆ వత్తిడిలు, దాడులు లేకుండా ఉండాలంటే ప్రపంచీకరణ విధానాల నుండి బయటపడడం ఒక్కటే మార్గం. ఈ దళారీ ప్రభుత్వాలను ఓడించి నూతన ప్రజాస్వామిక రాజ్యాన్ని ఏర్పరచకుండా అది సాధ్యం కాదు.

పై నేపథ్యంలో విచక్షణారహితంగా, దూకుడుగా అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు అంతర్జాతీయ సమాజాన్ని యుద్ధోన్మాదం వైపుకు వడివడిగా నడిపిస్తున్నాయి. సామ్రాజ్యవాద దేశాల మధ్య సాగుతున్న భౌగోళిక రాజకీయార్థిక ఆధిపత్య పోటీని, భవిష్యత్‌లో యుద్ధాల్ని నిలువరించేందుకు అంతర్జాతీయ సమాజం క్రియాశీల ప్రత్యామ్నాయ ఉద్యమాలకు సిద్ధం కావల్సి ఉంది. వాణిజ్య యుద్ధం వాస్తవ యుద్ధంగా పరిణమించకుండా నిలువరించాల్సిన బాధ్యత ప్రపంచ దేశాల ప్రజల ముందున్నది. కార్మికవర్గ నాయకత్వాన నిర్మాణమయ్యే బలమైన విప్లవోద్యమం తక్షణ అవసరంగా ముందుకొచ్చింది. ✦

126 యుద్ధ విమానాలు అవసరముందన్నది రక్షణశాఖ ప్రతిపాదన. 36 యుద్ధ విమానాల కొనుగోలు చేయాలని మాత్రమే కొత్తడీల్‌లో నిర్ణయించారు. మరోడీల్‌లో మిగిలిన హెచ్‌ఏ యుద్ధ విమానాల తయారీని ఒక సీరిస్ కంపెనీకి అప్పగించి అందులో గౌతమ్ అదానీని ఇండియా పార్టనర్‌గా చేర్చేందుకు మోదీ పథకం ఉందంటున్నారు. 'మోదీగారి మేక్‌ఇన్ ఇండియా' ఎవరి అభివృద్ధికి? సాంకేతికత బదలాయింపు, అభివృద్ధి ప్రైవేటు కంపెనీలకేనా?

పాత డీల్ 95% పూర్తయ్యింది. పాత డీల్ ప్రకారం ఒక్కో యుద్ధ విమానం ఖరీదు 526 కోట్ల రూ॥ ఉంది. ఇప్పుడు కొత్త డీల్ ప్రకారం అది 1670 కోట్ల రూ॥ అంటే 3 రెట్లు అధనం. ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా రక్షణమంత్రి పాల్గొన లేదు. మోదీ బృందంలో అంబానీ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. ఈ కొత్త డీల్ గురించి రక్షణ మంత్రికి తెలియదు. కేబినేట్‌కు కూడా చెప్పలేదు. ఇది మోదీ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం. కాంట్రాక్టర్‌ను, సబ్ కాంట్రాక్టర్‌ను మార్చాలంటే కూడా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే మార్గదర్శకాలను మోదీ కాలరాసివేస్తూ హాల్‌ను తీసి రిలయోన్స్ సంస్థను ఎంపిక చేసాడు.

భారత రక్షణ రంగ వ్యవస్థ రాజకీయ అవినీతితో కార్పొరేట్ శక్తుల ప్రాబల్యానికిలోనై దేశ సార్వభౌమత్వానికే ప్రమాదం ఏర్పడుతున్నది. రక్షణ రంగాన్ని ప్రైవేటీకరించడం వలన కలిగే దుష్పరిణామాలను కళ్ళకు గడుతూ వెలుగు చూస్తున్న ఈ కుంభకోణాన్ని వ్యతిరేకించాల్సిందే.

రాఫెల్ ఒప్పందంపై ఆరోపణ, ప్రత్యారోపణలు, మీడియా కథనాలు దేశ రాజకీయాలపై బలమైన ప్రభావాన్ని వేస్తున్నాయి. 5 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగి బీజేపీ 3 రాష్ట్రాల్లోని అధికారం కాంగ్రెస్ చేజిక్కించుకున్న పరిస్థితుల్లో ఫెడరల్, సెక్యులర్ ఫ్రంట్‌ల నేర్పరిచే జిమ్మిక్కులు నడుస్తున్న సమయంలో, త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు ఉన్నందు వలన కూడా రాఫెల్ డీల్ ప్రముఖమైనదిగా మారుతున్నది. అవినీతిని అంతమొందిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రధాని మోదీ మెడకే అవినీతి ఉచ్చు బిగుసుకుంటుంది.

రాఫెల్ కుంభకోణాన్ని విచారించేందుకు సిద్ధపడుతున్న సీబీఐ చీఫ్‌ను అర్ధాంతరంగా అర్థరాత్రి ఆర్డర్లతో తొలగించడాన్ని, కేంద్ర సంస్థలను మోదీ రాజకీయాలకు పావులుగా వాడుకోవడాన్ని అందరూ ప్రశ్నిస్తున్నారు. సుప్రీం కోర్టులో కేసులు వేయడంతో పాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేసి విచారణ జరపాలని కోరుతున్నారు.

ఈ డీల్ విషయంలో ప్రధానిమోదీ, రక్షణశాఖ మాజీ మంత్రి మనోహర్ పారికర్‌లు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అభియోగాలున్నాయి. ఫ్రాన్స్ నుండి 36 రాఫెల్ యుద్ధ విమానాలు కొనుగోలు చేస్తున్నట్లు 2015 ఏప్రిల్ 10న మోదీ ప్రకటించాడు. అప్పుడే అంబాని సంస్థ (ఆర్‌డీఎల్), ఫ్రెంచి కంపెనీ (డస్సాల్ట్ ఏవియేషన్)ల మధ్య జాయింట్ వెంచర్‌గా ఏర్పాటయ్యేందుకు ఆఫ్‌సెట్ పార్టనర్ ఒప్పందం జరిగింది. మోదీ ప్రకటనకు 12 రోజులు ముందు మాత్రమే ఆర్‌డీఎల్ ఒక కంపెనీగా రిజిష్టర్ అయ్యింది. అప్పటికి కొత్తగా పుట్టిన శిశువుకు స్థలం కూడా లేదు. ఇంకా పొత్తిళ్ళలోనే (కాగితాల్లోనే) ఉంది. ఈ కంపెనీకి ఏమీ లేవు ఒక్క మోదీ ఆశీస్సులు తప్ప.

రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు వ్యవహారాన్ని 2007 నుండి నేటి వరకు క్షుణ్ణంగా ధర్యాప్తు జరిపితే పాలకవర్గాల అవినీతి లోతు స్పష్టం అవుతుంది. బీజేపీ అవినీతి వ్యతిరేకత ఎంతో కూడా నిగ్గుతేలుతుంది. కానీ సుప్రీంకోర్టు ఆపని చేయలేదు.

సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న అంశాలు, ఒకదానితో ఒకటి పొసగటం లేదు. ఇలాంటి పొసగని అంశాలతో ఉన్న సుప్రీం తీర్పు పరిశీలిస్తే ఈ మొత్తం వ్యవహారంలో మోదీ ప్రభుత్వ విధానాలకు సుప్రీంకోర్టు తీర్పు భిన్నంగా ఉండదు. ఐఎస్‌టీ ఏకగ్రీవ నిర్ణయం ప్రకారమే రాఫెల్ యుద్ధ విమానాల ధరలను నిర్ణయించినట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం చెప్పిన మాటల్లో ఏ మాత్రమూ నిజం లేదని తేలింది. రాఫెల్ ఒప్పందం వెనుక దాగి ఉన్న డొల్లతనాన్ని కారవాన్ మ్యాగజైన్ ఒక కథనంలో వెలువరించింది. అందులో వాయుసేన కోసం 36 యుద్ధ విమానాల కొనుగోలు ధరల విషయంలో తొలుత ప్రకటించిన, ఆఖరుకు ఖరారుకు చేసిన ధరలకు పొంతన లేకుండా ఉందని ఐఎన్‌టీలోని కొందరు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు కారవాన్ వెల్లడించింది. 2016లో కుదిరిన ఈ ఒప్పందంలో 36 విమానాలకు బెంచ్‌మార్క్ ధరను దాదాపు 41.527 కోట్లుగా చూపించారు. కానీ, తుది ధర దాదాపు 63 వేల కోట్లుగా నిర్ణయించడంపై ఐఎన్‌టీలో అభ్యంతరం వెలువడింది. బెంచ్ మార్క్ ధర కన్నా దాదాపు 21,500 కోట్లను పెంచడం సమంజసం కాదని కొందరు సభ్యులు తేల్చి చెప్పారు.

ఫ్రాన్స్‌లోని దస్సాల్ట్ కంపెనీతో ఒప్పందానికి సంబంధించి ఐఎన్‌టీలోని ఆరుగురి సభ్యుల్లో నలుగురు సభ్యులు దాదాపు 10 అభ్యంతరాలను లేవనెత్తారు. అవి 1. రాఫెల్ విమానాల కొనుగోలుకు సంబంధించి బెంచ్‌మార్క్ ధరకు, చివరి ధరకు భారీ తేడా ఉంది. 2. దస్సాల్ట్ ఏవియేషన్ కంపెనీ నుంచి, పర్మార్మెన్ బ్యాంకు నుంచి గ్యారంటీని తీసుకోలేదు. పైగా విమానాల డెలివరీ కంటే ముందే పెద్ద మొత్తంలో అడ్వాన్స్ ముట్టజెప్పేందుకు భారత ప్రభుత్వం అంగీకరించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం నుంచి గానీ, దస్సాల్ట్ నుంచి గానీ ఎలాంటి ఆర్థిక భద్రతా ఒప్పందాన్ని చేసుకోకుండా అడ్వాన్స్‌ను ముట్టజెప్పడం సరైంది కాదు. 3. రాఫెల్ విమానాల డెలివరీ షెడ్యూల్ నిరాశాజనకంగా ఉంది. దీనికంటే యుపిఎ హయాంలో జరిగిన ఒప్పందంలో భాగంగా 126 యుద్ధ విమానాల డెలివరీ షెడ్యూల్ మెరుగ్గా ఉంది. 4. రాఫెల్ ఒప్పందానికి సంబంధించిన నియమ నిబంధనల కంటే 126 యుద్ధ విమానాల ఒప్పంద విధానమే మరింత స్పష్టంగా ఉంది. (పైగా ప్రదర్శన ఆధారిత గ్యారంటీ ఇప్పుడు లేనే లేకపోవడం గమనార్హం) 5. ఒప్పంద ప్రక్రియపై న్యాయమంత్రిత్వ శాఖ లేవనెత్తిన పలు అభ్యంతరాలను పక్కన బెట్టారు. 6. 126 యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలోని 20 శాతం డిస్కౌంట్ ఆఫర్‌ను సైతం పక్కన బెట్టారు. 7. భారత యుద్ధ విమానాల సగటు ధర కంటే ఎక్కువ విలువతో రాఫెల్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. 8. భారత్‌కు నిర్ణీత సమయంలో రాఫెల్ విమానాలను డెలివరీ

చేయడానికి దస్సాల్ట్ సిద్ధంగా లేదు. 9. దస్సాల్ట్ కంపెనీ ఆర్థిక ఫలితాలే దీన్ని ధ్రువీకరిస్తున్నాయి. 10 దస్సాల్ట్ కంపెనీ రాఫెల్ విమానాల తయారీ కోసం ఖతార్, ఈజిప్టులతో తక్కువ ధరకే ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. కానీ, భారత్ విషయంలో మాత్రం ఎక్కువ ధరకు తయారు చేయడానికి మొగ్గు చూపడం గమనార్హం.

ధరలకు సంబంధించిన మంత్రిత్వశాఖ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోలేదన్న అంశాన్ని సుప్రీంకోర్టు పట్టించుకోకపోగా ఈ విషయాన్ని కనీసం పరిశీలించడానికి కూడా ఎందుకు నిరాకరించిందన్నది చర్చనీయాంశంగా మారింది. రెండు సార్వభౌమత్వం కలిగిన ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం కాదన్న న్యాయశాఖ, రక్షణ శాఖ అభ్యంతరాలపై సుప్రీంకోర్టు దృష్టి సారించలేదు.

ఏ వాద వివాదానికైనా సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో ముగింపు రావాలి. నెలల తరబడి రగులుతున్న రాఫెల్ యుద్ధ విమానాల వివాదానికి సంబంధించిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు డిసెంబర్ 14న ఇచ్చిన తీర్పులో అలా జరగలేదు. దేశమంతా సాధారణ పరిశీలకులకు కనిపించిన ఉల్లంఘనలు సుప్రీంకోర్టుకు కనిపించలేదు. సుప్రీంకోర్టు వాస్తవాలను పరిగణలోకి తీసుకుని, న్యాయపరమైన విశ్లేషణ చేయలేదు. అత్యున్నత న్యాయస్థానం హడావుడిగా విచారణ తంతు ముగించింది. సున్నితమైన దేశభద్రతపై రాజీపడబోమని పేర్కొన్న కోర్టు తమ విచారణలో చేసిన పరిశీలనలు, సాగిన వాదనలను బట్టి రాఫెల్ ప్రక్రియలో సందేహించడానికి, కోర్టు జోక్యానికి అవసరమైన బలమైన కారణాలూ కనిపించలేదని పేర్కొనడం శోచనీయం.

'రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు నిర్ణాయక ప్రక్రియలో అనుమానించదగ్గ అంశాలు లేవు' అంటూ మోదీ సర్కార్‌కు క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ వివాదం సమసిపోనూ లేదు. సత్యం వెలికి రానూలేదు. ప్రజల అనుమానాలు తీరనూలేదు. అనేక ప్రశ్నలను నివృత్తి చేయకుండానే లోతైన విచారణకు ఆదేశించకుండానే సుప్రీంకోర్టు తీర్పు ముగిసింది.

20 స్క్వాడ్రన్‌లకు పైగా ఐదవ జనరేషన్ యుద్ధ విమానాలను పొరుగుదేశాలు మన సరిహద్దుల్లో ఏర్పాటు చేసుకున్నట్లు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొంది. అయితే, రక్షణ రంగ నిపుణులు అటువంటిదేమీ లేదని స్పష్టం చేస్తున్నారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వ సమాచారంపైనే ఆధారపడి చేసినట్లైతే, ఈ విషయంలోనూ ప్రభుత్వం కోర్టును తప్పుదోవ పట్టించినట్టే అవుతుంది.

గతంలో పలు సందర్భాల్లో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) దర్యాప్తును కోరిన బీజేపీ, రాఫెల్ దగ్గరకొచ్చేసరికి వద్దంటోంది. జేపీసీ అంటే పార్టీల అభిప్రాయ వేదికగా పేర్కొని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతోంది. రాఫెల్ స్కాంపై వాస్తవాలు వెలుగు చూడాలంటే జేపీసీ దర్యాప్తు అవసరమే అంటున్నాయి ప్రతిపక్షాలు.

ఫ్రెంచ్ కంపెనీ దసో, భారతీయ కంపెనీ హాల్ మధ్య 2014 మార్చి 13న కుదిరిన సాంకేతిక విజ్ఞాన బదిలీ, విమానాల నిర్మాణంలో భాగస్వామ్యానికి సంబంధించిన ఒప్పందాలను, ఈ ఒప్పందాలపై చర్చలు, సంప్రదింపులు 95 శాతం మేరకు పూర్తయ్యాయని దసో సిఇఓ, భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి ప్రకటించిన 2015 మార్చి-ఏప్రిల్‌లోనే ఆ ఒప్పందాలను ఎందుకు రద్దు చేయడం జరిగింది? రాఫెల్ యుద్ధ విమానం కొత్త ధర 9 నుంచి 20 శాతం మేరకు తక్కువ అయినట్టయితే, భారత వాయుసేనకు అత్యవసరమైన 126 యుద్ధ విమానాలను ఎందుకు కొనుగోలు చేయలేదు? కేవలం 36 యుద్ధ విమానాలనే ఎందుకు కొనుగోలు చేశారు? ఐదు దశాబ్దాలకు పైగా యుద్ధ విమానాలను తయారు చేయడంలో అనుభవమున్న హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్‌కు రాఫెల్ యుద్ధ విమానాలను పూర్తిగా ఉత్పత్తి చేసే బాధ్యతను ఎందుకు అప్పగించలేదు? ఆఫ్‌సెట్ కాంట్రాక్టులకు సైతం ఆ కంపెనీ ఎందుకు అనర్హమైనది? రాఫెల్ ఒప్పందంపై పార్లమెంటరీ విచారణను సుప్రీంకోర్టు తీర్పు అనివార్యం చేసింది. రోజూ పార్లమెంటులో, రాజ్యసభలో వాకౌట్లు జరుగుతున్నాయి.

ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ సమావేశాల ముగింపు రోజున హడావిడిగా కాగ్ (సీఏజీ) యూపీఏ కంటే ఎన్‌డీఏ ప్రభుత్వం కుదుర్చుకున్న విమాన ధర చౌక అని ప్రకటించింది. అవినీతిలో ధరల అంశం చిన్నది మాత్రమే. ఇవేమీ మోదీ అవినీతిని లేదని చెప్పలేదు. అయినా సత్యం వెలుగుచూస్తుందన్న నమ్మకం లేదు. పాలకుల అవినీతిని బయటపెట్టేది ప్రజాపోరాటాలే. అవినీతి పాలనకు అంతం పలికేది కూడా ప్రజా ఉద్యమాలే. ✦

---

*(....16వ పేజీ తరువాయి)*

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రజాకర్షక పథకాలు ప్రకటించింది. భారీ మెజారిటీతో గెలిచిన మోదీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలు పూర్తి నిర్లక్ష్యం వహించి చివరి 3 నెలల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 25 కోట్ల కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలు చూపించింది. 12 కోట్ల మంది రైతులకు 6 వేల రూ॥ల చొప్పున 3 విడతలుగా ఇవ్వడం, 3 కోట్ల మంది మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయపు పన్ను పరిమితి నుండి తొలగింపు, 10 కోట్ల మంది అసంఘటిత కార్మికులకు 3వేల రూ॥ పించను అందించడం చేస్తున్నారు. ఎన్నికల బడ్జెట్‌గా రూపుదిద్దుకున్న ఈ బడ్జెట్‌ను మోదీ ట్రైలర్ మాత్రమేనని అంటున్నారు. గెలిపిస్తే భారీ చిత్రమే చూడవచ్చని అంటున్నారు. రైతులు, ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు బతికే ఉన్నారని మోదీ సర్కార్‌కు ఇప్పుడు గుర్తొచ్చింది. భారత ప్రభుత్వ ఖజానాలో నిల్వలు లేవు. రిజర్వ్ బ్యాంకు నిధులు దారిమళ్లించాల్సిందే. ఇక రిజర్వ్ బ్యాంకు ద్రవ్య నియంత్రణ, దేశ ద్రవ్య స్థిరత్వం అనే విధులను నిర్వహించడం సాధ్యం కాదు. తాజాగా ఆర్‌బిఐ కొత్త డైరెక్టర్ శక్తికాంత్‌దాస్ మోదీ కోరిక మేరకు వడ్డీరేట్లు తగ్గించడంతో పాటు రిఫో రేటు కూడా తగ్గించాడు. పాలకుల తప్పుడు విధానాలతో సర్వనాశనం కావలసిందే. దోపిడీ అనుకూల దళారీ ప్రభుత్వాలున్నంత వరకు ఇదే జరుగుతుంది. దోపిడీని అంతం చేయడమే దీనికి పరిష్కారం. ✦

# రాజ్యాంగ విరుద్ధంగా మోదీ ప్రభుత్వం
# ఆర్‌బీఐ స్వయంప్రతిపత్తి హరింపు

ఆర్‌బీఐ ప్రధాన పాత్ర విత్త నియంత్రణ (మానిటరీ రెగ్యులేషన్). అంతేగాక ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనైనప్పుడు తనవద్ద ఉన్న విత్త నిల్వల బలంతో దేశ ఆర్థిక పరిస్థితిని ప్రమాదపు అంచులకు చేరకుండా నిలువరించడం. 'ఆర్‌బీఐ' ప్రవేశికలో బ్యాంకు ప్రాథమిక విధి విధానాలను ఈ విధంగా ప్రస్తావించారు: బ్యాంకు నోట్ల వితరణను క్రమబద్ధీకరించడం, ద్రవ్య నిల్వలను కాపాడుకుంటూ దేశ ద్రవ్య స్థిరత్వాన్ని సాధించడం, మొత్తానికి డబ్బు చలామణీ, రుణ వితరణ వ్యవస్థలను అత్యంత మెరుగైన రీతిలో నిర్వహించడం.

మోదీ ప్రభుత్వం ఆర్‌బీఐని బలహీనపరచడానికి పూనుకున్నది. ద్రవ్య విధానచట్రం (ఐసీఎఫ్) ఏర్పాటు చేసి ఆర్‌బీఐ అధికారాలు తగ్గించడం, ఆర్ఎస్ఎస్ శక్తుల్ని జొప్పించడం ద్వారా తమ కంట్రోల్‌ను నెలకొల్పడం చేస్తుంది. మితవాద ఫాసిస్టు పద్ధతుల్లో ముందుగా ఆర్‌బీఐ లాంటి సంస్థలను నాశనం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నది. ఇటువంటి విధానాల వలన దేశానికి, ప్రజలకు పెద్ద నష్టమే జరగబోతున్నది.

రిజర్వు బ్యాంకు సర్వ స్వతంత్ర సంస్థేమీ కాదు. అది కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంస్థే! ఇక్కడ ప్రత్యర్థులుగా కనిపిస్తున్న శక్తులు రెండూ అస్వతంత్ర ఆర్థిక శక్తులే. ఒకటి ఆశ్రిత పెట్టుబడిదారుల కొమ్ముకాస్తూ వారి తక్షణ ప్రయోజనాలను నెరవేర్చే బాధ్యత కలిగి ఉంటే, రెండో పక్షం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి (ఫైనాన్స్ కాపిల్) ప్రయోజనాలు ఈడేర్చే బాధ్యత కలిగి ఉంటుంది. మొత్తంగా చూస్తే భారతదేశ ఆర్థిక అస్వతంత్ర వ్యవస్థ భారతదేశ ప్రజలకు కాకుండా అంతర్జాతీయ పెట్టుబడికి జవాబుదారుగా, గులాముగా ఉంటుంది. ఇది నయా ఉదారవాద పరిధిలోనే కొట్టుమిట్టాడుతూ ఉంటుంది. అందుకే రిజర్వు బ్యాంకు నిర్వహణలోనూ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ నిర్వహణలోనూ నియమించబడే సలహాదారులూ, ఆర్థిక ప్రవీణులంతా ఖచ్చితంగా ఈ ఉదారవాద మూసలో నుండే వచ్చినవారై ఉంటారు, అలా ఉండితీరాలి.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు 1990 దశకంలో అమలులోకి వచ్చాక వరల్డ్ బ్యాంకు, ఐఎమ్ఎఫ్‌లు అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడి ప్రయోజనాలకు, అవసరాలకు అనుగుణంగా ప్రతీదేశంలోను కేంద్ర బ్యాంకులకు 'స్వేచ్ఛ' ఉండాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రజాప్రయోజనాల రీత్యా రిజర్వ్ బ్యాంకుపై సామాజిక నియంత్రణ ఉండాలని సామాజిక నియంత్రణలో పార్లమెంటరీ పర్యవేక్షణ అంతర్భాగంగా ఉండాలని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని భావించే ప్రజాతంత్ర శక్తులు వరల్డ్ బ్యాంకు, ఐఎమ్ఎఫ్‌ల డిమాండ్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ప్రపంచీకరణ విధానాలు అమలు జరుగుతున్నప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రయోజనాలు నెరవేర్చడమే కేంద్ర బ్యాంకులు చేస్తున్నాయి.

ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంక్ తన విధుల్లో భాగంగా ద్రవ్యపరపతి విధానాన్ని కేంద్ర ప్రభుత్వ జోక్యం లేకుండా ప్రకటిస్తోంది. 2016లో మోదీ ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ద్రవ్యపరపతి విధాన సమీక్షా కమిటీ (ఐసీఎఫ్)ను ఏర్పాటుచేసింది. ఇది ఆర్‌బీఐ స్వతంత్ర విధానానికి గండికొట్టింది. ఆర్‌బీఐ దగ్గర ఉన్న నిధులన్నింటిని బడ్జెట్ కోసం, ద్రవ్యలోటు భర్తీ కోసం బదిలీ చేయాలన్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ డిమాండ్‌ను ఆర్‌బీఐ వ్యతిరేకించింది. గత 4సం॥ల మోదీ పాలనాకాలంలో సుమారు 2 1/2 లక్షల కోట్ల రూ॥ ఆర్‌బీఐ డివిడెండ్ల రూపంలో ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న నిల్వలు (వచ్చిన లాభాల్లో మిగిలిన సగం) కేంద్రానికి ఇవ్వడం సాధ్యం కాదని ఆర్‌బీఐ తేల్చి చెప్పింది. ఒకవేళ సంక్షోభాలు వస్తే వాటి నుండి బయటపడేందుకు వీలుగా లాభాల్లో సగభాగం తనవద్ద ఉంచుకోవడం సబబేనని ఆర్‌బీఐ వాదిస్తున్నది.

ఆగ్రహించిన కేంద్ర ఆర్థిక శాఖ ఆర్‌బీఐ–1934 చట్టంలోని సెక్షన్–7ను ఉపయోగించి మొదటి సారి కేంద్రం ఆదేశాలను పాలించేలా చేయడంతో ఆర్‌బీఐ స్వతంత్రత అంశం ఇప్పుడు వివాదంగా మారింది. ఆర్‌బీఐకి మోదీ ప్రభుత్వానికి మధ్య వివాదానికి దారితీసిన మరో అంశం. వడ్డీరేట్లు తగ్గిస్తే ద్రవ్యోల్బణం పెరుగుతుంది కనుక వడ్డీరేట్లు తగ్గించడాన్ని ఆర్‌బీఐ వ్యతిరేకిస్తున్నది.

ద్రవ్యోల్బణం నియంత్రణ ప్రధానం అని ఆర్‌బీఐ అంటే వడ్డీరేట్లు తగ్గించాల్సిందేనని ప్రభుత్వం పట్టు పడుతున్నది. 10.5 లక్షల కోట్లు రూపాయల నష్టాలతో ప్రభుత్వరంగ బ్యాంకులున్నాయి. తిరిగిరాని బకాయిల సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయి. దీనికి ఆర్‌బీఐ అలసత్వమే కారణమని ప్రభుత్వం అంటుంది. ప్రభుత్వరంగ బ్యాంకులపై ఆర్‌బీఐకి అధికారాలు లేనప్పుడు. మేమెలా నియంత్రిస్తాం అని ఆర్‌బీఐ అంటుంది. ఆశ్రిత కార్పొరేటు సంస్థలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేలా చేసింది, వాళ్ళు చెల్లించకపోతే రద్దుచేసి వారికి లాభం చేకూరేలా చేసేది కూడా పాలకవర్గాలేననేది స్పష్టం.

విదేశీ నల్లధనాన్ని రప్పించడం శుద్ధ సోదని తేలిపోయింది. పెద్దనోట్ల రద్దు (డిమోనిటైజేషన్) బుడగ పేలిపోయింది. 'జీఎస్‌టీ' రాబడి చిక్కుల్లో పడింది. బ్యాంకుల మొండి బకాయిలు విశ్వరూపం దాల్చాయి. ఇప్పుడు కొత్తగా మోదీ గారి 'ముద్ర యోజన' ద్వారా ఇచ్చిన అప్పులు చాలా మట్టుకు తిరిగి వచ్చేవి కావని, ఇప్పుడున్న మొండి పద్దుల ఖాతాకు అదనంగా ఇంకో 11,000 కోట్లకు పైనే వచ్చి చేరేవేనని రిజర్వు బ్యాంకు తాజాగా ఎర్రజెండా హెచ్చరిక చేసింది. 'ఐఎల్‌డిఎఫ్ఎస్' వంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు బడా గొటాలా మోసపూరిత సంస్థలుగా మారిపోయి, బోర్డులు తిప్పేసి, లక్షల కోట్ల ప్రజాధనం దోచేశాయి. బ్యాంకులకు ఎగనామం పెట్టేశాయి. బ్యాంకులను వేల కోట్లకు ముంచి దేశం నుండి పారిపోయిన నీరవ్ మోడీలు, విజయ్ మాల్యాలు ఒకెత్తయితే, బ్యాంకులకు లక్షల కోట్లు ఎగనామం పెట్టిన వేలాది బడా బాబులు

దేశంలోనే గూడుకట్టుకుని దిలాసాగా విలాసాలు చేసుకుంటున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల్లో అందినకాడికి దోచుకుని ఇప్పుడు ఫండ్స్ కరువని నిలిపివేసిన ప్రాజెక్టులు లెక్కకుమించే ఉన్నాయి.

ఆర్‌బీఐ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడం ద్వారా ఆశ్రిత పెట్టుబడిదారులకు, ఆ సంస్థలకు అనుగుణంగా సేవలందించేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధపడుతున్నది. లక్షల కోట్ల రూపాయలు ఎగనామం పెట్టిన కార్పొరేట్ సంస్థలకు తిరిగి రుణాలు ఇప్పిస్తుంది. ఆర్‌బీఐ చేపట్టిన సత్వర దిద్దుబాటును అడ్డుకుంటున్నది. లక్షలకోట్ల రూపాయలను (రిజర్వ్ ఉంచుకోకుండా) డివిడెండ్‌ల రూపంలో ప్రభుత్వ ఖజానాకు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తుంది. చట్ట విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని ప్రశ్నించినందుకు ఆర్‌బీఐ డైరెక్టర్ సుబిత్‌కేత్ మోర్‌ను తొలగించింది. ఆ స్థానంలోకి సంఘ్‌పరివార్‌కు చెందిన గురుమూర్తిని పార్ట్‌టైం డైరెక్టర్‌గా నియమించింది. ఈ నియంతృత్వ చర్యలను వ్యతిరేకించిన మరో ఆర్‌బీఐ గవర్నర్‌ను తప్పించింది. స్వంతకారణాల వలన రాజీనామా చేస్తున్నట్లు ఉర్జిత్ పటేల్ చెప్పిన విషయం వెనుక నిజాలు సుస్పష్టమే. 2016 సెప్టెంబర్ 3న రఘురామ్ రాజన్ రాజీనామా చేసాక ఆ స్థానంలో నియమించబడిన పటేల్ మోదీకి అనుకూల వ్యక్తి అయినా కూడా ఏ మాత్రం ప్రాధాన్యత నివ్వలేదు. సందేహాస్పద రుణాలు ప్రభుత్వం ఇప్పించి ప్రభుత్వమే జాతీయ బ్యాంకులను నిస్సహాయ స్థితిలోకి నెట్టింది. ఆర్‌బీఐ పాత్రను కుదించింది. కనీసం నోట్ల రద్దు విషయంలో కూడా ఆర్‌బీఐ ప్రకటన వెలువడలేదు. అంతా మోదీగానే నడిచింది. చివరికి యావత్తు నగదు బ్యాంకింగ్ వ్యవస్థకు చేరడంతో నల్లధనం పనిపట్టలేదని, మోదీవి అన్నీ ప్రగల్బాలని, నోట్లరద్దు పెద్ద తప్పిదమని తేలిపోయింది.

కేంద్ర ప్రభుత్వానికి, ఆర్‌బీఐకి మధ్య గతంలో కూడా విభేదాలున్నాయి. రాజీనామాలు చేసిన గవర్నర్లు కూడా ఉన్నారు. యూపీఏ హయాంలో కూడా ఏకీభావం కుదరని అంశాలున్నాయి. ప్రస్తుతం ఆర్‌బీఐ పాత్రను నామమాత్రం చేస్తూ, ఆదేశాలు పాలించే విధంగా చేసుకోవడంలోనే ప్రస్తుత సమస్య ఉంది. అలా వడ్డీరేట్లు తగ్గిస్తే ద్రవ్యోల్బణం పెరిగిపోతుందని ఆర్‌బీఐ అంటున్నది. ప్రభుత్వరంగ బ్యాంకులపై ప్రభుత్వానికే నియంత్రణ ఉండగా మొండిబకాయిల విషయంలో (10.5 లక్షల కోట్లరూ॥) ఆర్‌బీఐ అలసత్వం కారణమని ఆరోపించడం, తప్పును ఆర్‌బీఐపై నెట్టడమే. కేంద్రం ఆదేశాలు లేనిదే బ్యాంక్‌బోర్డులు ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేవు. ప్రభుత్వం తన లోపాన్ని ఆర్‌బీఐ మీద నెడుతుందంటున్నారు.

దేశంలో 21 ప్రభుత్వరంగ బ్యాంకులుండగా, 11 బ్యాంకులలో పీసీఏ నిబంధనలు ప్రకారం ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. 1. మూలధన నిష్పత్తి (సీఏఆర్), 2. నిరర్ధక ఆస్తులు (ఎన్‌పీఏ), 3. ఆస్తులపై ఆదాయవ్యయాలు (ఆర్‌ఓఏ) ఈ మూడింటిలో దేనిలో విఫలమైనా ఆర్‌బీఐ ఆంక్షలు విధిస్తుంది. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని మూలధన నిష్పత్తి విషయంలో మాత్రమే ఆంక్షలు విధించాలంటున్నది.

అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల హెచ్చుతగ్గులు, డాలర్‌తో రూపాయి మారకం విలువ తీవ్రంగా పతనం కావడం, నిరర్ధక ఆస్తుల వలన బ్యాంకులు ఖాళీకావడం లాంటి ఆర్థిక కారణాలతో కేంద్రం తీవ్ర ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నది. ఆర్‌బీఐ నిధుల నుండి తీసి ఆ దివాళాతీసిన బ్యాంకులను, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లను గట్టెక్కించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఆర్‌బీఐ ఆ బ్యాంకులను, నాన్‌బ్యాంకింగ్ సంస్థలను చక్కదిద్దుకునేందుకు అల్టిమేటమ్ ఇవ్వడం కేంద్ర ప్రభుత్వానికి బొత్తిగా నచ్చడం లేదు.

ఇటీవల కొన్ని బ్యాంకుల దివాళ తర్వాత బ్యాంకుల రుణాల మీద ఆంక్షలు పెట్టింది. చిన్న మధ్య తరహా పరిశ్రమలు, సూక్ష్మ రుణ కంపెనీలకు నిధులు అందుబాటులోకి తేవాలన్న ప్రభుత్వ సూచనను ఆర్‌బీఐ అమలు చేయలేదు. దానితో విభేదాలు పెరిగాయి. ఆర్‌బీఐ లాంటి ద్రవ్యనియంత్రణ సంస్థలను స్వతంత్రత లేని విధంగా చేస్తే కాపిటల్ మార్కెట్‌లో విశ్వాసం దెబ్బతింటుందని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ విరాట్‌ఆచార్య పేర్కొన్నారు. ఆర్‌బీఐలో పనిచేస్తున్న వారి ఆలోచనగా కూడా ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా ఆర్థిక నిర్ణయాలు చేసి జనాకర్షక పథకాలు ప్రకటించి, వాటికి నిధులు లేక ఆర్‌బీఐ నిధులను ఖాళీ చేస్తుంది. ఖర్చులను అదుపులో పెట్టుకోలేక అన్ని ఆర్థిక వనరులను నిబంధనలకు విరుద్ధంగా వాడుకుంటూ ద్రవ్యలోటు, కరెంటు అకౌంట్‌లోటు పెరగడానికి కారణమవుతున్నది. దేశ, విదేశీ బడా సంస్థలు, సెజ్‌లు, పారిశ్రామిక కారిడార్లు కోసం ప్రతీ సంవత్సరం బడ్జెట్లో 6లక్షల కోట్ల రూ॥ వరకు రాయితీలు ఇస్తున్నది. వారి నుండి తక్కువ పన్నులు వసూలుచేస్తున్న ఫలితంగా ద్రవ్యలోటు ఏర్పడుతున్నది. అలాగే మన ఉత్పత్తులు పెరగక పోవడంతో ఎగుమతులు తగ్గిపోయాయి. వాణిజ్య సుంకాలు తక్కువ చేయడంతో దిగుమతులు పెరుగుతున్నాయి. వాణిజ్యంలో కరెంట్ అకౌంటు లోటు పెరుగుతున్నది.

ఆర్‌బీఐ డైరెక్టర్ల బోర్డ్ మీటింగు నవంబర్ 19న జరిగింది. మొత్తం 18 మంది డైరెక్టర్లు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లోటు పూడ్చడం, ఎన్నికల సం॥లో అదనంగా ఖర్చులు కోసం ఆర్‌బీఐ నుండి రెగ్యులర్ డివిడెండ్ కాక మరిన్ని నిధులు లాంటి సమస్యల పరిష్కారం కోసం చర్చించారు. 12 వివాదాస్పద అంశాలలో 4 కీలక విషయాలపై అంగీకారానికి రావడం జరిగింది. ఆర్‌బీఐ ఇకమీదట బోర్డు, పలుకమిటీలు చేసే సిఫార్సుల మేరకు నిర్ణయం తీసుకోవలసిన స్థితికి మారడంతో ప్రభుత్వం అనుకున్నది చేయగలుగుతుంది.

రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజల ఓట్లు సంపాదించేందుకు ప్రజాకర్షణ సంక్షేమ పథకాల కోసం అవసరమైన నిధులను ఆర్‌బీఐ నుండి ప్రభుత్వ ఖాతాలోకి తరలించాలని కేంద్రం ప్రయత్నిస్తుంది. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేయనిపాలకులు, దేశంలోని ఆర్థిక వ్యవస్థను నియంత్రించే ఆర్‌బీఐ దగ్గర కూడా నిధులు లేకుండా ఆర్థిక అస్థిరతకు పాల్పడుతున్నారు.

(మిగతా 14వ పేజీలో....)

# కేంద్రం చేతిలో రాజకీయ ప్రతీకార అస్త్రంగా సీబీఐ

## సీబీఐ సోదాలను, దర్యాప్తులను నిరాకరిస్తున్న రాష్ట్రాలు

దోపిడీ వ్యవస్థలోని దోపిడీ రాజకీయాలు వివిధ రకాల సంస్థల ద్వారా తమ రాజకీయ ఆధిపత్యాన్ని కొనసాగిస్తాయి. అవి చాలా నియమబద్ధం, రాజ్యాంగబద్ధం, పారదర్శకం అని నమ్మిస్తాయి. స్వతంత్రత, స్వయం ప్రతిపత్తి కల్పించినట్లు భ్రమింపజేస్తాయి. కాని వాస్తవంలో ఆ సంస్థలన్ని పాలకవర్గాల స్వప్రయోజనాలు నెరవేర్చే సాధనాలుగా, దానిలో నియమింపబడే అధికారులు ఈ రాజకీయ నాయకుల చేతిలో బలమైన అస్త్రాలుగా ఉపయోగపడిన సందర్భాలే చరిత్ర పొడవునా కనబడుతున్నాయి. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రతిపక్షాలను వేధించడానికి, స్వపక్షాన్ని రక్షించడానికి సీబీఐని పావుగా వాడుకున్నవారే!

సుప్రీంకోర్టు ఒక సందర్భంగా సీబీఐని 'పంజరంలో చిలక' అని అభివర్ణించింది. 'ఈ చిలక ఎప్పుడూ తన ప్రభువు మాటనే పలుకుతుంది'. అని కూడా అన్నది. దర్యాప్తులు దారి తప్పుతున్నాయి. ఆశ్రిత పక్షపాతం, అవినీతి సీబీఐలోకి వచ్చి కూర్చుంది. కీలక స్థానాల్లో కూర్చుని పాలకులకు అనుగుణంగా ప్రధాని మెచ్చిన కొందరు తీర్పులు చెబుతున్నారు. సీబీఐ ఒక్కటే కాకుండా ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంటు, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ లాంటి కేంద్ర ఉన్నత సంస్థల పని తీరు కూడా పాలకవర్గాల చేతిలో మంత్ర దండాల్లానే పని చేస్తున్నాయి.

గతంలో కేంద్రంలో పాలకులు చెప్పిన విధంగా పీవీ నరసింహారావు, జయలలిత, లాలూ ప్రసాద్‌యాదవ్, మాయావతి, ములాయంసింగ్ యాదవ్ వంటి నాయకుల కేసుల్లో విచారణ జరవకుండా లేదా నిర్దోషులుగా బయటపడేలా సీబీఐ సహకరించింది. 1986 బోఫోర్స్ కుంభకోణంలో అట్టావియోక్రోచిని, అతని బ్యాంకు అకౌంట్స్‌ను కూడా సీబీఐ కాపాడింది. కేంద్రంలో అధికార పార్టీ అండదండలుంటే చాలు పెద్ద పెద్ద కుంభకోణాలు కూడా నీరుగారిపోతాయి. ఎల్‌కే అద్వానీ, వీసీ శుక్లా, అర్జున్ సింగ్, మాధవరావు సింథియా, ఎన్‌డీ తివారీ, ఆర్‌కే ధావన్, మదన్‌లాల్ ఖురానా లాంటి హేమాహేమీలను కూడా సులభంగా కేసుల నుండి తప్పించింది సీబీఐ. బోపాల్‌గ్యాస్ ఘటనకు కారకుడు వారెన్ అండర్సన్‌ను సీబీఐ తప్పించడంలో కేంద్రం రాజకీయ ఒత్తిడే కారణం. తమిళనాడులో తాజాగా రాజకీయ సమీకరణల కోసం 2జీ స్పెక్ట్రమ్ కేసును సీబీఐ నీరుగార్చిన పనితీరును సుప్రీంకోర్టు మందలించింది. అదే కేంద్ర ప్రభుత్వం బీహార్‌లో ప్రతిపక్షాలను, నాయకులను బెదిరించడానికి వారిపై నున్న అవినీతి ఆరోపణలను వెలికితీసి, కక్షసాధింపు చర్యల్లో భాగంగా సీబీఐ విచారణలు చేపట్టింది. జైలుకు పంపడం, కోర్టులు చుట్టూ తిప్పడం చేస్తున్నది. తమకు అనుకూలంగా మారగానే జగన్ లాంటి వారిపై కేసులను పక్కన బెట్టడం, విచారణ జాప్యం చేయడం ఎత్తుగడలు అనుసరిస్తున్నది.

అవినీతి దర్యాప్తు సంస్థ ఇప్పుడు ఒకరిపై ఒకరు దర్యాప్తుల కోసం నివేదికలు తయారు చేస్తూ అంతర్గత కలహాలతో సతమతమవుతున్నది. సీబీఐలోని ఉన్నతాధికారులు ఇద్దరూ పరస్పర ఆరోపణలతో కోట్ల రూపాయల లంచాలు తిన్నట్లుగా కేసులు నమోదు చేసుకున్నారు. సీబీఐ ప్రతిష్ట దెబ్బతిని ఆ ప్రభావం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విచారణ జరుగుతున్న పలుకేసులపై ప్రభావం చూపుతుంది.

1963లో సీబీఐ దేశ అత్యున్నత అగ్రగామి నేర విచారణ సంస్థగా వెలుగులోకి వచ్చింది. అప్పటి నుండి అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థగా కొనసాగుతుంది. సీబీఐ పనితీరులో రాజ్యాంగేతర శక్తుల జోక్యాన్ని డైరెక్టర్ అలోక్ వర్మ తీవ్రంగా వ్యతిరేకించాడు. దీనితో ప్రధానితో పాటు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పెద్దలు వర్మపై కక్ష పెంచుకున్నారు. ప్రతిపక్ష పార్టీల సీఎమ్‌లపై దాడులు నిర్వహించి అరెస్టు చేయాలని ఆదేశించినపుడు అలోక్‌వర్మ విభేదించాడు. ఆ పనిని రాకేష్ అస్తానా చేసి కేంద్ర ప్రభుత్వానికి అంటే మోదీ కోటరీకి అత్యంత నమ్మ దగిన వ్యక్తిగా దగ్గరైనాడు. ప్రభుత్వం మాటవినకపోతే వారిని తాము నిర్ధాక్షిణ్యంగా తొలగిస్తామనే సందేశం ఇవ్వడానికే వర్మను తొలగించారు.

రాకేష్ అస్తానాను ప్రత్యేక డైరెక్టర్‌గా నియమించడంపై వర్మ తీవ్ర అభ్యంతరం చెప్పాడు. స్టెర్లింగ్ బయోటెక్ కేసుతోపాటు అరడజను అవినీతికేసుల్లో అస్తానా పాత్రను సీబీఐ గుర్తించింది. రాజకీయ నాయకుల అండ ఉన్న అస్తానా ముఖ్యమైన కేసుల్లో ముఖ్యంగా అగస్టావెస్ట్ లాండ్ హెలికాప్టర్ కుంభకోణం, విజయ మాల్యా రుణ ఎగవేత, ఐఎన్ఎక్స్ మీడియా, ఎయిర్ సెల్ మాక్సిన్ మొదలైన ప్రత్యేక దర్యాప్తు బృందాలకు నాయకత్వం వహిస్తున్నాడు. ప్రభుత్వ పెద్దల పట్ల ఒక విధంగాను ప్రతిపక్షాల పట్ల ప్రతికూలంగాను దర్యాప్తు జరుపుతున్నాడన్న ఆరోపణలు నిజమవుతున్నాయి. అస్తానాతో పాటు రా (ఆర్ఏడబ్ల్యూ) అధికారి ఒకరు కూడా లంచం తీసుకున్నట్లు ఎఫ్ఐఆర్ నమోదయ్యింది.

అస్తానా సీబీఐకి అనర్హుడని, అతన్ని సస్పెన్షన్‌లో ఉంచాలని వర్మ సిఫార్స్ చేసినా పీఎమ్ఓలో దానిని మోదీ తొక్కిపెట్టారు. హవాలా నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్న మొయిన్ ఖురేషి అనే అంతర్జాతీయ మాంసం వ్యాపారిపై అనేక కేసులున్నాయి. ఈ కేసు నిందితుల్లో ఒక వ్యాపారి సతీష్‌సానా మధ్యవర్తి ద్వారా 2 కోట్లు రూ॥ చెల్లించి నట్లు మెజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చాడు. అలోక్ వర్మ డబ్బులు తీసుకున్నాడని తెలివిగా అస్తానా ఆరోపిస్తున్నాడు. ఇది కట్టు కథ అని, ఆరోపణ అని సీబీఐ

(మిగతా 23వ పేజీలో....)

# నయీ పేశ్వాయి-నహీ చేలేగా! నహీ చలేగా!!
# భీమాకోరేగాం పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం!
# బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం!!!

భీమాకోరేగాం అనే పదం 2018కి ముందు ఏ కొద్దిమందికి తెలుసునేమో కాని, ఆ తర్వాత అది దేశానికి, ప్రపంచానికి ఒక సర్వనామంగా మారింది. నేడు దళితుల పోరాట ప్రవంతికి చర్విత చరణమైన ఉదాహరణ (ట్రాగ్)గా నిలిచింది. ఇది పుణేకు 30 కి.మీ. దూరంలో ఉంది. చరిత్రలోకి వెళ్లి చూస్తే రెండు వందల సంవత్సరాల క్రితం ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాలకు, బ్రాహ్మణీయ పేశ్వాల సైన్యానికి మధ్య చివరి యుద్ధం జరిగింది. దీన్ని చరిత్రలో మూడో మరాఠ యుద్ధమని అంటారు. రెండవ బాజీరావు పేశ్వా సైన్యాలు అధిక సంఖ్యలో ఉండగా, కేవలం 500 మంది ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాలు భీమాకోరేగాం దగ్గర ఢీకొని, ధీరోదాత్తంగా పోరాడి బాజీరావు సేనలను ఓడించాయి. అప్పుడు కంపెనీ సైన్యంలో ఉన్న మహరులు ఈ పోరాటంలో ముందుండి పోరాడారు. వంద సంవత్సరాల తర్వాత 1927లో అంబేద్కర్ ఆ స్థలాన్ని సందర్శించి మొదటి సంస్మరణ మీటింగ్‌లో పాల్గొని భీమాకోరేగాంలో పోరాడిన దళితుల శౌర్యాన్ని ఎత్తిపట్టాడు. ఫ్యూడల్-బ్రాహ్మణ సమాజంలో దళితుల పై జరిగిన అణిచివేతకు వ్యతిరేకంగా విజృంభించిన దళితుల పోరాటం అని కీర్తిస్తూ, ఆయన ఆ పోరాటాన్ని దళితుల తిరుగుబాటుకు సంకేతంగా మలిచాడు. ఆ పోరాటంలో చనిపోయిన దళిత సైనికుల జ్ఞాపకార్థం ఒక స్మారకాన్ని నిర్మించారు. అప్పటి నుండి ఆ చరిత్రతో పాటు భీమాకోరేగాం దళిత పోరాట కోణాన్ని ప్రదర్శిస్తున్నది. ప్రతి సంవత్సరం జనవరి 1న ఈ సంస్మరణ సభలో లక్షలాది మంది ప్రజలు పాల్గొంటారు.

2018 డిసెంబర్ చివరి వారంలో భీమాకోరేగాం సంస్మరణ సభలో పాల్గొనడానికి నాసిక్, ఏలా నుండి ప్రజలు కాలి నడకన బయలుదేరి డిసెంబర్ 31న పూణేలోని శనివార వాడ చేరుకున్నారు. ఆ రోజు అక్కడ 'యల్గార్ పరిషత్' నేతృత్వంలో 35 వేల మందితో సభ జరుపుకున్నారు. జనవరి 1న 'నయీ పేశ్వాయి, నహీ చేలేగా, నినాదంతో దళితులు లక్షల సంఖ్యలో భీమాకోరేగాంలో సమావేశమయ్యారు. ఈ దళితుల చైతన్యాన్ని బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు శక్తులు సహించ లేకపోయాయి. అది కేంద్రంలోని 'హిందుత్వవాదులు' 'కొత్త పేశ్వాలు' మోదీ-షా-భాగవత్‌ల ముఠాకు, మహారాష్ట్రలోని బీ.జే.పీ.- శివసేనల కూటమికి ఒక బహిరంగ సవాలైంది. 200 యేండ్ల భీమా కోరేగాం యుద్ధ వేడుకలను 'యల్గార్ పరిషత్' జరుప తలపెట్టింది. మూడువందలకు పైగా దళిత సంఘాల ఐక్యవేదికగా యల్గార్ పరిషత్ ఏర్పడింది. రాజకీయంగా చైతన్యవంతులైన దళితుల, ప్రజాస్వామికవాదుల చొరవ కాషాయ ఉగ్రవాదులకు, శంభాజీ భిడే, మిలింద్ ఎక్బోటేల నాయకత్వంలోని సంఘ పరివార్ శక్తులు సహించలేకపోయాయి. ఈ సంస్మరణ సభను విచ్ఛిన్నం చేయడానికి ఆర్ఎస్ఎస్ వివాదాన్ని రెచ్చగొట్టింది. చరిత్రను వక్రీకరిస్తూ ఈ సభను మహరులు జరపాలా? మరాఠాలు జరపాలా అనే వివాదాన్ని లేపి ఆ రోజు బంద్ పిలుపు ఇచ్చాయి. హిందూ ఫాసిస్టులు భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో ఒక కుట్రకు పాల్పడి ఏకపక్షదాడులకు దిగారు. ఈ ఫాసిస్టు శక్తులు కర్రలు-గుతుపలు, కత్తులు, మండే స్వభావం కలిగిన పదార్థాలతో సాయుధులైన దుండగులు వేడుకల కోసం కోరేగాం వస్తున్న దళితులపై అనేక చోట్ల ఎంతో సమన్వయంతో పాశవిక దాడులు జరిపాయి. ఆ రోజు జరిగిన అల్లర్లలో దళితులపై అనేక దాడులతో పాటు, వారి దుకాణాలు కాల్చివేశారు. ఆ రోజు జరిగిన అల్లర్లలో ఒక మరాఠా యువకుడు చనిపోయాడు.

ఆ దాడికి కొద్ది రోజుల ముందు ఈ శక్తులు దళితులను, మేధావులను వారి ప్రజా సంఘాల నాయకులను బెదిరించడానికి భీమా కోరేగాం సమీపంలో ఒక చారిత్రక దళిత సమాధిని కూల్చారు. అయినప్పటికీ, దళితులు, ప్రజాస్వామికవాదులు వారి బెదిరింపులకు లొంగలేదు. గత జనవరిలో జరిగిన ఆ దాడులు వారిని మరింత శక్తివంతం చేసి ఐక్యం చేశాయి. ఆ దాడులకు కారకులైన హిందుత్వ గూండాలను శిక్షించాలని వారు జనవరి 3న ఒక రోజు మహారాష్ట్ర బంద్ పాటింపచేసి, అనేక రూపాలలో పోరాటాన్ని కొనసాగించారు. ఈ బంద్ సందర్భంగా ముంబాయి, పూణేల్లో ప్రదర్శనకారుల పై పోలీసులు దాడిచేసి 300 మంది దళితులను అరెస్టు చేసారు. ఇప్పటికీ చాలా మంది జైళ్లలోనే మగ్గుతున్నారు.

నేరస్తులను కాపాడడానికి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ దళితులు, ప్రజాస్వామికవాదులు సమైక్యంగా పోరాడడం ద్వారా కొద్ది రోజుల తర్వాత మిలింద్ ఎక్బోటేను పోలీసులు అనివార్యంగా అరెస్టు చేసి వెంటనే వదిలారు. నిజానికి అతడిని శిక్షించాల్సింది పోయి, హిందుత్వ శక్తులతో ప్రభావితమై కోర్టు వెంటనే ఆయనను పూచీకత్తుపై విడిచిపెట్టింది. ఆ దాడులకు మరో దుష్ట నాయకుడైన శంభాజీ భిడేను ఇప్పటి వరకు కనీసం అరెస్టయినా చేయలేదు. ఇతను స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఆర్ఎస్ఎస్ పుర్వాశ్రమంలో గురుతుల్యుడు. భీమా కోరేగాం హింసకు బాధ్యులైన అసలైన నేరగాళ్ల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రభుత్వం, పోలీసులు, కాషాయ ముఠా భీమా కోరేగాం వెనుక 'యల్గార్ పరిషత్', 'పట్టణ నక్సలైట్ల' హస్తం ఉందనే

ఆరోపణలను వెంటనే వ్యాపింపచేశారు. అధికారంలోనున్న హిందూ ఫాసిస్టులు పోలీసులను రంగంలోకి దింపి మొదట ఐదుగురు సామాజిక కార్యకర్తలు సుధీర్ ధవ్లే, సోమాసేన్, రోనావిల్సన్, సురేంద్ర గాడ్లింగ్, మహేష్ రావత్‌లనూ, ఆ తర్వాత మరో ఐదుగురిని వరవరరావు, సుధా భరద్వాజ్, గౌతం నవలఖా, అరుణ్ ఫరేరా, వర్నన్ గొంజాల్వేజ్‌లను తప్పుడు ఆరోపణలపై ముద్దాయిలను చేసి అరెస్టు చేసి జైలు పాలు చేశారు. వీరందరినీ ప్రభుత్వం, కార్పొరేట్ మీడియా 'పట్టణ నక్సలైట్ల' రూపంలో ముందుకు తెచ్చింది. భీమా కోరేగాం విషయంలో ఈ సామాజిక కార్యకర్తలకు సంబంధం ఉందన్న ఏ గట్టి ఆధారాలు లేకపోవడంతో, మావోయిస్టులు మోదీని హత్య చేస్తారంటూ పోలీసులు కథనాలను సృష్టించి వారిపై బూటకపు ఆరోపణలు చేశారు. కానీ, ఈ బూటకపు ఆరోపణలతో వారు ప్రజలను మూర్ఖులను చేయలేరు. ఇంతేకాకుండా, వరవరరావు పైన చట్ట వ్యతిరేకంగా ఆయుధాలు సేకరించడం, సూర్జాఘఢ్ దాడులను ఆరోపించారు. రోమిలా థాపర్‌తో కలిసి ఐదుగురు ప్రముఖ బుద్ధిజీవులు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేయడంతో పాటు వీరి అరెస్టులను దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యతిరేకించడంతో పోలీసులు వీరిని జైలుకు పంపకుండా కొద్ది రోజులు గృహ నిర్బంధంలో పెట్టక తప్పలేదు. ఇటీవలే, వీరిలో నుండి నలుగురిని అరెస్టు చేసి జైలుకు పంపారు. వీరందరి అరెస్టులకు నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అనేక మంది మేధావులు, ప్రజాస్వామికవాదులు, ఐఏఎస్ అధికారులు, జడ్జీలు తమ లేఖల ద్వారా నిరసనలు తెలియజేయగా, గిరీష్ కర్నాండ్, అరుంధతీరాయ్ లాంటి వాళ్ళు 'నేనూ పట్టణ మావోయిస్టునే' (మీ టూ అర్బన్ మావోయిస్టు) అంటూ అంతా ముందుకొచ్చారు.

దళితులు, ఆదివాసులు, మహిళలు, మత మైనార్టీలు, పీడిత జాతులూ దేశంలో ఇతర శ్రమ జీవుల పక్షాన గళం విప్పే ప్రజాస్వామిక వాదులు, విప్లవకారులు, సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, మేధావులు, పాత్రికేయులు తదితరులపై జరుగుతున్న దాడులేవీ భిన్నమైనవి కావు. మోదీ ముందుకు తెచ్చిన హిందుత్వ శక్తుల సంపూర్ణ ప్రతీఘాతుక పథకం 'వినూతన భారతం' (న్యూ ఇండియా) సాకారం చేయడానికి దేశంలోని సమస్త విప్లవకారులపై, ప్రజాస్వామిక, ప్రగతిశీల, లౌకిక శక్తులపై, దేశభక్తులపై బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు చేస్తున్న దాడులలో ఇవి భాగమే. దేశాన్ని మెట్టు-మెట్టుగా 'హైందవీకరించడానికి' హిందుత్వ శక్తులు పడుతున్న పాట్లకనుగుణంగానే ఇవి సాగాయి. ఇవన్నీ 2019లో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో, పడిపోతున్న మోదీ ప్రభుత్వ ప్రజాకర్షణను నిలబెట్టుకోవడానికి వారు పడుతున్న పాట్లలో భాగమే. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కానీ, రాష్ట్రాలలో బీ.జే.పీ. ప్రభుత్వాలు కానీ అవన్నీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలేవి గత నాల్గున్నర సంవత్సరాల తమ పాలనలో నేరవేర్చకపోవడాన్ని నిరూపిస్తున్నాయి. అంతే కాదు, నోట్లరద్దు, జీ.ఎస్.టీ., పంజాబ్ జాతీయ బ్యాంకు (పీ.ఎన్.బీ.)దివాళా, ప్రజల డబ్బును దిగమింగడానికి వారు చేపట్టిన చర్యలన్నీ ప్రజా సమస్యలను మరింత తీవ్రతరం చేశాయి. ఆ చర్యలన్నీ మోదీ ప్రభుత్వ జనాకర్షణను మరింత దిగజార్చాయి. అందుకనీ, హిందుత్వ ముఠాలు మోదీని మావోయిస్టులు హత్యచేస్తారనీ, అయోధ్యలో రాంమందిర్ నిర్మాణమంటూ, ముమ్మారు తలాక్‌పై ఆర్డినెన్స్ తేవడం, అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనకబడిన వారికి పదిశాతం రిజర్వేషన్ చట్టం రూపొందించడం లాంటి సంచలనాత్మక విషయాలను ముందుకు నెడుతుంది. వీటితో పాటు మావోయిస్టులు, ముస్లింలు దేశ అంతర్గత శతృవులనీ, పాకిస్తాన్‌ను బాహ్య శతృవు రూపంలో చిత్రిస్తోంది. మావోయిస్టు ఉద్యమాన్ని, జాతుల విముక్తి ఉద్యమాలను, విస్థాపన వ్యతిరేక ఉద్యమాలను, కార్మిక, కర్షక, విద్యార్థుల ఇతర సామాజిక సెక్షన్‌ల ఉద్యమాలు సహ సమస్త ప్రజా ఉద్యమాలపై రాజ్యం తన బలాన్ని ప్రయోగిస్తూ క్రూరమైన అణచివేత చర్యలను కొనసాగిస్తోంది.

2022 నాటికి 'వినూతన భారతం' నిర్మాణ లక్ష్యంతో మావోయిస్టు ఉద్యమాన్ని కూకటి వేళ్లతో పెకళించడానికి మోదీ-షా-భాగవత్‌ల ముఠా ప్రతీఘాతుక 'సమాధాన్' వ్యూహాత్మక పథకాన్ని కొనసాగిస్తున్నారు. గౌరీలంకేశ్, ఎమ్.ఎమ్.కల్బుర్గీ, గోవింద్ పన్సారే, నరేంద్ర దాభోల్కర్‌ల హత్య కూడా హిందుత్వ శక్తుల 'వినూతన భారతం' పథకంలో భాగమే. అది సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, భూస్వామ్య వర్గాల ప్రయోజనాల కోసమే, హిందుత్వ ఫాసిస్టుల భారతం తప్ప మరేమీ కాదు. వారు శ్రమజీవుల, పీడిత వర్గాల, సామాజిక సెక్షన్‌లకు ఎలాంటి హక్కులు లేని, వారి ధిక్కార స్వరాలను అణచివేసి దేశ, ప్రపంచ ప్రతీఘాతుక శక్తుల ముందు వారిని బానిసలుగా పడివుండడానికి అనివార్యం చేసే భారతాన్నే నిర్మించ తలపెట్టారు. దేశ, ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రపంచ పెట్టుబడిదారులను వారి వర్తమాన సంక్షోభం నుండి బయటికి తేవడానికి సేవలందించడం కూడా వారి మరో తలంపు. మోదీ ముఠా తలపెట్టిన 'వినూతన భారతం' నిర్మాణాన్ని వారు ఎంతటి ఫాసిస్టు నిర్బంధకాండకు పాల్పడినప్పటికీ ప్రజలు అనుమతించరనడాన్నే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రతరమవుతున్న మిలిటెంట్ ప్రజా పోరాటాలు సూచిస్తున్నాయి.

చరిత్ర నీటి ప్రవాహంలా నిరంతరం సాగుతూనే ఉంటుంది. చరిత్రకు చోదక శక్తులుగా శ్రమజీవులు మాత్రమే ఉంటారు. అణచబడుతున్న ప్రజలు, జాతులు, ఆదివాసులు, పీడితజాతులు ఈ ప్రవాహంలో అంతర్వాహినులుగా ఉంటారు. అయితే లిఖిత చరిత్రలో వీరికి స్థానం లేదు. పీడిత ప్రజలే తమ చరిత్రను పునర్‌నిర్మించుకోవలసి ఉంటుంది. వర్తమాన భారతంలో భీమా కోరేగాం దళితుల పోరాటంలో ఉజ్వలమైన ఘట్టం. చరిత్రలో మహరాష్ట్రతో సహ దేశంలో దళితులు అనేక ఆందోళనలు చేసారు. నేడు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు

(....7వ పేజీ తరువాయి)

తప్ప వాస్తవంలో వారి రాజకీయం, తాత్విక అవగాహనలో మార్పులేదు. రామమందిరం సమస్యను, కాశ్మీర్‌లో ఏకపక్షంగా తెచ్చిన రాష్ట్రపతి పాలనను, పాకిస్థాన్ విదేశీ చొరబాటు సమస్యను ఓటు బ్యాంకు అస్త్రాలుగా పదునుపెడుతూనే హిందుత్వాన్ని, దేశభక్తిని, దళిత, మైనార్టీల పట్ల వ్యతిరేకతను రెచ్చగొడుతూనే ఉన్నారు. కాబట్టి బీజేపీ చేస్తున్న దానికి, చెబుతున్నదానికి మధ్య వ్యత్యాసాన్ని లోతుగా అర్థం చేసుకోవలసి ఉంది.

మరో పక్కన కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు (టీఆర్ఎస్, వైఎస్ఆర్‌సీపీ మినహా) సుమారు 22 పార్టీలు కలకత్తాలో బ్రిగేడ్ గ్రౌండ్స్‌లో లక్షలాది ప్రజల సమక్షంలో బీజేపీ వ్యతిరేక ఐక్య కూటమిగా ఏర్పడ్డారు. సెమీ ఫైనల్స్ నుండి ఫైనల్స్‌కు జరుగుతున్న ప్రయాణంలో రెండు పక్షాలు పీడిత ప్రజలను మోసగించి, ప్రజల మౌలిక సమస్యల నుండి పక్కదారి పట్టించి ఓటు బ్యాంకు రాజకీయాలతో తిరిగి అధికారంలోకి రావడానికి పలువిధాల పయత్నిస్తున్నారు.

ప్రపంచంలోనే భారతదేశం 'అతిపెద్ద ప్రజాస్వామిక' దేశం. 1947 ఆగస్టు 15న భారతదేశానికి 'స్వాతంత్రం' ప్రకటించబడింది. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. వర్గ, కుల, మత, స్త్రీ, పురుష, ప్రాంత పరిమితి లేని సార్వత్రిక వయోజన ఓటుహక్కు ప్రాతిపదికగా 1951 అక్టోబర్ నుండి గత 68 సం॥రాలుగా లోక్ సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అయినప్పటికీ పార్లమెంటరీ ఎన్నికలు ప్రజాస్వామికంగా నిర్వహించ బడుతున్నాయన్న విశ్వసనీయతను పొందలేదు. ఎన్నికల నిర్వహణలో ఎన్నో అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. నిబంధనలను అమలు చేయటంలో అటు కమీషన్ (సీఈసీ) గానీ, ఇటు రాజకీయ పార్టీలు గాని బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదు. ప్రజా ప్రాతినిధ్య చట్టం నిర్దేశించిన విధివిధానాలలో ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలుకావడం లేదు. ఇక నిష్పక్ష పాతంగా, ఇష్ట పూర్వకంగా, స్వేచ్ఛగా, సమాచార సహితంగా తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కు, అధికారం, అవకాశం ఎక్కడ ఉంటుంది. అందుకే ఈ ఎన్నికలు నిజమైన ప్రజాభిప్రాయ ఎన్నికలు  కావు. ఎన్నికల నిర్వహణలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు చేసే వాగ్దానాలు, ఇచ్చే హామీలు ప్రజల్ని లోబర్చుకోవడానికి పెద్దఎత్తున డబ్బు, మద్యం వినియోగించడం, కుల, మత, ప్రాంత విద్వేషాలను రెచ్చగొట్టడం చేస్తున్నారు. బెదిరించడం, రిగ్గింగ్, బూత్ క్యాప్చరింగ్, బూత్ మేనేజ్‌మెంట్ వంటి ఎన్నో అప్రజాస్వామిక, చట్టవ్యతిరేక విధానాలను అధికార, ప్రతిపక్ష పార్టీలు కొనసాగిస్తున్నాయి. అధికారాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజల ధనాన్ని విచ్చల విడిగా వినియోగిస్తూ, ఎన్నికల్లో గెలవడమే ప్రధానంగా భావించి ప్రత్యర్థులను భయపెట్టడానికి, ప్రజలను మభ్యపెట్టడానికి ప్రత్నిస్తున్నారు. 'ప్రజల నుండి, ప్రజల చేత, ప్రజల కొరకు' జరుగుతున్న ఎన్నికలు కావు. అందుకే నిజమైన ప్రజా ప్రతినిధులు ఎన్నిక కావడం జరగదు. గత 68 సం॥రాలుగా దోపిడీ పాలకవర్గాల ముఠాలే ఒకరి తరువాత ఒకరు పాలిస్తున్నారు.

అందుకే 1967 నక్సల్‌బరీ పోరాటం తరువాత 1969లో ఏర్పడిన సీపీఐ (ఎంఎల్) చారుమజుందార్ నాయకత్వంలో ఈ బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చింది. గత ఐదు దశాబ్దాలుగా మా పార్టీ పార్లమెంటరీ వ్యవస్థను దోపిడీ వ్యవస్థలో అంతర్భాగమని, ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించలేదని, నూతన ప్రజాస్వామిక విప్లవమే ప్రజల మౌలిక సమస్యలకు పరిష్కార మార్గమని చెబుతుంది. ఐదు రాష్ట్రాలలో ముఖ్యంగా ఉద్యమ ప్రాంతాలలో విప్లవ పార్టీ నాయకత్వంలో ప్రజలు చైతన్యవంతంగా ఎన్నికలను క్రియాశీలంగా బహిష్కరించారు. ✦

---

శక్తులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా దళితులు జరిపే ఆందోళనలు ముందుపీఠిన ఉంటున్నాయి. భీమాకోరేగాం ఆందోళన దళితులకే పరిమితం కాకుండా ఈ సంవత్సరంలోగా అన్ని వర్గాల ప్రజల మద్దతుతో పాటు ప్రజాస్వామిక వాదులు, మేధావులు లాంటి పెటీబూర్జువా వర్గంను కూడ కలుపుకొని ముందుకు సాగుతున్నది. రాబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని సంపాదించుకోవాలని చూసే ఆర్ఎస్ఎస్- మోదీ భాజపాలకు భీమాకోరేగాం సవాలుగా మారుతున్నది. కాబట్టి పాలకవర్గాలు ఈ పోరాటం పై ఉక్కుపాదం మోపుతున్నాయి. అనేక మంది ప్రజాస్వామికవాదులను, మేధావులను, కవులను కూడ అరెస్టులు చేస్తున్నది. నేడు భాజాపా కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటమే భీమాకోరేగాం పోరాటాన్ని ఎత్తి పట్టడం అవుతుంది. ఫ్యూడలిజానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రథమ భారతస్వాతంత్ర్యం నుండి జరుగుతున్న పోరాటం దేశంలో ప్రజాస్వామిక విప్లవం పూర్తి కావడం ద్వారానే విజయవంతం అవుతుంది. భీమాకోరేగాం ఆందోళన, ఆ పేరు మీద అక్రమ అరెస్టులు చేసి జైళ్లలో నిర్బంధించబడిన ప్రజాస్వామిక వాదులు తరుపున  నేడు దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున జరుపుతున్న నిరసనలు ప్రజాస్వామిక విప్లవంలో భాగమే. విప్లవ, ప్రజాస్వామ్య, ప్రగతిశీల, లౌకికవాదులు, దేశభక్తులు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, ముస్లింలు, పీడిత ప్రజలు అందరూ కలిసి భీమాకోరేగాం ఆందోళనపై భారతీయజనతా పార్టీ జరుపుతున్న దమనకాండను, మేధావులు, ప్రజాస్వామికవాదుల అక్రమ అరెస్టులను ఖండించాలి. ✦

# ప్రజాస్వామిక రాజకీయాల పట్ల విశ్వాసం ప్రకటిస్తున్న మేధావుల నిర్బంధం దేశాన్ని ఫాసిజంలోకి తీసుకువెడుతున్న పాలకులు

ఎవ్వరైనా, ఏ రాజకీయ విశ్వాసాలనైనా కలిగి ఉండడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు కూడా నిర్ధారించింది. ప్రజా పక్షం వహించిన ప్రజాస్వామిక మేధావులను అర్బన్ మావోయిస్టులని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించిన తర్వాత మహారాష్ట్ర పోలీసులు ఒక పథకం ప్రకారం ఎంపిక చేసుకున్న వ్యక్తులను అరెస్టు చేయడానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో ఒకేసారి దాడి చేసారు.

బీజేపీ అధికారంలోకి వచ్చాక వందల సంఖ్యలో పట్టపగలు హత్యలు జరిగాయి. హంతకులకు సన్మానాలు చేస్తున్నారు. రివార్డులు ఇస్తున్నారు. భారతదేశంలో మహిళలు, ఆదివాసులు, దళితులు, ముస్లీంలు ఎవరికీ రక్షణ లేదు. వారికోసం ఉద్యమ పథాన నిలిచిన రచయితలు, మేధావులు హత్యలకు గురవుతున్నారు. అరెస్టులు చేయబడుతున్నారు. పన్సారే, దభోల్కర్, కల్బుర్గీ, గౌరీ లంకేశ్ లాంటివారు హత్యలకు గురయితే ఉమర్‌ఖలీద్ లాంటి యువ స్కాలర్‌లపై హత్యా ప్రయత్నాలు చేస్తున్నారు. గోరక్షణ పేరుతో గ్రామాల్లో ముస్లీములను, దళితులను మూకదాడుల్లో కొట్టి చంపుతున్నారు. ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వారిపై తప్పుడు కేసులుపెట్టి, అబద్ధపు సాక్ష్యాలతో జీవిత ఖైదు శిక్షలు విధిస్తున్నారు. 90 శాతం వైకల్యంతో ఉన్న సాయి హక్కులకు తీవ్రంగా భంగం కలుగుతోంది. తరచుగా స్పృహ కోల్పోతున్న సాయిబాబది అక్షరాలా ఇప్పుడు చావు బతుకుల సమస్య. తీవ్రమైన నొప్పిని అనుభవిస్తూ జీవిత చరమాంకంలో గడుపుతున్నారు. 2018 జూన్‌లో భీమాకోరేగావ్ కేసులో సోమాసేన్, సురేంద్ర గాడ్లింగ్, రోనా విల్సన్, సుధీర్ ధావ్లే, మహేష్ రావత్‌లను; ఆగస్టు 28న వరవరరావు, గౌతమ్ నవలఖా, సుధా భరద్వాజ్, వెర్నన్ గుంజాల్వేజ్, అరుణ్ ఫెరేరా లను మోడీ హత్యకు కుట్ర చేశారనే నేరారోపణతో అరెస్టు చేసారు. ప్రొఫెసర్ టేల్‌టుంబ్డేను ముంబాయి విమానాశ్రయం దగ్గర ఎన్ఐఏ పోలీసులు 2019 ప్రారంభంలో అరెస్టు చేసారు. ఉన్నత న్యాయస్థానం నుండి ఆయన అరెస్టుకు అనుమతి లేదన్న విషయం తెలిసిన సివిల్ కోర్టు బెయిల్‌పై విడుదల చేసింది. ఇప్పుడు కొత్తగా "అర్బన్ నక్సల్స్" అనే మాట వెలుగుచూస్తుంది. అబద్ధపు లేఖలను సృష్టించి పథకం ప్రకారం పోలీసులు దాడులు చేస్తున్నారు. ఈ క్రమం ఇలా అంతం లేకుండా కొనసాగుతూనే ఉంది. దేశంలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన వారిని, విప్లవ ప్రజాస్వామిక ఉద్యమాలను సమర్ధించిన పట్టణ విద్యార్థులు, యువజనులు, మహిళలు, శ్రామిక ప్రజలు, మేధావులు అందరినీ అర్బన్ నక్సల్స్‌గానే దోపిడీ పాలకవర్గాలు ముద్రవేస్తున్నాయి.

భీమాకోరేగావ్ 200వ విజయోత్సావాన్ని జనవరి 1, 2018 నాడు 3 లక్షల మంది దళితులు ఎల్గార్ పరిషత్ ఆధ్వర్యంలో జపాలనుకున్నారు. దీని నిర్వాహకులు రిటైర్డ్ న్యాయమూర్తులు పి.బి. సావంత్, కోల్సేపాటిల్ దానిని జరగనివ్వలేదు. హిందుత్వ శక్తులు మిలింద ఎగ్బోటే, శంభాజీ భీడేల నాయకత్వంలో ఆ రోజు హింసకు పాల్పడ్డారు. వారిపై కేసులు నమోదు చేయబడినా కావాలనే అరెస్టు చేయలేదు. కానీ ఆ ఘటనలతో సంబంధం లేని అనేక మందిపై ఒక పథకం ప్రకారం మోడీ పై హత్యకు కుట్ర చేశారని, మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని, వీరంతా అర్బన్ నక్సలైట్స్ అని ఉపా చట్టం కింద, తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద కేసులు నమోదుచేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో దాడులు చేసి నిర్బంధిస్తున్నాయి.

దేశంలో ఈ రకమైన రాజ్యహింసకు, పాశవిక దాడులకు అసలు కారణాలు చాలా బలమైనవి. నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. మేధావి వర్గాన్ని భయపెట్టి లొంగదీసుకునే కుట్రలో భాగంగానే దీనిని అర్థం చేసుకోవాలి. ప్రజలను విభజించి పాలించటం నేర్చుకున్న పాలకులు ఇప్పుడు ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నంలో భాగంగా ఈ రకమైన చర్యలకు పాల్పడుతున్నారు. నోట్ల రద్దు, జీఎస్‌టీ లాంటి ప్రజావ్యతిరేక విధానాలు తెచ్చిన దుష్ఫలితాలు క్రమంగా అన్ని సెక్షన్ల ప్రజల నిరసనకు దారితీసాయి. విస్థాపన సమస్య ప్రజల పోరాట ఎజెండాగా మొదటి స్థానంలో కొనసాగుతుంది. అధిక ధరలు, నిరుద్యోగంలతో పాటు ప్రజల మౌలిక సమస్యలు ఈ దోపిడీ పాలకవర్గాలు పరిష్కరించవని తేలిపోయింది. ఎన్నికల్లో మరోసారి గెలవటానికి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర తప్ప ఈ అరెస్టుకు వేరే కారణాలు కనబడటంలేదు. ఇది ప్రశ్నించే గొంతుకలను నొక్కివేసే ఎత్తుగడ.

నరేంద్ర మోదీ హత్యకు కుట్ర పేరుతో అరెస్టు చేయబడ్డ వారందరూ పీడిత ప్రజల కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం చట్టబద్ధంగా ఉద్యమాలు చేస్తున్న కార్యకర్తలే. మావోయిస్టుల పాత్ర, వారితో సంబంధాలు అన్నీ కట్టు కథలే. వాళ్ల నోళ్లు మూయించటానికి ఇతరులను భయపెట్టడానికి రాజ్యం నగ్నంగా చేస్తున్న దాడులివి. సుదీర్ఘకాలం జైళ్లలో బంధించడానికి, పీడిత ప్రజల నుండి దూరం చేయడానికి వేసిన పథకమే ఇది. ఇలా చేస్తే మోదీ ప్రభుత్వం తన వైఫల్యాల నుండి బయట పడలేదు సరికదా, అన్ని రకాల ఉద్యమ శక్తుల్ని తనకు వ్యతిరేకంగా కూడగట్టుకుంటుంది. తన గోతిని తనే తవ్వుకొంటుంది. ఈ అరెస్టులను నిరసిస్తూ హక్కుల కార్యకర్తల విడుదలను డిమాండ్ చేస్తూ దేశంలోనూ, విదేశాలలోనూ మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కదిలారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సుప్రీంకోర్టు ఈ రకమైన అరెస్టులను నిరసిస్తూ ఉత్తర్వులనిచ్చింది.

భిన్నాభిప్రాయాలను బంధిస్తే విస్ఫోటిస్తాయని కూడా కోర్టు హెచ్చరించింది. ఈ ప్రతిస్పందనకు భయపడిన ప్రభుత్వం గందరగోళంలో పడింది.

ఆగస్టు 28న దేశంలో ప్రముఖులైన న్యాయవాదులను, జర్నలిస్టులను, పౌరహక్కుల కార్యకర్తలను అరెస్టు చేయడంపై సుప్రీంకోర్టును రొమిలాథాపర్, దేవకీజైన్, ప్రభాత్ పట్నాయక్, సతీష్ దేశ్ పాండే, మాజా దారూవాలా ఒక పిటీషన్ ద్వారా సంప్రదించారు. జూన్‌లో జరిగిన అరెస్టుల లాంటివే అని వారు భావించారు. సుప్రీంకోర్టు తీర్పులో సామాజిక కార్యకర్తలకు మరో 4 వారాల ఊరట కలిగింది. ఆమేరకైనా కోర్టు వారి స్వేచ్ఛా, గౌరవాలకు భంగం కలగకుండా కాపాడినందుకు ఐదుగురు సంతృప్తిని వ్యక్తం చేసారు. ఆ తర్వాత భంగం కలిగిన విషయం విధితమే.

తనకు ప్రమాదం అని భావించిన వాళ్లని దేశానికే ప్రమాదమని మోదీ సర్కార్ ప్రచారం చేస్తుంది. జస్టిస్ చంద్రచూడ్ మైనారిటీ జడ్జిమెంటులో ప్రధాని హత్యకు కుట్ర పన్నారని ఐదుగురిని అరెస్టు చేసిన కేసులో చూపిస్తున్న ఆధారాల్లో ఆ ఉదంతమే లేదని ఆయన చాలా స్పష్టంగా రాసారు.

పోలీసుల అత్యుత్సాహంతో వ్యవహరించిన తీరు, కొద్ది మందిని లక్ష్యంగా చేసుకుని వారిపై కేసులు బనాయించి సృష్టించిన భయబీతాహూవాతావరణం అంతా విచారణ సమయంలో తీవ్ర విమర్శకు గురైంది. పైగా 'అర్బన్ నక్సల్స్' పేరుతో బీజేపీ చానళ్ళలో (కోర్టుకు చూపకుండా) మీడియాకు మావోయిస్టుల ఉత్తరాల పేరుతో (నకిలీవి) విస్తృతంగా పోలీసులు ప్రచారం చేసి వారిని ప్రమాదకర వ్యక్తులుగా చూపడం చేసారు. ప్రజలు నమ్మలేదు. అది వారికే వ్యతిరేకం అయ్యింది.

"వాళ్ళు మానవహక్కుల కోసం పాటుబడడం, రచనలు చేయటం, విశ్లేషించటం, బోధించడం చేసారు. అన్యాయానికి, అసమానత్వానికి వ్యతిరేకంగా నిలబడి నిరసన గళాలని అందించడం చేసారు. అసమ్మతిని, అణచివేయటాన్ని ఖండించారు. తోటి పౌరుల హక్కుల కోసం పనిచేస్తున్న వాళ్లందరితో సంఘీభావం ప్రకటిస్తున్నాం." అంటూ దేశంలోని అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రముఖ వ్యక్తులు, అనేక ప్రగతిశీల సంస్థలు, బార్ అసోషియేషన్స్, చరిత్రకారులు వివిధరూపాల్లో ప్రకటనలు, ప్రదర్శనలు చేస్తూ వారికి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నారు. ఇండియన్ కల్చర్ ఫోరం చేసిన సంఘీభావ ప్రకటనలాగే నేపాల్ దేశంలోనూ, బంగ్లాదేశ్‌లోనూ పదుల సంఖ్యలో కవులు, రచయితలు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అనేక పత్రికలు ప్రభుత్వ చర్యను ఖండించాయి. ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి." అంటూ వ్యాఖ్యానించాయి.

బుద్ధి జీవుల మీద నిర్బంధాన్ని అడ్డుకోవటానికి చూపిన చొరవ గొప్పది. ఇంతకన్నా ఎక్కువ నిర్బంధానికి గురవుతున్న విశాల ప్రజారాశులను ముఖ్యంగా దళితులు, ఆదివాసులు, మైనారిటీలు, స్త్రీలు హక్కులను, ప్రజాస్వామిక స్ఫూర్తిని పరిరక్షించటానికి ఇది చాలా అవసరం.

2009 సెప్టెంబర్ నుండి 2017 మే వరకు 3 దశల్లో ఆపరేషన్ గ్రీన్‌హంట్ (ఓజీహెచ్) అమలు జరిగింది. ఓజీహెచ్ లాగ 2018లో 'సమాధాన్' దాడిని చేస్తూ, 'నవభారత' నిర్మాణం లక్ష్యంగా ప్రకటించారు. ఇవి పేరుకే కొత్తవి. అవి ఒనగూర్చే ప్రయోజనాలు పాతవే. సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను ఈడేర్చే 'బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు రాజ్యాన్ని' స్థాపించడం. ఇదే నవభారత నిర్మాణ అసలు లక్ష్యం. 'నవభారత' నిర్మాణానికి అడ్డుగా నిలిచే పీడిత వర్గాలపై, పీడిత సామాజిక సముదాయాలపై, పీడిత జాతులపై, మత మైనారిటీలపై దాడి చేయడం ద్వారా నవభారతాన్ని నిర్మించడమే 'సమాధాన్' లక్ష్యం. దేశంలో విప్లవ ప్రజాస్వామిక శక్తుల ప్రభావాన్ని తగ్గించడానికి దేశవ్యాపితంగా పట్టణ ప్రాంతాలలో కొనసాగుతున్న విప్లవ కార్యకలాపాలపై, ప్రత్యేకంగా ప్రజాసంఘాల యాక్టివిస్టులపై పాలకవర్గాలు ఫాసిస్టు పద్ధతుల్లో తీవ్రమైన దాడి కొనసాగిస్తున్నాయి.

ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక మొదలైన మౌలిక, దైనందిన సమస్యలపై వివిధ ప్రజాపోరాటాలు ముఖ్యంగా జల్-జంగల్-జమీన్-ఇజ్జత్-అధికార్ కోసం, విస్తాపన సమస్య పై దోపిడీ పాలకవర్గాలు కొనసాగిస్తున్న రాజ్యహింసకు వ్యతిరేకంగా పలు ప్రజా పోరాటాలు, నిరసనలు, ప్రతిఘటనా ఉద్యమాలు విప్లవోద్యమాన్ని గడ్డు పరిస్థితుల్లో నిలదొక్కుకునేలా తోడ్పడ్డాయి. దేశ, విదేశాలలోని ప్రజాస్వామిక ఉద్యమాలు మద్దతు, సంఘీభావం ప్రకటించి ఎంతో సహకారించాయి.

సమాధాన్ దాడి కేవలం గెరిల్లా జోన్ ప్రాంతాలపైన, ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాలపైన మాత్రమే సాగేది కాదు. భారత విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే దుష్ట లక్ష్యంతో పట్టణ ప్రాంతాల్లోని ప్రజాసంఘాల కార్యకలాపాల్ని అణచివేస్తున్నారు. 'అర్బన్ మావోయిస్టులు' ప్రమాదకరమైన శక్తులనే ప్రచారం చేస్తూ ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామిక ఉద్యమ నాయకులను హతమారుస్తున్నారు. రానున్న రోజుల్లో దేశంలోని ప్రజాసంఘాలపై, కార్యకర్తలపై పెరగనున్న దాడులకు ఇది సంకేతం మాత్రమే ప్రజాసంఘాలపై, కార్యకర్తలపై, మేధావులపై ఫాసిస్టు దాడులు తీవ్రతరం అవుతాయని గ్రహించాలి.

మావోయిస్టు రాజకీయాలను, ప్రగతిశీల శక్తుల ప్రభావాన్ని, దళిత, విప్లవ శక్తుల ఐక్యతను మోడీ, అమిత్‌షాల నేతృత్వంలోని బీజేపీ గుర్తిస్తున్నట్లే. సంఘ్ పరివార్‌కు చెందిన బ్రాహ్మణీయ భావజాలం బీజేపీని నడిపించడంతో పాటు ఉద్యమ శక్తుల అణచివేత కుట్రపథకాలను తయారు చేస్తుంది. బ్రాహ్మణీయ హిందూ భావజాలానికి, బీజేపీ ప్రభుత్వ పాశవిక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్యసంఘటన నిర్మించి పోరాడుదాం. అక్రమ అరెస్టులను ఖండిద్దాం. వారి విడుదలకు ఉద్యమిద్దాం. ✦

(....17వ పేజీ తరువాయి)

ఖండిస్తున్నది. సిట్ దర్యాప్తులో అలోక్‌వర్మ నిర్దోషని తీర్పు ఇచ్చింది. తాత్కాలిక డైరెక్టర్‌గా ఉన్నప్పుడు నాగేశ్వర్రావు ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు సుప్రీంకోర్టు శిక్షించింది.

కేంద్రంలో విజిలెన్స్ కమీషన్ (సీవీసీ)కు చట్టంలోని సెక్షన్ 4(1) ప్రకారం సీబీఐని పర్యవేక్షించే అధికారాలున్నాయి. సీవీసీ వర్మ, అస్తానాలను సెలవుపై పంపాలని, వారిపై సిట్‌తో విచారణ జరపాలని సూచించింది. ప్రధాని నేతృత్వంలోని కేబినెట్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌ధోబాల్ వారిద్దరినీ అర్ధరాత్రి శెలవుపై పంపుతూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మన్నెం నాగేశ్వర్రావును తాత్కాలిక డైరెక్టర్‌గా నియమించాడు. ఈ అర్ధరాత్రి హైడ్రామాతో సీబీఐ స్వతంత్ర ప్రతిపత్తికి విఘాతం కల్పించిందని, రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని రాజనీతిజ్ఞులు ఆందోళన చెందుతున్నారు. రాజకీయ నాయకుల కబంధహస్తాల్లో సీబీఐ బందీ అయ్యిందంటున్నారు.

సీబీఐని అడ్డంపెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కేంద్ర దర్యాప్తు సంస్థకు రాష్ట్రాలలో సోదాలు, దర్యాప్తు చేసే అధికారాన్ని నిరాకరిస్తూ ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ రాష్ట్రాలు గతంలో దర్యాప్తులకు సమ్మతి తెలుపుతూ ఇచ్చిన నోటిఫికేషన్‌లను ఉపసంహరించుకున్నాయి.

సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మన్నెం నాగేశ్వర్రావుపై అవినీతికి సంబంధించిన ఫిర్యాదులుండడంతో ఆయనను తొలగించి విచారణ జరపాలన్న వర్మ ఆదేశాలను పక్కనబెట్టి సీవీసీ కాపాడిందని సుప్రీంకోర్టు న్యాయవాది గతంలోనే ఆరోపించారు. నాగేశ్వరరావు నియామకంపై విచారణకు నియమించిన త్రిసభ్య కోర్టు నుండి గోగోయ్, మరొకరు నాగేశ్వర్రావు నియామక విషయాల్లో ఉన్నందున ముందే తప్పుకోగా చివరిగా ఎన్‌వీ రమణ కూడా నాగేశ్వర్రావు కూతురి పెండ్లికి వెళ్ళడం లాంటి కారణాలు చూపి తప్పుకున్నారు. సీబీఐ డైరెక్టర్ల తొలగింపు కొనసాగి నాగేశ్వర్రావుని కూడా తొలగించారు. ప్రస్తుతం రిషికుమార్ శుక్లాను నియమించారు. నియామకాల విషయంలో మోదీ బృందం విలువలను పాటించని తప్పుడు విధానాలను అనుసరించడంతో ప్రజల ముందు బహిర్గతమైంది.

కేంద్రంలో మోడీ సుపరిపాలన డొల్లతనాన్ని సీబీఐ వివాదం బహిర్గతం చేస్తున్నది. ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని సీబీఐలోని పరిణామాలు తెలియజేస్తున్నాయి. ప్రధాని కార్యాలయం ఏకపక్షంగా అస్తానాను సమర్థించడం, రాజకీయ కక్ష సాధించేందుకు సీబీఐని వాడుకోవడం లాంటి దుర్నీతి కారణంగా కేంద్ర సంస్థలపట్ల విశ్వసనీయత దెబ్బతింటున్నది. కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఆత్మరక్షణా చర్యలు చేపట్టడం చూస్తే దేశంలో రాజకీయ విలువలు లేకుండా పోతున్నాయని అర్థమవుతుంది. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో సీబీఐ దాడులు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

అవినీతితో దేశ సంపదను కొల్లగొట్టడం, దోచిపెట్టడం లాంటి దుర్మార్గాలకు పాల్పడే పాలకులున్నంత వరకు ఇది ఇలానే కొనసాగుతుంది. ఈ వ్యవస్థ గర్భంలోనే అవినీతి మూలాలున్నాయి. ఈ వ్యవస్థను మౌలికంగా మార్చే నూతన ప్రజాస్వామిక విప్లవమే ప్రజల నిఘా, పర్యవేక్షణలో అవినీతిని అంతం చేస్తుంది. ✦

---

(....30వ పేజీ తరువాయి)

1992 బాబ్రీ మసీదు విధ్వంసం భారత సామాజిక వ్యవస్థపై మాయని మచ్చగా నిలిచిపోయింది. అయోధ్య కేసును సుప్రీంకోర్టు భూవివాదంగానే చూసింది. క్రిమినల్ కేసులు, లిబర్హాన్ కమీషన్ 17 సం॥ విచారణ రిపోర్టు పక్కకుపోయాయి. ఈనాటి తీర్పు దాని కొనసాగింపే. న్యాయవ్యవస్థ 'స్వతంత్ర ప్రతిపత్తి' అందరికీ తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో అతిపెద్ద మతమైన హిందువులకే ప్రజాస్వామ్యం అని చెప్పకనే చెప్పినట్లైంది. లౌకిక ప్రజాస్వామిక రిపబ్లిక్ డొల్లతనం బహిర్గతమైపోయింది. అది రాజకీయ పార్టీల దివాళా కోరుతనాన్ని, దళారీ స్వభావాన్ని బయట పెట్టింది.

ఇది సంఘ్ పరివార్‌కు బీజేపీకి వారి వారి అనుబంధ సంస్థలకు మాత్రమే చెందినది కాదు. ఇందులో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు పాత్ర ఉంది. ఎన్నికల రాజకీయాల్లో ఏ పార్టీ సూత్రబద్ధ వైఖరిని ప్రదర్శించ లేదు. కాంగ్రెస్ పార్టీ లౌకికతత్వం కూడా బూటకమే. అది కూడా ఆచరణలో హిందుత్వాన్నే ప్రదర్శిస్తున్నది. ఓట్లపై నున్న శ్రద్ధ భారత రాజ్యాంగం కల్పించిన ఆదర్శాలు అమలయ్యేలా ఆచరణలో నిజాయితీ, నిబద్ధతలతో కూడిన కృషి చేయడం లేదు. అవకాశవాదంతోనే కాంగ్రెస్ వ్యవహరిస్తుంది. మెజారిటీ హిందువులున్నారు. కాబట్టి హిందూ ఓట్లు రాబట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు నిఖార్సయిన హిందువులమని చెప్పుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. హిందూ సనాతన ధర్మాలను ఆచరిస్తూ, గుడులు, గోపురాలు తిరుగుతూ, జంధ్యం ప్రదర్శిస్తున్నారు. రాజకీయ పార్టీలు అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని నిర్ద్వంద్వంగా వ్యతిరేకించడం లేదు.

బ్రాహ్మణుల హిందుత్వ రాజకీయాలకు పునాదిగా ఉన్న దోపిడీ పాలకవర్గాల పునాదిని పెకలించకుండా బీజేపీ రాజకీయాలను, వారి దీర్ఘకాలిక హిందుత్వ ప్రణాళికలను ఓడించలేము. విశాల ప్రజల ఐక్య ఉద్యమ నిర్మాణం కావాలి. నూతన ప్రజాస్వామిక విప్లవ విజయంతో మతోన్మాదాన్ని అంతం చేయాలి. ✦

# పార్టీ

**(స్టాలిన్-'లెనినిజం పునాదులు' నుండి)**

పార్టీని చోదకశక్తిగా పెట్టుకుని శ్రామికవర్గాన్ని విప్లవానికి తయారు చేయాల్సిన కాలం నూతన దశ ఉదయించటంతో పరిస్థితులు చాలా తీవ్రంగా మారాయి. బహిరంగ వర్గ సంఘర్షణల కాలం ఈ నూతనదశ, శ్రామికవర్గ విప్లవ కార్యాచరణ కాలం ఇది. శ్రామికవర్గ విప్లవకాలం ఇది.

సామ్రాజ్యవాదాన్ని కూలగొట్టి శ్రామికవర్గం అధికారాన్ని లాక్కునేందుకు బలాలన్నీ సూటిగా సమీకరించబడే దశ ఇది. ఈ కాలంలో శ్రామికవర్గం నూతన కర్తవ్యాలను, అంటే నూతన విప్లవ పద్ధతులలో మొత్తం పార్టీ పనినంతటినీ పునర్నిర్మించటం, అధికార సంపాదనకై విప్లవ పోరాటం సాగించాలనే స్ఫూర్తితో శ్రామికులను చైతన్యపరచటం, 'రిజర్వులను తయారుచేసి రంగంలోకి కదిలించటం, పొరుగు దేశాలలోని శ్రామిక ప్రజలతో మైత్రి నేర్పర్చుకోవటం వలన, పరాధీన దేశాలలోని విముక్తి ఉద్యమంతో గట్టి సంబంధాలను నెలకొల్పుకొనటం అనేక ఇతర కర్తవ్యాలను ఎదుర్కొనవలసి వచ్చింది. పార్లమెంటరీతత్వం నెలకొన్న ప్రశాంత పరిస్థితులలో పెరిగిన రెండవ ఇంటర్నేషనల్‌కు చెందిన సోషల్ డెమోక్రటిక్ పార్టీలు ఈ నూతన కర్తవ్యాలను నిర్వహించగలవని భావించటం అగాధమైన నిస్పృహలో పడటమే. అపజయాన్ని విధిగా కొనితెచ్చుకొనటమే. అటువంటి కర్తవ్యాలను నెరవేర్చవలసి వచ్చినపుడు పాత పార్టీల నాయకత్వం క్రిందనే శ్రామికవర్గం వుండటమంటే సుతరామూ ఒప్పుకోలేదని వేరే చెప్పనవసరం లేదు.

అందుచేతనే ఒక కొత్తపార్టీ, ఒక మిలిటెంటు పార్టీ, ఒక విప్లవకర పార్టీ, అధికారంకొరకై జరిగే పోరాటంలో శ్రామికులకు నాయకత్వం వహించి నడిపే ధైర్యం గల పార్టీ, విప్లవ కాలంలోని క్లిష్టపరిస్థితులలో తన గమ్యాన్ని మర్చిపోకుండా నడపతగినంత అనుభవం గల పార్టీ, అడుగడుగునా ఎదురయ్యే అవాంతరాలను అధిగమిస్తూ చాకచక్యంతో గమ్యస్థానాన్ని జేర్చగలపార్టీ ఒకటి అవసరమౌతున్నది.

ఇటువంటి పార్టీ లేకుండా సామ్రాజ్యవాదాన్ని కూలద్రోయాలనీ, శ్రామికవర్గ నియంతృత్వాన్ని సాధించాలనీ ఆలోచించడం కూడా వృధాయే. ఇటువంటి కొత్త పార్టీయే లెనినిస్టు పార్టీ. ఈ కొత్తపార్టీ విశిష్ట లక్షణాలేమిటి?

**1. కార్మికవర్గ అగ్రగామి దళంగా పార్టీ**

అన్నింటికన్నా ముందు కార్మికవర్గం యొక్క అగ్రగామిదళంగా పార్టీ వుండితీరాలి. కార్మికవర్గంలోని ఉత్తమోత్తమశక్తులనూ, వారి అనుభవాన్ని, వారి విప్లవతత్వాన్ని, శ్రామికవర్గం ఆశయంయెడ వారికిగల అకుంఠిత విశ్వాసాన్ని పార్టీ తనలో యిముడ్చుకోవాలి. అయితే నిజంగా అగ్రగామిదళంగా వుండాలంటే పార్టీ విప్లవ సిద్ధాంతమనే ఆయుధాన్ని చేబట్టాలి. ఉద్యమ సూత్రాల అవగాహనను కలిగివుండాలి. ఇదేమీ లేకుండా శ్రామిక వర్గ పోరాటాన్ని పార్టీ నడిపించలేదు. శ్రామికవర్గానికి నాయకత్వం వహించలేదు. శ్రామిక వర్గానికి చెందిన జనాల మనోభావాలను, ఆలోచనలను తనకు తాను పరిమితం చేసుకున్నా, సద్యోజనిత (యాదృచ్ఛిక) ఉద్యమం తోక పుచ్చుకుపోయే ధోరణిని చేపట్టినా, సద్యోజనిత ఉద్యమం యొక్క జడత్వాన్ని, రాజకీయ నిర్లక్ష్యాన్ని అధిగమించలేకపోయినా, శ్రామికుల తక్షణ ప్రయోజనాలను మించి ఎదగలేక పోయినా, శ్రామికుల వర్గ ప్రయోజనాల స్థాయికి జనాలను చైతన్యపరచటంలో విఫలమయిన ఆ పార్టీ నిజమైన పార్టీగా వుండజాలదు. శ్రామికవర్గ అగ్రభాగాన పార్టీ ఖచ్చితంగా నిలవాలి. శ్రామికవర్గం కన్నా మరింత ముందు చూపును అది ఖచ్చితంగా ప్రదర్శించాలి. శ్రామికులకు అది ఖచ్చితంగా నాయకత్వాన్ని అందించాలి. అంతేగాని సద్యోజనిత వుద్యమాల తోక పుచ్చుకొని పోకూడదు.

ఏ పార్టీ అయితే కార్మికవర్గ అగ్ర దళంగా నిలుస్తుందో ఏదైతే కార్మికుల వర్గ ప్రయోజనాలను అవగాహన చేసుకునే స్థాయి జనాలను చైతన్యపరుస్తుందో ఆ పార్టీ మాత్రమే కార్మికవర్గాన్ని ట్రేడ్‌యూనియనిజం మార్గం నుంచి తప్పించి స్వతంత్ర రాజకీయ శక్తిగా నిలుపగలుగుతుంది.

**పార్టీఅనేది కార్మికవర్గానికి రాజకీయ నాయకుడు.**

కార్మికవర్గం యొక్క పోరాటంలో ఎదురయ్యే యిబ్బందుల గురించి ఈ పోరాటంలో తలయెత్తే క్లిష్ట పరిస్థితులను గురించి, వ్యూహము, ఎత్తుగడల గురించీ, రిజర్వులు, విన్యాసాల గురించి దాడి, తిరోగమనాల గురించి నేను యిదివరకే వివరించాను. యుద్ధ పరిస్థితుల కంటే ఈ పరిస్థితులు ఎక్కువ క్లిష్టమైనవి కాకపోయినా, తక్కువైనవేమికాదు. ఇటువంటి పరిస్థితులలో ఎవరు సరిగా చూడగలుగుతారు? యుద్ధం చేస్తున్న సైన్యం తప్పనిసరిగా ఓడిపోవాలనుకుంటే తప్ప అనుభవం గల సైన్యాధిపతుల మండలి (జనరల్ స్టాఫ్) లేకుండా వుండలేదు. అదే విధంగా తన ఆజన్మ శత్రువుచే తాను మ్రింగి వేయబడాలనుకుంటే తప్ప, శ్రామికవర్గం ఒక జనరల్ స్టాఫ్ లేకుండా వుండజాలదనే విషయం స్పష్టం కావటం లేదా? అయితే ఇటువంటి జనరల్ స్టాఫ్ ఏది? శ్రామిక విప్లవపార్టీయే జనరల్ స్టాఫ్‌గా పనిచేయగలదు. విప్లవ పార్టీ లేనటువంటి కార్మికవర్గమూ, జనరల్ స్టాఫ్ లేనటువంటి సైన్యమూ ఒక లాంటివే.

**పార్టీ శ్రామికవర్గం యొక్క జనరల్ స్టాఫ్**

పార్టీ కేవలం అగ్రగామిదళం మాత్రమే గాదు. అదే సమయంలో అది వర్గం యొక్క ఒక దళంగా వర్గంలోనే ఒక భాగంగా అంగాంగమునకూ గట్టిగా హత్తుకొని వుండేటట్లుగా వుండితీరాలి.

వర్గాలు పోనంతవరకూ ఈ అగ్రగామి దళానికి, కార్మికవర్గంలోని ఇతరులకు మధ్య భేదం, పార్టీ సభ్యులకు, కాని వారికి మధ్య భేదమూ తొలగిపోదు. పూర్వం ఇతర వర్గాలకు చెందినవారు వచ్చి కార్మికవర్గ శ్రేణులలో చేరుతున్నంత కాలమూ, మొత్తంగా కార్మికవర్గం అగ్రగామి దళం స్థానం జేరుకోకుండా వున్నంతకాలమూ ఈ భేదం నిల్చివుంటుంది. కాని ఈ భేదం పెద్ద గండిగా పెరిగితే తన వరకూ తాను పరిమితమై పార్టీయేతర ప్రజా సామాన్యం నుండి వేరైతే పార్టీ పార్టీగా మన జాలదు. పార్టీయేతర ప్రజాస్వామ్యానికి మధ్య సంబంధం లేకపోతే, ఈ ప్రజాసామాన్యం తన నాయకత్వాన్ని అంగీకరించకపోతే, ప్రజాసామాన్యంలో నైతిక, రాజకీయ పరిణతను సంపాదించకపోతే పార్టీ కార్మిక వర్గానికి నాయకత్వం వహించి నడపలేదు.

ఇటీవలనే కార్మిక శ్రేణుల నుండి రెండు లక్షల మంది కొత్త సభ్యులను పార్టీలోనికి జేర్చుకొనడం జరిగింది. దీనిలోవున్న ప్రత్యేకత ఏమిటంటే కేవలం వీరంతట వీరే పార్టీలో చేరలేదు. వీరిని పార్టీయేతర కార్మికులందరూ కలిసి పార్టీలోకి పంపారు. ఈ పార్టీ యేతరులు పార్టీలోకి కొత్త సభ్యులను జేర్చటంలో ఆసక్తి కనబరుస్తున్నారు. వారి అంగీకారం లేనిదే కొత్త సభ్యులెవరినీ పార్టీలోకి తీసుకోవడం జరగదు. పార్టీయేతర కార్మిక ప్రజాబాహుళ్యం మన పార్టీని తమ పార్టీగా చూస్తున్నారనీ, తమ సన్నిహితమైన, ప్రీతిపాత్రమైన పార్టీగా చూస్తున్నారనీ, ఈ పార్టీ విస్తరణలోనూ, స్థిరత్వంలోనూ వీరు మిక్కిలి ఆసక్తి గలిగి వున్నారనీ, స్వచ్ఛందంగానే తమ భవిష్యత్తును ఈ పార్టీ నాయకత్వానికి అప్పగిస్తున్నారనీ ఈ విషయం స్పష్టం చేస్తున్నది. పార్టీ యేతర ప్రజాబాహుళ్యంతో పార్టీ గనుక ఇటువంటి కంటికి కనబడని నైతిక బంధనాలతో బంధించబడి వుండకపోతే అది తన వర్గం యొక్క నిర్ణయాత్మకశక్తిగా అభివృద్ధి కాగలిగి వుండేదికాదు.

**పార్టీ కార్మికవర్గం నుండి విడదీయరాని భాగం**

లెనిన్ ఇలా చెప్పారు. "మనం ఒక వర్గం యొక్క పార్టీ కాబట్టి దాదాపు మొత్తం వర్గం మన పార్టీ నాయకత్వాన పనిచేయాలి. సాధ్యమైనంత సన్నిహితంగా మన పార్టీని అంటిపెట్టుకొని వుండాలి.

అగ్రగామి దళానికి, దానివైపుకు ఆకర్షింపబడుతూ వున్న ప్రజాబాహుళ్యానికి మధ్యగల భేదాన్ని మర్చిపోవటమంటే, తక్కువ స్థాయిలోవున్న ప్రజా బాహుళ్యంలో అంతకంతకూ ఎక్కువ మందిని అగ్రస్థాయికి తీసుకురావడం అగ్రగామి దళం యొక్క నిత్య కర్తవ్యమన్న విషయం మర్చిపోవటమంటే తన్నుతాను మోసగించుకోవటమే నన్నమాట, మన కర్తవ్యాలు ఎంత పెద్దవో చూడ నిరాకరించడమన్న మాట. ఈ కర్తవ్యాలను సంకుచిత పర్చడమన్నమాట."

**2. కార్మికవర్గం యొక్క సంఘటిత అగ్రగామిదళంగా పార్టీ**

పార్టీ కార్మికవర్గం యొక్క అగ్రగామిదళం మాత్రమేకాదు. వర్గ పోరాటాన్ని నడపాలని నిజంగానే కోరుతున్నట్లయితే అది అదే సమయంలో తన వర్గానికి సంఘటిత దళంగా వుండాలి. పెట్టుబడిదారీ విధానం వల్ల ఏర్పడే పరిస్థితులలో పార్టీ కర్తవ్యాలు బ్రహ్మాండమైనవిగానూ, వివిధమైనవిగానూ వుంటాయి. అంతరంగిక, బాహ్య పరిణామాలకు సంబంధించిన మిక్కిలి కష్టసహితమైన పరిస్థితులలో పార్టీ శ్రామికవర్గపోరాటాన్ని నడపవలసి వుంటుంది. దాడిచేయవలసిన పరిస్థితి వున్నప్పుడు బలీయమైన శత్రువు దెబ్బను తప్పించుకొనడానికి శ్రామికవర్గానికి అది త్రోవచూపించవలసి ఉంటుంది. సంఘటితం కాని లక్షలాది పార్టీయేతర ప్రజాసామాన్యానికి పోరాటంలో క్రమశిక్షణనూ, క్రమ పద్ధతినీ అలవర్చాలి. కానీ తనకు తాను క్రమశిక్షణకు, నిర్మాణశక్తిని, సహనశీలతనూ అలవర్చాలి. కానీ తనకు తాను క్రమశిక్షణను, నిర్మాణానికి ప్రతిరూపంగా వుంటేనే, శ్రామికవర్గం యొక్క సంఘటిత దళంగా వుంటేనే పార్టీ తన కర్తవ్యాలను నెరవేర్చగలుగుతుంది. ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా పార్టీ విస్తార శ్రామికజన బాహుళ్యానికి నిజంగా నాయకత్వం వహించి నడిపే సమస్యే లేదు.

**పార్టీ కార్మికవర్గం యొక్క సంఘటిత దళం**

పార్టీ ఒక సంఘటిత మొత్తం అనే దృక్పథం లెనిన్ రాసిన మనపార్టీ నిబంధనల మొదటి పేరాలో పొందుపర్చబడింది. అందులో పార్టీ దానియొక్క సంస్థల మొత్తపు కూడిక అనీ, ఒక పార్టీ సభ్యుడు పార్టీ యొక్క సంస్థలలో ఏదో ఒక సంస్థలో సభ్యుడిగా వుండాలనీ విపులీకరించబడింది. 1913లోనే దీనికి మెన్షివిక్కులు అభ్యంతరం తెల్పారు. దీని బదులు పార్టీలో ఎవరికివారు స్వంతంగానే సభ్యులుగా చేరే పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరారు. పార్టీ సంస్థలలో ఏ ఒక్కదానిలోనూ చేరకుండా ఉండేవారైనాగాని, చేరదలచుకోనట్టివారైనాగాని ఏదో విధంగా పార్టీకి సహాయం చేస్తే చాలు. అటువంటి 'ప్రతిప్రొఫెసర్ల'కూ, ప్రతి హైస్కూల్ విద్యార్థికి ప్రతి సానుభూతిపరునికి, సమ్మెదారునికి' పార్టీ సభ్యుడు అని 'బిరుదు' తగిలించే పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ వినూతన్నపు 'పద్ధతే' గనుక మన పార్టీలో అంగీకరించి వుంటే, మనపార్టీ ప్రొఫెసర్ల, హైస్కూల్ విద్యార్థుల వెల్లువలో మునిగిపోయేది. పదునైన, స్పష్టమైన నిర్మాణ సౌష్టవం లేని 'సంఘం'గా దిగజారిపోయి 'సానుభూతిపరుల సముద్రంలో మునిగిపోయేది. అందుమూలంగా పార్టీకి, వర్గానికి మధ్యవున్న విభజనరేఖ, తుడిచివేయబడేది. సంఘటితం కాని ప్రజాబాహుళ్యాన్ని అగ్రగామి దళం స్థాయికి తీసుకురావాలన్న పార్టీ కర్తవ్యం తల్లక్రిందులయ్యేది. దీనికి వేరే రుజువు అక్కరలేదు. అటువంటి అవకాశవాదపు పద్ధతిలో మనపార్టీ మన విప్లవ క్రమంలో కార్మికవర్గ నిర్మాణ కేంద్రంగా నిర్వహించవలసిన పాత్రను నిర్వహించలేక పోతుందని వేరే చెప్పనవసరం లేదు.

అయితే పార్టీ కేవలం పార్టీ సంస్థల కూడిక మొత్తమే కాదు, అది తన సంస్థల కూడిక మొత్తం కావటమేగాక, అదే సమయంలో ఆ సంస్థలన్నింటి యొక్క ఏకైక వ్యవస్థ. అవన్నీ ఒకే మొత్తంలో పద్ధతి ప్రకారం ఐక్యం కావటం, ఇందులో పై నాయకత్వ కమిటీలూ, క్రింది నాయకత్వ కమిటీలూ వుంటాయి. మైనారిటీ మెజారిటీకి లోబడి వుంటుంది. అచరణీయ నిర్ణయాలు పార్టీ సభ్యులందరికీ

శిరోధార్యంగా వుంటాయి. ఇటువంటి పరిస్థితులు లేకుండా పార్టీ కార్యవర్గ పోరాటాలలో క్రమబద్ధమైన నిర్మాణయుతమైన నాయకత్వాన్ని వహించజాలదు.

లెనిన్ ఇట్లా చెప్పారు:

**"పూర్వం మన పార్టీ క్రమరీత్యా సంఘటితమైన మొత్తంగా వుండేదికాదు. విడివిడి గ్రూపుల మొత్తంగా వుండేది. కాబట్టి సిద్ధాంతరూపకమైన పలుకుబడి మినహా ఈ గ్రూపుల మధ్య వేరే సంబంధాలు వుండేవికావు. ఇప్పుడు మనం నిర్మాణయుతమైన పార్టీయైనాము. అంటే అధికారం ఏర్పడింది. ఇంతవరకు భావాలు శక్తిగావుండి బంధించేవి. ఇప్పుడు ఈ బంధం అధికారశక్తిగా పరిణమించింది. క్రిందిపార్టీ సంస్థలు పై పార్టీ సంస్థలకు లోబడి పనిచేసేవిగా అయ్యాయి."**

(6వ సంపుటం, పేజి 191)

ఊగిసలాడేవారు తరుచుగా మైనార్టీకి లొంగివుండాలనే సూత్రంపైనా, ఒకే కేంద్రం నుండి పార్టీ కార్యకలాపాలన్నీ నడవాలన్న సూత్రంపైనా ఇటువంటి వాటిపై "బ్యూరోక్రసీ" అనీ, "లాంఛనం" అనీ దాడిచేస్తూ వుంటారు. కాని పార్టీ మొత్తం ఒక క్రమపద్ధతి ప్రకారం పనిచేయాలంటేనూ, కార్మికవర్గ పోరాటాన్ని త్రోవవెంట నడపాలంటేనూ ఇటువంటి సూత్రాలను అమలుపరచాలనేది స్పష్టం. నిర్మాణ సమస్యల విషయంలో ఈ సూత్రాలను అచంచలంగా అమలు జరపడమే లెనినిజం:

**3. పార్టీ శ్రామికవర్గపు వర్గ నిర్మాణం యొక్క అత్యున్నత రూపం**

పార్టీ కార్మికవర్గం యొక్క సంఘటిత దళం. కాని పార్టీ ఒక్కటే కార్మికవర్గం యొక్క సంస్థకాదు. శ్రామికవర్గానికి ఇంకా చాలా సంస్థలు వున్నవి. అవిలేకుండా అది పెట్టుబడికి వ్యతిరేకంగా జయప్రదంగా పోరాడలేదు. ట్రేడ్ యూనియన్లు, సహకార సంఘాలు, ఫ్యాక్టరీసంఘాలు; పార్లమెంటరీ గ్రూపులు, పార్టీయేతర మహిళా సంఘాలు, పత్రికలు, విద్యాసాంసస్కృతిక సంస్థలు, యువజన సంఘాలు (బహిరంగ విప్లవ కార్యాచరణ సాగేకాలంలో), విప్లవ పోరాట సంస్థలు, (శ్రామికవర్గం అధికారంలో వుంటే) ప్రభుత్వ నిర్మాణ రూపంగా ప్రతినిధుల సోవియట్లు వగైరా ఇటువంటి సంస్థలు.

ఈ సంస్థలలో అత్యధికమైనవి పార్టీయేతరమైనవి, వీటిల్లో కొన్ని మాత్రం సూటిగా పార్టీకి అంటిపెట్టుకొనో, పార్టీ ఉపశాఖలుగానో వుంటాయి. ఎందుకంటే ఇవిలేకుండా పోరాటంలోని వివిధ రంగాలలో శ్రామికవర్గం యొక్క వర్గస్థానాలను బలపర్చుకోవడం అసాధ్యమౌతుంది. బూర్జువా వ్యవస్థస్థానే సోషలిస్టు వ్యవస్థను ప్రవేశపెట్టే చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించగల శక్తిగా శ్రామికవర్గాన్ని దృఢపర్చుకోవడం అసాధ్యమౌతుంది. అయితే అసంఖ్యాకంగా ఇన్ని సంస్థలు వున్నప్పుడు ఏక నాయకత్వాన్ని ఏర్పర్చడం ఎట్లా సాధ్యమౌతుంది? అనేక సంస్థలుండటం మూలంగా బహునాయకత్వం ఏర్పడదనే గ్యారంటీ ఏముంది? ప్రతి సంస్థ తన ప్రత్యేకరంగంలో తాను వ్యవహరిస్తూ వుంటుంది. అందువల్ల ఇవి ఒకదానికొకటి అడ్డురావన్నమాట నిజమే. కాని ఇవన్నీ ఒకే వర్గానికి-అంటే శ్రామికుల వర్గానికి-సేవచేయాలి కాబట్టి ఒకే దిక్కుగా పనిచేయాలనేది కూడా నిజం. అయితే ఇక్కడ ఒక ప్రశ్న వస్తుంది. ఈ సంస్థలన్నీ ఒకేమార్గంలో పనిచేయాలంటే ఆ మార్గాన్ని నిర్ణయించేదెవరు? వీటికి జనరల్ మార్గదర్శి ఎవరు? తనకు తగినంత అనుభవం వున్నది కాబట్టి ఈ జనరల్ మార్గాన్ని నిర్ణయించటమే గాదు, దీనికితోడు నాయకత్వపు ఐక్యతను సాధించి ఎటువంటి పొరపొచ్చాలు రాకుండా చేయగలగాలి. అందుకువీలుగా ఈ సంస్థలన్నీ ఈ మార్గాన్నే అనుసరించేటట్లు ఒప్పించగల ప్రతిష్ట వుండాలి. అటువంటి కేంద్ర సంస్థ ఏది? శ్రామికవర్గ పార్టీయే ఆ సంస్థ.

ఇందుకవసరమైన 3 అర్హతలు పార్టీకి వున్నాయి. అవి. 1. శ్రామికవర్గం యొక్క పార్టీయేతర సంస్థలన్నింటితోనూ సూటియైన సంబంధాలు కల్గివుండి, తరచు వీటికి నాయకత్వం వహిస్తూ వుండే కార్మికవర్గ అత్యుత్తమ శక్తులన్నింటికి ఇది సమీకరణ కేంద్రంగా వుండటం. 2. కార్మికవర్గం యొక్క అత్యుత్తమ సభ్యులందరికీ సమీకరణ కేంద్రంగా వుంటుంది కాబట్టి. తమ వర్గం యొక్క అన్నిరకాల సంస్థలనూ నడపగలిగిన కార్మికవర్గ నాయకత్వానికి తర్ఫీదు ఇవ్వడానికి ఉత్తమమైన పాఠశాలగా వుండటం. 3. కార్మికవర్గ నాయకులకు తర్ఫీదు ఇవ్వటానికి ఉత్తమమైన పాఠశాలగా వుంటుంది కాబట్టి, ఆ విధంగా దానికి కలిగే అనుభవం, ప్రతిష్ట మూలంగా శ్రామికవర్గ పోరాటంలో నాయకత్వాన్ని కేంద్రీకరించగల సమర్థత కల్గివుండటం, ఆవిధంగా కార్మికవర్గం యొక్క ప్రతిఒక్క పార్టీయేతర సంస్థనూ పార్టీకి సహచర సంస్థగా చేయటానికి పార్టీని వర్గంలో బంధించే ట్రాన్స్‌మిషన్ బెల్టుగా తయారుచేయటానికి ఉపకరించడం.

**శ్రామికవర్గం యొక్క అత్యున్నత వర్గసంస్థ రూపమే పార్టీ**

అయితే దీని అర్థం, ట్రేడ్ యూనియన్లు, సహకార సంస్థలు అధికార రీత్యా పార్టీకి లోబడి వుండాలని కాదు. ఈ సంస్థలలో వుంటూ నిస్సందేహంగా వీటిల్లో పలుకుబడి గల పార్టీ సభ్యులు, ఈ పార్టీ యేతర సంస్థలు తమ కృషిలో సాధ్యమైనంత మేరకు శ్రామికవర్గ పార్టీకి దగ్గరగా జరిగి, స్వచ్ఛందంగా దాని రాజకీయ నాయకత్వాన్ని అంగీకరించేట్టుగా తమ శక్తికొలదీ కృషి చేయాలనటమే దీని అర్థం.

అందువల్లనే పార్టీ 'శ్రామికవర్గ అత్యున్నత రూపపు వర్గ సంస్థ' అనీ, ఇది తన రాజకీయ నాయకత్వాన్ని శ్రామివర్గం యొక్క ప్రతి ఒక్క ఇతర సంస్థకూ విస్తరింపచేసేది అనీ లెనిన్ అన్నారు.

అందువల్లనే పార్టీయేతర సంస్థల 'స్వాతంత్ర్యాన్ని' గూర్చి, 'తటస్థతను' గూర్చిచెప్పే అవకాశవాద సిద్ధాంతం పార్టీ నుండి వేరైన స్వతంత్ర పార్లమెంటు సభ్యులనూ, పత్రికా రచయితలనూ, సంకుచిత ట్రేడ్ యూనియన్ నాయకులనూ, మూఢ సహకార సంస్థ ఉద్యోగులనూ పెంచి పోషిస్తుంది. ఇటువంటి సిద్ధాంతం లెనినిజం సిద్ధాంతానికీ, ఆచరణకూ పూర్తిగా విరుద్ధం.

**4. పార్టీ శ్రామికవర్గ నియంతృత్వం యొక్క సాధన**

శ్రామికవర్గ అత్యున్నత నిర్మాణ రూపం పార్టీ. శ్రామికవర్గంలోనూ, ఆ వర్గం సంస్థలలోనూ కూడా ప్రధానమైన మార్గదర్శక శక్తిగా పనిచేసేది పార్టీ. అయితే ఇంతమాత్రం చేత పార్టీ స్వయం సంపూర్ణమైన శక్తి అని, స్వయం సమృద్ధమైన శక్తి అనికాదు. శ్రామికుల అత్యున్నత వర్గసంస్థ మాత్రమే కాదు పార్టీ. శ్రామికవర్గ నియంతృత్వం ఇంకా ఏర్పడనిచోట దానిని సాధించటానికిగానూ, అదివరకే నియంతృత్వం ఏర్పడినచోట దానిని స్థిరపర్చి విస్తృతం చేయటానికిగానూ, శ్రామికవర్గం చేతులలో అది ఒక సాధనం కూడా. ప్రభుత్వాధికారం సమస్య కనుక శ్రామికవర్గాన్ని ఎదుర్కొని వుండకపోతేనూ, సామ్రాజ్యవాదం, యుద్ధాల అనివార్యత, సంక్షోభం ఏర్పడటం వంటి పరిస్థితుల మూలంగా శ్రామికవర్గం శక్తులన్నీ ఒకే కేంద్రం వద్ద కేంద్రీకరించవలసిన అవసరం కలిగి వుండకపోతేనూ, బూర్జువా వర్గాన్ని క్రూలదోసి శ్రామికవర్గ నియంతృత్వాన్ని ఏర్పర్చటానికిగాను విప్లవోద్యమమందలి అన్ని ప్రవాహాలనూ ఒకే స్థానంలో సమీకరించవలసిన అవసరం ఏర్పడి వుండకపోతేనూ పార్టీ అంత ఉన్నతస్థాయికి పెరిగి వుండేదికాదు. శ్రామికవర్గం యొక్క ఇతర అన్ని రూపాల సంస్థలపైన పలుకుబడి ప్రసరించి వుండేదికాదు. రాజ్యాధికారాన్ని జయప్రదంగా సంపదించాలంటే శ్రామికవర్గానికి పార్టీ అనే జనరల్ స్టాఫ్ వుండితీరాలి. శ్రామికవర్గ ప్రజాసంఘాలన్నిటినీ గనుక పార్టీ చుట్టూ సమీకరించగల స్తోమతను పొందకపోతే, పోరాటక్రమంలో మొత్తం ఉద్యమ నాయకత్వాన్ని కేంద్రీకరించి ఉండలేకపోతే రష్యాలో శ్రామికవర్గం విప్లవ నియంతృత్వాన్ని ఏర్పరచలేకపోయేదనేది స్పష్టంగా తెలుస్తున్నది.

నియంతృత్వాన్ని ఏర్పర్చటానికే కాదు శ్రామికవర్గ పార్టీ కావలసినది: సోషలిజం సంపూర్ణ విజయాన్ని సాధించటానికి, ఆ నియంతృత్వాన్ని నిలబెట్టి స్థిరపర్చి విస్తృతపర్చడానికి అది మరింత ఎక్కువ అవసరం.

లెనిన్ ఇట్లా చెప్పారు:

**"మన పార్టీలో దృఢమైన, ఖచ్చితమైన, ఉక్కువంటి శిక్షణగనుక లేకపోతే మొత్తం కార్మిక జనబాహుళ్యం మన పార్టీని భయం లేకుండా పూర్తిగా బలపర్చివుండకపోతే అంటే, వెనుబడిన ప్రజలను తమతో వెంట తీసుకురాగలిగిన ఆలోచనాపరులైన, నిజాయితీగల త్యాగం చేయగల, పలుకుబడిగల వారందరి మద్దతును పొందియుండకపోతే బోల్షివిక్కులు రెండున్నర సంవత్సరాలు కాదుకదా రెండున్నర నెలలు కూడా అధికారంలో నిల్చివుండగలిగేవారు కాదని ఈరోజున ప్రతి ఒక్కరికి స్పష్టమౌతూనే వున్నది."**

(సంపుటి 25, పేజీ 173)

శ్రామికవర్గ నియంతృత్వాన్ని 'నిల్పివుంచటం, 'విస్తృతం కావించటం' అంటే ఏమిటి? అంటే శ్రామిక వర్గానికి క్రమశిక్షణనూ, నిర్మాణాన్నీ నేర్పటం, పెటీబూర్జువా స్వభావం, అలవాట్లు, పలుకుబడి శ్రామిక ప్రజలలో జొరబడకుండా వీటికి వ్యతిరేకంగా శ్రామిక ప్రజలకు ప్రతిఘనాశక్తినీ, సంఘటిత శక్తినీ కలిగించటం, పెటీబూర్జువా తరగతులకు పున: ప్రబోధం చేసి సంస్కరించటానికి, సోషలిస్టు ఉత్పత్తిని సాగించటానికి అవసరమైన పరిస్థితులను సృష్టించడానికి సమర్థతగల శక్తిగా శ్రామిక ప్రజలు తయారుకావటానికై వారికివారే పరిజ్ఞానం సంపాదించడం. కాని ఐక్యత, క్రమశిక్షణ మూలంగా బలీయమైనట్టి పార్టీలేకుండా ఈ కర్తవ్యాలన్నిటినీ నిర్వహించటం అసాధ్యం.

లెనిన్ ఇట్లా చెప్పారు:

**'పాత సామాజిక శక్తులకూ, అలవాట్లకూ వ్యతిరేకంగా సాగే నికరపోరాటమే శ్రామికవర్గ నియంతృత్వం. ఇది రక్తరహితంగానూ, రక్తపాతంతోనూ సాగుతుంది. హింసాయుతంగానూ, శాంతియుతంగానూ సాగుతుంది. సైనిక, ఆర్థిక, విద్యాపరిపాలనా రంగాలలో సాగుతుంది. లక్షలు, కోట్లమందికి వున్న అలవాటు అనే బలం అతి భయంకరమైన శక్తి పోరాటంలో కాకలుతీరిన ఉక్కు పార్టీ లేకుండా ఆ వర్గంలో వున్న నిజాయితీపరులందరి విశ్వాసాన్ని చూరగొనే పార్టీ లేకుండా, ప్రజా బాహుళ్యం యొక్క మనో ప్రవృత్తిని కనిపెట్టి, దానిపై తన పలుకుబడిని ప్రసరింపజేయగల పార్టీ లేకుండా ఇటువంటి పోరాటాన్ని జయప్రదంగా సాగించడం అసాధ్యం.'**

(సంపుటి 25, పేజీ 190)

నియంతృత్వాన్ని సాధించటానికి, నిలబెట్టి వుంచటానికి శ్రామిక వర్గానికి పార్టీ అవసరం. శ్రామివర్గ నియంతృత్వానికి సాధనమే పార్టీ.

అయితే దీనిని బట్టి ఒకటి తేలుతుంది. వర్గాలు అదృశ్యమైపోయినప్పుడు, శ్రామికవర్గ నియంతృత్వం హరించిపోయినప్పుడు పార్టీకూడా హరించుకుపోతుంది.

**5. ఐక్య మనస్కతకు, ముఠాలను అనుమతించని ఐక్యతకు ప్రతిబింబంగా పార్టీ**

ఐక్యత, ఉక్కు శిక్షణ మూలంగా బలీయమైన పార్టీ లేకుండా శ్రామికవర్గ నియంతృత్వాన్ని సాధించడంగాని, నిలబెట్టడంగాని అసాధ్యం. అయితే ఐక్యమనస్కత లేకుండా, పార్టీ సభ్యులందరికీ పూర్తి ఐక్యకార్యాచరణ అలవడకుండా పార్టీలో ఉక్కు శిక్షణ ఏర్పడుతుందనుకొనడం అనూహ్యం. అయితే ఇంతమాత్రంచేత పార్టీలో అభిప్రాయాల సంఘర్షణ వుండనే వుండదనుకోవడం సరికాదు. విమర్శ, అభిప్రాయాలు, సంఘర్షణ అనేవి ముందు వుంటేనే పార్టీలో ఉక్కు శిక్షణ అనేది వుంటుంది. క్రమశిక్షణ 'గుడ్డిది' అనుకోవడం మరీ పొరబాటు. చైతన్యపూర్వకమైన, స్వచ్ఛందమైన అంగీకారం వుంటేనే ఉక్కు శిక్షణ వుంటుంది. ఎందుకంటే చైతన్యపూర్వకమైన క్రమశిక్షణ వల్లనే ఉక్కు శిక్షణ ఏర్పడుతుంది. కాని, అభిప్రాయాల సంఘర్షణ అంతమొందించబడిన తర్వాత, విమర్శ పూర్తయి ఒక నిర్ణయం తీసుకొన్న తర్వాత, పార్టీ సభ్యులందరిలోనూ ఐక్యమనస్కత, ఐక్యకార్యాచరణ తప్పనిసరిగా ఏర్పడాలి. ఇవి లేనిదే పార్టీ ఐక్యత అనూహ్యం. పార్టీ ఉక్కు శిక్షణా అనూహ్యమే.

లెనిన్ ఇట్లా చెప్పారు:

"తీవ్రమైన అంతర్యుద్ధం సాగుతున్న ప్రస్తుత శకంలో కమ్యూనిస్టుపార్టీ మిక్కిలి కేంద్రీకృతమైన పద్ధతిలో నిర్మించబడితేనే, మిలిటరీ శిక్షణను పోలిన ఉక్కు శిక్షణ దీనిలో వుంటేనే, విస్తృతమైన అధికారాలను కల్గివుండి, మొత్తం పార్టీ సభ్యులందరి విశ్వాసాన్ని చూరగొని, శక్తివంతమైన, అధికారయుతమైన సంస్థగా పార్టీ కేంద్రం వుంటేనే తన కర్తవ్యాన్ని నిర్వహించగల్గుతుంది."

(సంపుటి 25, పేజీ 282-83)

నియంతృత్వం సాధించక పూర్వం పోరాటాన్ని సాగించేకాలంలో పార్టీలో వుండవలసిన క్రమశిక్షణ స్థితి ఇది. నియంతృత్వం సాధించిన పిమ్మట పార్టీలో వుండవలసిన క్రమశిక్షణ గూర్చి ఇంకా ఎక్కువగా చెప్పవలసి వుంటుంది.

ముఠాలు వుండటమనేది పార్టీ ఐక్యతకు గాని, పార్టీ ఉక్కు శిక్షణకు గాని సరిపడని విషయం. పార్టీలో ఫ్రాక్షన్లు (ముఠాలు) వుండటమంటే పార్టీలో అనేక కేంద్రాలు వుండటమన్నమాట. పార్టీలో అనేక కేంద్రాలు వుండటమంటే పార్టీలో ఉమ్మడి కేంద్రం లేకపోవడమన్నమాట. ఐక్య మనస్కతను భగ్నం చేయడమన్నమాట. నియంతృత్వాన్ని బలహీనపరచి శిథిలం చేయటమన్నమాట. శ్రామికవర్గ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వాధికార స్వీకారానికి శ్రామిక ప్రజలను నడిపించ నిరాకరించే రెండవ ఇంటర్నేషనల్ పార్టీలకు ఉక్కు శిక్షణ అనేది అవసరమేలేదు. కాబట్టి శ్రామికవర్గ నియంతృత్వాన్ని సాధించి స్థిరపరచుకొనే కర్తవ్యాన్ని భుజస్కంధాలపై వేసుకున్న కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ పార్టీలు మాత్రం ఆ విధంగా 'ఉదారం'గానూ వుండజాలవు. ముఠాలకు స్వేచ్ఛ ఇవ్వడాన్ని అంగీకరించజాలవు. ఐక్య మనస్కతకు చిహ్నం పార్టీ. ముఠాతత్వానికిగాని, అధికార విభజనకు గాని అది పూర్తిగా వ్యతిరేకం.

అందువల్లనే శ్రామికవర్గ నియంతృత్వం విజయం పొందాలంటే ప్రప్రథమ అవసరం పార్టీలో ఐక్యత. శ్రామికవర్గపు అగ్రగామి దళం యొక్క ఐక్యమనస్కత వీటి దృష్ట్యా ముఠాతత్వ ప్రమాదం గూర్చి లెనిన్ మనకు హెచ్చరికచేశారు. 'పార్టీ ఐక్యత' పై మన పార్టీ 10వ మహాసభలో చేసిన ప్రత్యేక తీర్మానంలో ఈ హెచ్చరిక పొందుపరచబడి వున్నది.

అందువల్లనే 'మొత్తం ముఠాతత్వాన్ని రద్దుచేయాలి' అనీ, 'వివిధ వేదికల ప్రాతిపదికపై ఏర్పడిన అన్ని గ్రూపులకు ఎట్టి మినహాయింపు లేకుండా తక్షణం రద్దుచేయాలి' అనీ లేదా 'పార్టీ నుండి బేషరతుగా తక్షణం వెళ్ళగొట్టాలి' అనీ లెనిన్ కోరారు. (పార్టీ ఐక్యతపై అనే తీర్మానం చూడండి)

**6. అవకాశవాద శక్తులను తొలగించడం ద్వారా పార్టీ బలపడుతుంది**

పార్టీలో వున్న అవకాశవాద శక్తులే అందలి ముఠాతత్వానికి మూలం. శ్రామికవర్గం ఏకాకిగా వున్న వర్గం కాదు. పెట్టుబడిదారీ విధానం పెరగడం మూలంగా శ్రామికులుగా మారిన రైతులు, మధ్యతరగతివారు, మేధావులు ఈ వర్గంలో చేరుతూ వుండటం వల్ల సదా భర్తీ అవుతూవుంటుంది. అదేసమయంలో వలస దేశాలను పిండి సంపాదించిన బూర్జువాల అపారలాభాలతో ఒళ్ళుపెంచుకొన్న కార్మికవర్గపు ఉన్నతశ్రేణి ముఖ్యంగా ట్రేడ్ యూనియన్ నాయకులూ, పార్లమెంటు సభ్యులూ పతనోన్ముఖులవుతారు.

ఏదో ఒక రూపంలో ఈ పెటీ-బూర్జువా గ్రూపులన్నీ పార్టీలో జేరి దానిలో ఊగిసలాటను అవకాశవాద భావాలనూ, నిరుత్సాహ, అనిశ్చియభావాలనూ ప్రవేశపెడతాయి. ప్రధానంగా అవే పార్టీలో ముఠాతత్వానికి, విచ్ఛిన్నతకూ మూలంగా వుంటాయి. పార్టీ లోపలనుండే చిందరవందర చేయడానికీ, చెడగొట్టడానికీ మూలంగా వుంటాయి. ఇటువంటి "మిత్రులను" తన వెనుకతట్టున పెట్టుకొని సామ్రాజ్యవాదంతో పోరాడటమంటే ముందు, వెనుకరెండుతట్టుల నుండి కాల్చబడే తుపాకి గుండ్ల మధ్య నిలబడటమన్నమాట. కాబట్టి సామ్రాజ్యవాదంతో జయప్రదంగా పోరాటం సాగించాలంటే, మొట్టమొదటి షరతు పార్టీలో ఇటువంటి శక్తులన్నింటికి వ్యతిరేకంగా నిర్దాక్షిణ్యమైన పోరాటాన్ని సాగించడం, పార్టీ నుండి వారిని వెళ్ళగొట్టడం అవసరం.

పార్టీలోనే సిద్ధాంత రంగంలో పోరాడటం ద్వారా ఈ అవకాశవాద శక్తులను "ఓడించగలం" అనుకునే సిద్ధాంతం, ఒకే పార్టీ పరిధిలోనే ఈ శక్తులను "అతిక్రమించవచ్చును" అనే సిద్ధాంతం కుళ్ళు సిద్ధాంతం; ప్రమాదకరమైన సిద్ధాంతం; పార్టీని పక్షవాతానికీ శాశ్వత అశక్తతకూ లోనుగావించే సిద్ధాంతం; పార్టీని అవకాశవాదానికి గురిచేసే సిద్ధాంతం; శ్రామికవర్గానికి ఒక విప్లవ పార్టీ లేకుండా చేసే సిద్ధాంతం. సామ్రాజ్యవాదులతో జరిపే పోరాటంలో శ్రామిక వర్గానికి దాని ప్రధాన ఆయుధం లేకుండా చేయడం. తన బలగాలతో మార్టోవ్, డాన్‌ల వంటివారు, పోట్రినోవ్, అక్జిల్‌రాడ్‌ల వంటివారు గనుక వుంటే పార్టీ రాజమార్గాన్ని ఎక్కివుండేదికాదు; అధికారాన్ని స్వాధీనపర్చుకుని శ్రామికవర్గ నియంతృత్వాన్ని ఏర్పరచగలిగివుండేది కాదు. అంతర్యుద్ధం నుండి జయప్రదంగా బైటపడేదీకాదు. సకాలంలో తనలోని అవకాశవాదపు కశ్మలాన్ని కడిగివేసుకోవడం వల్లనే, తన బలగాల నుండి పార్టీని రద్దుచేయగోరేవారినీ, మెన్షివిక్కులనూ వెళ్ళగొట్టడం వల్లనే ప్రప్రధానంగా పార్టీ తనబలగాల్లో ఆంతరంగిక ఐక్యతనూ, నిరుపమాన కట్టడినీ సాధించగలిగింది. అవకాశవాదులనూ, సంస్కరణవాదులనూ, సాంఘిక-సామ్రాజ్యవాదులనూ, సాంఘిక-దురహంకారులనూ, సాంఘిక-దేశభక్తులనూ, సాంఘిక-శుష్కశాంతివాదులనూ బయటకు వెళ్ళగొట్టడం ద్వారానే శ్రామికవర్గ పార్టీలు అభివృద్ధియై బలపడతాయి. తన నుండి అవకాశవాద శక్తులను బయటకి పంపి వేయడం ద్వారానే పార్టీ బలపడుతుంది. ✦

## బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాల్లో రామ మందిర నిర్మాణం ఒక ఆయుధం
## అయోధ్య పేరుతో హిందుత్వ భావజాలాన్ని రెచ్చగొట్టే చర్యలను ఓడిద్దాం

గత 3 దశాబ్దాలుగా సంఘ్ పరివార్ పని, ఆలోచన ఫలించి 2014లో కేంద్రంలో అధికారం దక్కింది. దానిని కాపాడుకోవాలి. స్థిర పరచుకుని తమ దీర్ఘకాలిక ప్రణాళికను అమలు చేయాలి. 1980లో ఏకాత్మతా రథయాత్ర, 1989లో లేవనెత్తిన రామ జన్మభూమి వివాదం, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత, 2001 గుజరాత్ మారణకాండ అన్నీ ఆర్ఎస్ఎస్ గైడెన్స్‌లో బీజేపీ కేంద్ర నాయకత్వం అమలు చేసినవే. ఇందులో బాబ్రీ మసీదు విధ్వంసం భౌతికంగా కనబడే కూల్చివేత. సమాజంలో చీలికలు, బతుకుభద్రత, విలువల విధ్వంసం లాంటివి తక్షణ ప్రాణనష్టం, ఆస్థినష్టం కన్నా ఎంతో ప్రాధాన్యతగల మానవ సంబంధాలతో ముడిపడిన అంశాలు. ప్రజలు జీవన్మరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతూంటే వారంతా దైనందిన సమస్యల పరిష్కారానికి పోరాట మార్గం చేపట్టకుండా చూడడంతో పాటు ఎప్పటికీ ప్రజల భావోద్వేగాలు, మనోభావాలు తమకు అనుకూలంగా ఉండేలా అణచి ఉంచడం నేటి పాలకులకు అవసరం. అందుకే అయోధ్య వివాదాన్ని మళ్ళీ మళ్ళీ రెచ్చగొడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, అవినీతి, అభివృద్ధి నిరోధక విధానాలు ఫలితంగా దేశ ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. అవినీతి లేని పాలన, సుపరిపాలన, అభివృద్ధి, దేశ గౌరవం లాంటి నినాదాలతో కార్పొరేట్ శక్తుల అండదండలతో గెలిచి అధికారంలోకి వచ్చింది మోదీ ప్రభుత్వం. గత నాలుగున్నరేళ్ళ పాలనలో ఆ వాగ్దానాలు, నినాదాలు ఆచరణ రూపం దాల్చ లేదు సరికదా అదే రకమైన అవినీతి, దుష్టపాలనతో పాటు తిరోగమన రాజకీయాలు ప్రాభల్యం వహించి సమాజాన్ని వెనక్కినడిపేందుకు, సమాజాన్ని చీల్చేందుకు ఒక్కమాటలో నిర్మాణమైన పురోగామి చారిత్రకాంశాలన్నింటినీ ధ్వంసం చేసేందుకు కంకణం కట్టుకుని 'రామరాజ్యం' పేరుతో సంఘ్ పరివార్ ఎజెండాను అమలు చేస్తున్నది. విదేశాల నుండి అక్రమ నిల్వలు తేలేదు. 2 కోట్ల మందికి (నిరుద్యోగులకు) ఉద్యోగాలివ్వలేదు. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా విఫలమయ్యాయి. అయ్యుష్మాన్ భారత్, బేటాబచావ్, సబ్‌కాసాత్‌లు ప్రజలకు చేరువకాలేదు. గంభీరోపన్యాసాలకు పరిమిత మయ్యాయి. వీటికి తోడు పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీల ద్వారా బడుగు ప్రజల ఆర్థిక వ్యవస్థనే చిన్నాభిన్నం చేయడంతో ప్రజలలో వ్యతిరేకత వచ్చింది. రాజ్యాంగ వ్యవస్థలు, ఉన్నత విద్యా సంస్థలు, న్యాయవ్యవస్థ, కేంద్ర నేరపరిశోధనా సంస్థలు (సీబీఐ) కేంద్ర ఆర్థిక రంగంలో కీలకమైన పాత్ర నిర్వహించే ఆర్‌బీఐ లాంటి వాటిల్లోకి ఆర్ఎస్ఎస్ అనుకూల శక్తులను చొప్పించడం చేసారు. పాలనా విధానాల్లో పారదర్శకత లేకుండా చేయడంతో అవిశ్వాసం నెలకొన్నది.

నాలుగున్నరేళ్ళలో ప్రజలకు ఏమీ చేయని, ప్రభుత్వ ప్రచార మాధ్యమాలను తమ చేతుల్లో పెట్టుకొని తిరోగామి భావజాలాన్ని, అభివృద్ధి లేకున్నా అభివృద్ధి జరిగిపోయినట్లుగా అబద్ధాలను ప్రచారహోరెత్తించారు. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో అనీల్ అంబానీకి లాభాలు చేకూర్చి అవినీతికి పాల్పడ్డారు. పీడిత ప్రజలల్లోని వివిధ సెక్షన్లపై వరుస దాడులు చేసారు. వారికి మద్దతునిచ్చి నందుకు, పాలకుల అసహనాన్ని ప్రశ్నించినందుకు ప్రజాస్వామిక శక్తులను హత్యలు చేసారు. జైళ్ళలో నిర్బంధించారు. న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేసి బీజేపీ నాయకత్వం అన్ని కేసుల నుండి తప్పుకున్నారు. అలాగే కులమత విద్వేషాలు రెచ్చగొట్టి, దళితులు, ముస్లింలపై హింసా దౌర్జన్యాలకు పాల్పడ్డారు. ప్రజలు కఠినమైన ఈ దారుణ పరిస్థితుల్ని ప్రత్యక్ష అనుభవంతో గ్రహించారు.

ఎన్నికల కోసం ఇచ్చిన అభివృద్ధి నినాదం బీజేపీకి ఎజెండానే కాలేదని స్పష్టమయి పోయింది. దేశానికి రక్షకులుగా, దేశభక్తులుగా, అఖండ భారతనిర్మాణం చేసే ఏకైక శక్తులుగా, నూతన భారతాన్ని, నిర్మాణం చేస్తాం అంటే ప్రజలు ఇంకా నమ్మే స్థితి లేదు. ఆవు మాంసం కలిగి ఉన్నందుకే ఉత్తరప్రదేశ్‌లో అఖ్లాక్‌ను హత్య చేశారు. పీడిత ప్రజల్లో ముఖ్యంగా మైనారిటీకి చెందిన ముస్లిం మతస్థులు, ఆదివాసులు, దళితులు, వెనకబడిన కులాలకు చెందిన ప్రజలు గొడ్డు మాంసం తింటారు. ప్రపంచమంతా తింటారు. ప్రజల ఆహారపు అలవాటు, అటువంటి సున్నితమైన విషయాలను నియంత్రించాలనుకుంటే, ఆయా సెక్షన్ల ప్రజల జీవన విధానాన్ని, సంస్కృతుల్ని మార్చాలను కుంటే, అది వివిధ కులాల, మతాల, సంస్కృతులను అవమాన పరచడం అవుతుంది. సామాజికంగా విభజనకు, ఘర్షణకు అంతిమంగా సామాజిక అశాంతికి, అరాచకానికి దారితీసి గత కాలపు అనాగరిక దశకు నెట్టివేస్తుంది. చరిత్ర దీనిని అనుమతించదు. పురోగామి చరిత్రకు ఆటంకంగా ఉన్న తిరోగామి శక్తులను నూతన సామాజిక శక్తులు అడ్డుకుంటాయి. ఎదిరించి పోరాడుతుతాయి. రాజ్యం తమ చేతిలో ఉన్నంత మాత్రాన హిందుత్వ శక్తులు చరిత్రను వెనక్కి మరలించ లేవని గ్రహించడం మంచిది. సామ్రాజ్యవాదం తమ ప్రయోజనాల కోసం భూస్వామ్య దళారీ శక్తులతో కలిసి ఫాసిజాన్ని తీసుకురావాలని అధికారాన్ని కాపాడుకోవాలని భరితెగిస్తే మాత్రం ఆ దుష్ట శక్తులన్నింటికి అంతిమఘడియలు సమీపించినట్లే. ఇది ఎన్నికల సమస్య మాత్రమే కాదు. ఎన్నికల్లో పాల్గొనే, పాల్గొనని ప్రజలందరి ఉమ్మడి సమస్య. సామాజిక విప్లవాలకు దారితీసేంత తీవ్రమైన సమస్య. ఈ గ్రహింపు ఉండబట్టే ఆయా సెక్షన్ల ప్రజలు అర్థమయిన మేరకు ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. బీజేపీ

పాలనకు అంతం పలుకుతారు. ఇదే రేపు 2019 సాధారణ ఎన్నికల్లో పెద్ద ఎత్తున జరుగుతుందని హిందూ మతోన్మాదులు భయపడుతున్నారు. అందుకే మరింత వేగంగా, ఉద్ధృతంగా, ఉన్మాదంతో విలువల్ని మంటగలిపి, సమాజాన్ని చీల్చి హిందూ మెజారిటీ బలంతో ఎన్నికల్లో గెలవడానికి మత రక్కసి కోరలు నూరుతున్నారు. ఆ కుట్రతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే మతోన్మాద ఎజెండా మీద దృష్టి పెట్టింది సంఘ్ పరివార్.

గుజరాత్‌లో ముస్లింల ఊచకోత తర్వాత హిందూ, ముస్లిం విభజన సృష్టించిన నరేంద్రమోడీ దేశంలో అధికార పీఠాన్ని చేజిక్కించుకున్నాడు. నేడు మరల అదే రకమైన విభజనకు వాళ్ళు రామ మందిర నిర్మాణంను ముందుకు తెస్తున్నారు. ఈ సాధారణ ఎన్నికల్లో మరో సారి గెలిచి అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలనుకుంటున్నారు. అందుకే తొందరపడుతున్నారు. ఈ అవకాశం జారవిడుచుకుంటే వారు వేసుకున్న పథకాలన్నీ నీరుగారిపోతాయి. రేపు రేపు మతోన్మాదంతో ఓట్లను రాబట్టుకునే ట్రిక్కు పనికి రాకుండా పోతుంది. ఆ ఉన్మాదం మీదనే నిలిచిబతుకుతున్న మత సంస్థ ఆర్ఎస్ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. అందుకే ఎంతకైనా తెగించడానికి సిద్ధపడుతున్నారు. రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా శాంతియుతంగా జరుగుతాయన్న గ్యారంటీ లేదు. ఒకవేళ అవి ప్రశాంతంగా ముగిసినా, వారి పథకాలు ఫలించకపోతే తర్వాత వారు సృష్టించబోయే విధ్వంసం చిన్న మోతాదులో మాత్రం ఉండదు. రాబోయే ప్రమాదాన్ని గుర్తించి అన్ని సెక్షన్ల ప్రజలు ఐక్యంగా వారిని ప్రతిఘటించడానికి అన్ని విధాల సిద్ధపడాలి. తమ కాలి కింద నేలను, బతుకు తెరువును, జీవన భద్రతను కోల్పోతున్న ఆదివాసులు, వివక్షతకు, పేదరికానికి, వలస బతుకు తప్పనిసరియైన దళితులు, ఆత్మ రక్షణకు, మాన రక్షణకు కరువైపోయి కడతేర్చబడుతున్న జనాభాలో సగమయిన మహిళలు, ఇంకా వెనుకబడిన కులాలు, మైనారిటీ మతాల, జాతుల అభాగ్యులుగా అన్ని సెక్షన్ల బతుకులు భారమైపోతున్నాయి.

ఎన్నికల ఎత్తుగడగా మరల ప్రచారంలోకి వచ్చిన అయోధ్య వివాదంకు 2018లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో స్పందన కరువయ్యింది. కాబట్టి 2019 సాధారణ ఎన్నికల్లో నినాదంగా కాకుండా నిర్మాణయుతంగా, భౌతికదాడుల రూపంలో విధ్వంసకర చర్యలకు పాల్పడే సూచనలు కనబడుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు ఆలస్యాన్ని భరించలేకపోయారు. ఆర్ఎస్ఎస్ కోరుకున్న విధంగా దేశ ఉన్నత న్యాయస్థానం పని చేయలంటున్నారు. తీర్పు వచ్చాక అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామని తమ శక్తులకు హామీ ఇస్తున్నారు తీర్పు తమకు అనుకూలంగా ఉంటే సరే లేకున్నా ఏం చేయగలరో సూచిస్తున్నారు. మరి కొందరు ఇది విశ్వాసాల సమస్య అని, ఇందులో కోర్టు తీర్పును ఆమోదించమని హెచ్చరిస్తున్నారు. ఇంకా లోతుల్లోకి పోతే భారతదేశం హిందువులది. హిందువులందరి తరపున మాట్లాడగలిగేది సాధువులే. చివరాకరికి చెప్పొచ్చే దొక్కటే సంఘ్ పరివార్ మాత్రమే అన్నింటిని నిర్ణయించాలి. ఇది వారి అంతిమ విశ్వాసం. వారి ఆలోచనల తీవ్రత, ఆలోచనా పరంపర క్రమం చూస్తే మాత్రం మరోలా అర్థం కావడానికి ఆస్కారమే లేదు.

బ్రాహ్మణీయ హిందుత్వాన్ని రెచ్చగొట్టి మెజారిటీ హిందూ ఓట్లను చీల్చేందుకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ రామమందిరం విషయంతో పాటు అనేక అంశాలను మాట్లాడినప్పటికి, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 74 సభలు నిర్వహించినా, ఫలితాలు వ్యతిరేక దిశగా రావడంతో సంఘ్ పరివార్ ఆలోచనల్లో మార్పు వచ్చింది. సంత్ సాధువులు రామమందిరం నిర్మాణాన్ని సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయి గనుక 2025 నాటికి పూర్తిచేయాలని ఒక మాటగా అంటున్నారు. ఇందులో ఎంత నిజం ఉందో, ఎంత మాయపుచ్చడం ఉందో వేచి చూడాల్సిందే.

వారి ప్రణాళికలో భాగంగా వారణాసిలోని జ్ఞాన్ వ్యాపి మసీదును కూల్చి విశ్వనాథాలయం నిర్మించడం, ఢిల్లీలో జుమ్మ మసీదును కూడా కూలుస్తామని అంటున్నారు. బెంగాల్‌లో తలపెట్టిన రథయాత్ర లక్ష్యం కూడా మత విద్వేషాలు రెచ్చగొట్టటమే. శబరిమలలోకి 11 నుండి 50 ఏళ్ళలోపు మహిళలను ప్రవేశించకుండా చేస్తున్నారు. రాజ్యాంగంలోని సమానహక్కులు (ఆర్టికల్ 14,15), అస్పృశ్యత నిర్మూలన (ఆర్టికల్ 17)లకు వ్యతిరేకంగా ఉన్న కేరళ ఆలయాల చట్టంను కోర్టులో మహిళలు సవాల్ చేసారు. సుప్రీంకోర్టు బహిష్టు అపవిత్రం కాదని స్త్రీ, పురుషులిద్దరికి దేవున్ని ప్రార్థించుకునే హక్కు ఉందని చెప్పింది. బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ 'హిందూ' స్త్రీలచేతనే నిరసన ప్రదర్శనలు, అలజడులు సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయాలు నడుపుతున్నారు. దేవుళ్ళను సాధనంగా వాడుకోవడం, మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం, సమాజంలో కల్లోలం సృష్టించి భిన్నమతాల మధ్యనున్న సామరస్యాన్ని మంట గలిపి, రెండు మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల్ని చీల్చి దాడులు, ప్రతిదాడులు పేరిట జన హననం గావిస్తూ తమ మనుగడను కాపాడుకునే మతోన్మాదశక్తులు ముఖ్యంగా హిందూ మతోన్మాదులు మతాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. ఇదే వీరి గత చరిత్ర, వర్తమాన చరిత్ర, వీరి పార్టీకి ప్రజల మౌలిక సమస్యలు పట్టవు. ప్రజలు వాటి గురించి ఆలోచించకుండా పోరాడకుండా చేయడానికి మతం మత్తులో తమ చెప్పు చేతల్లో ఒదిగి, అణగిమనిగి ఉండాలి.

గత 3 దశాబ్దాలుగా ముస్లింలపై హిందువులు దాడులు చేయడం కారణంగా ముస్లిం ప్రజల్లో అభద్రతా భావం చోటు చేసుకున్నది. ప్రధాన స్రవంతి నుండి దూరం చేయబడుతున్నామని భావిస్తున్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు దిగజారిపోతున్నాయి.

**(మిగతా 23వ పేజీలో....)**

# అమరులకు జోహార్లు

## సీనియర్ మహిళా కామ్రేడ్ నిడికొండ ప్రమీల

## (శారద, మీనా, జిలానీబేగం)

కామ్రేడ్ ప్రమీలను 2018 అక్టోబర్ 12న ఏఓబీలోని మల్కన్‌గిరి జిల్లా, కటాఫ్ ఏరియాలో పోలీసులు అరెస్టు చేసి బూటకపు ఎదురు కాల్పులు పేరిట హత్య చేసారు. 23 సం။ల సుదీర్ఘ విప్లవ జీవితం ఆమెది. 41 సం။ల క్రితం తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బచ్చన్న పేట మండలం పోచన్న పేట గ్రామంలో దిగువ మధ్యతరగతి కుటుంబంలో ఐదుగురిలో చివరి సంతానంగా జన్మించింది. నాటి వీర తెలంగాణ పోరాటం నుండి నేటి మావోయిస్టు ఉద్యమం వరకు ఆ గ్రామ ప్రజలు విప్లవోద్యమంలో భాగం పంచుకుంటూనే ఉన్నారు. కామ్రేడ్ ప్రమీల అన్నావదినలు గొర్రె పోచన్న, భారతక్క మన పార్టీ అమరులు.



కామ్రేడ్ ప్రమీల 1995 చివరిలో విప్లవ జీవితాన్ని ప్రారంభించింది. మొదట స్థానిక చేర్యాల ఏరియా దళ సభ్యురాలుగా ఒక సం॥ పనిచేసింది. తర్వాత నెక్కొండ ఏరియా దళంలోకి మారింది. 1997లో ఎన్‌టీఎఫ్‌డీ మొదటి పీఎల్ సభ్యురాలుగా బదిలీ అయ్యింది. 1998లో అనారోగ్యానికి గురై హాస్పటల్‌కు వెడుతున్న క్రమంలో అరెస్టయ్యి 8 నెలలు జైలు నిర్బంధాన్ని అనుభవించింది. 1999 నుండి ఏటూరు నాగారం దళంలో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నది. 1999 జూన్‌లో పార్టీ అనుమతితో తను ఇష్టపడిన కామ్రేడ్‌ను వివాహం చేసుకుంది. 2000 సం॥లో ఏరియా కమిటీలోకి ప్రమోట్ అయ్యింది. 2001లో అదే ఏరియాలో ప్రత్యేక మహిళా దళానికి కమాండర్‌గా నియమించబడింది. ఆర్గనైజేషన్ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల, మహిళల సమస్యలను చొరవతో పరిష్కరించింది. 2003లో మహదేవ్‌పూర్ ఎల్ఓఎస్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టింది. 2005లో తీవ్ర అనారోగ్యం కారణంగా హాస్పటల్‌కు వెడుతుండగా విజయవాడలో ఎస్ఐబీ పోలీసులు అరెస్టు చేసారు. చిత్రహింసలు పెట్టి 16 నెలలు జైలులో నిర్బంధించినా మొక్కవోని ధైర్యంతో జైలులో కూడా పోరాటాలు నిర్వహించింది. జైలు నుండి విడుదలై వచ్చాక కేకేడబ్ల్యు డివిజన్‌లో ఉత్సాహంగా పనిచేసింది.

2008లో తన సహచరుడుతో కలిసి ఏఓబీ ఉద్యమంలో భాగంగా పనిచేయడానికి సిద్ధపడింది. 2009 ప్రారంభంలో మల్కన్‌గిరి డివిజన్‌లోని పొడియా ఏరియా కమిటీలో చేరి, జిల్లా ఉద్యమంలో భాగమై డీవీసీఎమ్‌గా కోఆప్ట్ అయ్యింది. అక్కడే 2015 చివరి వరకు పొడియా ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేసింది. స్థానిక భాష నేర్చుకుని ఒడిశా ప్రాంతంలో ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించింది.

*శీలకోటలో ఉద్యమాన్ని పునర్నిర్మించిన మీనా:*

5సం॥ల క్రిందట ప్రచార వారోత్సవాల సందర్భంగా కలిమెల బ్లాక్ నుండి వచ్చిన సీఎన్ఎమ్ ప్రచార దళం శీలకోట గ్రామంలో మీటింగు జరిపి దగ్గరలోనే ఒకచోట నిద్రపోయారు. అర్ధరాత్రి పూట పోలీసులు దాడిచేసి నిరాయుధులైన పిల్లలపై కాల్పులు జరిపి 16 మందిని పాశవికంగా హత్యచేసారు. అందులో 11సం॥ల బాలిక కూడా ఉందని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఏకే 47 ఆయుధాన్ని ఉంచి డీవీసీఎమ్ చనిపోయినట్లు ప్రకటించారు. ఆ ఘటన తాలూకు వాస్తవాలను మీనా బయటి ప్రపంచానికి వెలుగుచూసేలా చేసింది. పోలీసులు సృష్టించిన భయభీతావాహ వాతావరణం నుండి ప్రజల్ని బయటపడవేసింది. ఐక్యంగా ప్రతిఘటించేందుకు సిద్ధపరిచి ఇన్‌ఫార్మర్ల మీద చర్య తీసుకుంది. ఒక ఇన్‌ఫార్మర్ ద్వారా శత్రువును రప్పించి ఆంబుష్‌లో ఇరికించి దెబ్బకొట్టడంలో కీలక భూమికను ప్రదర్శించింది. శీలకోట అమరులకు స్థూపం నిర్మించి చుట్టూ పండ్లు మొక్కలు నాటి తోటను తయారు చేసుకున్నారు ప్రజలు.

ఉద్యమం పట్ల అంచంచల విశ్వాసంతో పనిచేసిన మీనా ఎడల ప్రజలకు, కేడర్‌కు అపార విశ్వాసం ఉండేది. ఆమె ఎక్కడ ఉన్నా అనేక మంది ఆమె చుట్టూ ఉండేవారు. అందరి అవసరాలను పట్టించుకుని, సమస్యలను పరిష్కరించేది. ఆమె చొరవ, పట్టుదల, ఉత్సాహం రాంగూడ అమరుల (31 మంది) సంస్మరణ సభల సందర్భంగా కూడా కనబడింది. సీనియర్ కామ్రేడ్ ప్రమీల అమరత్వం పార్టీకి తీరని లోటు.

2016లో కా॥ ప్రమీల ఎమ్‌కేవీ డివిజన్‌కు బదిలీ అయ్యి 2017 వరకు పెదబయలు ఏరియాలో పనిచేసింది. 2017 నుండి డీవీసీ సెక్రటరేట్ సభ్యురాలుగా డివిజన్ ప్రజారంగం బాధ్యతలు నిర్వహించింది.

అక్టోబర్ 12న ఉదయం 6 గం॥లకు ఒంద్రుపల్లి వద్ద పోలీసులు దళానికి అతి సమీపం వరకు వచ్చి రాపిడ్‌గా జరిపిన కాల్పుల్లో కా॥ ప్రమీల గాయపడింది. తర్వాత ప్రమీలను పట్టుకుని కాల్చి చంపాడు. ఆ సందర్భంగా ప్రజలకు, పోలీసులకు మధ్య తీవ్రమైన ఘర్షణ జరిగింది. గ్రామంపై, ప్రజలపై పోలీసులు కాల్పులు జరిపారు. ప్రజలు కూడా కాల్పులను లెక్క చేయకుండా రాళ్ళతో ప్రతిఘటించి 11 మంది గ్రేహౌండ్స్ పోలీసులను గాయపరిచారు.

కామ్రేడ్ ప్రమీల 23 సం॥ల విప్లవ జీవితంలో తెలంగాణ, ఏఓబీలలో వివిధ ఏరియాలలో వివిధ రకాల బాధ్యతలను నిర్వహించింది.

కామ్రేడ్ ప్రమీలకు వినమ్రంగా జోహార్లర్పిద్దాం!

# డీకే జోన్ మిలటరీ శిక్షకుడు కామ్రేడ్ తాతి భీమా (సూర్య)కి జోహార్లు

కామ్రేడ్ సూర్య దక్షిణ బస్తర్ డివిజన్, సుక్మా జిల్లా కుంటా తాసీల్, గగన్‌పల్లి గ్రామంలో మధ్యతరగతి దొర్ల కుటుంబంలో 32 సం॥ క్రితం పుట్టాడు.

కా॥ సూర్య తల్లి కన్ని, తండ్రి కన్నాల్ వారికి నల్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కా॥ సూర్య తండ్రి వ్యవసాయంతో పాటు పోస్టుమేన్‌గా గవర్నమెంట్ ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు. కా॥ సూర్య పార్టీలోకి వచ్చిన కొన్ని రోజులు తరువాత తండ్రి అనారోగ్యంతో చనిపోయాడు. తన తమ్ముడు కా॥ దూలని 2007లో సల్వాజుడుం గూండాలు పట్టుకుని ఎర్రబోర్ క్యాంపులో చిత్రహింసలు పెట్టి చంపి శవాన్ని శబరి నదిలో పడేసారు. సల్వాజుడుం సమయంలో గగనపల్లిలో 300 ఇండ్లు కాల్చివేసారు. బంధువుల్ని కుంట శిబిరంలో 5సం॥లు ఉంచారు.



కా॥ సూర్య 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు కుంటా హాస్టల్‌ల్లో ఉండి చదువుకున్నాడు. చదువు, ఆటలు నేర్చుకోవడంతో పాటు జూడో, కరాటే నేర్చుకోవడంలో ఫస్టు ఉండేవాడు. తబలా, డోలు, హార్మోనియం నేర్చుకున్నాడు. 1995లో బస్తర్ సంబాగ్‌లో జరిగిన సింగిల్ డాన్స్‌లో ఫస్టు వచ్చేవాడు. కా॥ సూర్య వేసవి శెలవులకు ఇంటికి వచ్చినప్పుడు తండ్రి పోస్టుమేన్ కావడంతో ఆయనకి సహాయం చేసేవాడు. ఇంట్లో అన్ని పనుల్లో పాల్గొనేవాడు. ఇంట్లో ఆర్థిక సమస్య వచ్చి 2002లో 10వ తరగతి పూర్తి అయిన తరువాత చదువు ఆపివేసాడు.

కా॥ సూర్య ఇంట్లో తన తల్లిదండ్రులకు పనులలో సహాయం చేస్తూ, గ్రామంలో జరిగే అన్ని రకాల ప్రజల మీటింగ్‌ల్లో పాల్గొనేవాడు. 2004-5 మధ్యలో పంచాయితీ మిలీషియాలో ఉండి పనిచేసాడు. డీఏకేఎమ్ఎస్‌లో ఉండి ప్రజలకు రాజకీయాలు అర్థం చేయించేవాడు. మిలీషియాలో ఉన్నప్పుడు జరిగిన మిలటరీ చర్యల్లో పాల్గొన్నాడు. 2005 డిసెంబర్‌లో బెజ్జి ఎల్ఓఎస్‌లో భర్తీ అయ్యాడు. 6 నెలలు ఎల్ఓఎస్ సభ్యుడుగా, 6 నెలలు ఏరియా ఇన్‌స్ట్రక్టర్ టీంలో ఉండి పనిచేసాడు. పోరాట అవసరాలను బట్టి 2006 జులైలో డివిజన్ కమ్యూనికేషన్‌లోకి బదిలీ అయ్యాడు. 2007 జులైలో డీకే ఇన్‌స్ట్రక్టర్ టీంకి బదిలీ అయ్యాడు. పార్టీ అవసరాల రీత్యా ఏ పనినైనా చేయడానికి సిద్ధంగా ఉండేవాడు. కా॥ సూర్య తన శరీరాన్ని మిలటరీ విన్యాసాలకనుగుణంగా మలుచుకున్నాడు. అందుకు శ్రద్ధ, క్రమశిక్షణ, పట్టుదల, విశ్వాసంలతో కృషిచేశాడు. అలాగే రాజకీయంగా ఎదిగి ఉన్నత చైతన్యాన్ని పొందాడు. అన్ని స్థాయిల కామ్రేడ్స్‌తో కలిసి కమ్యూనిస్టు ఆదర్శజీవిగా మన్ననలు పొందారు. కా॥ సూర్య అమరత్వం పార్టీకి పెద్దనష్టం. కా॥ సూర్య సహచరి, సహ ఇన్‌స్ట్రక్టర్ కూడా అయినా కామ్రేడ్ క్రాంతి పశ్చిమ బస్తర్‌లో జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో అమరురాలయ్యింది. ఆమె మరణ వార్త సూర్యాన్ని చాలా కాలం పాటు బాధించింది. పార్టీ ఇచ్చిన కర్తవ్యపాలనలో నిమగ్నమవుతూ ఆ బాధను దిగమింగేవాడు.

కా॥ సూర్య మిలటరీ పరంగా మిలిటెంట్‌గా ఉండేవాడు. అనేక చర్యల్లో కీలక పాత్ర నిర్వహించాడు. ఎర్రబోరు క్యాంపుపై జరిగిన దాడిలో ఎస్‌పీఓలను శిక్షించడంలో, 2006లో కొత్త చెరువు దగ్గర అంబుష్‌లో మైన్‌పేల్చి 10 మంది పోలీసులను ఖతం చేయడంలో, మిజో పోలీసులపై జరిపిన అంబుష్‌లో ధైర్యసాహసాలతో పాల్గొన్నాడు. ముఖ్యంగా 2008లో జగదళ్‌పూర్ హైవేలో ఒక వాహనంపై దాడిచేసి 8 టన్నుల జిలెటిన్ స్వాధీనం చేసుకున్న ఘటనలో రెక్కీ నుండి ఆ చర్య సఫలం అయ్యేంత వరకు సూర్య కీలక భూమికను నిర్వహించాడు.

**ఆదర్శ మిలటరీ శిక్షకుడు** కా॥ సూర్య దండకారణ్య స్పెషల్ జోన్‌లో 2007 నుండి 2018 చివరి వరకు ఒక దశాబ్ద కాలం పాటు మిలటరీ శిక్షకుడుగా కృషి చేసిన సూర్య మిలటరీకి చెందిన అనేక అంశాలను నేర్చుకోవడంలోను, నేర్పడంలోను, కొత్త వాటిని అర్థం చేసుకుని వాటిపై పట్టు సాధించడంలోను పట్టుదలను నైపుణ్యాన్ని సమాన స్థాయిలో అభివృద్ధి చేసుకున్నాడు. గెరిల్లా యుద్ధ పద్ధతులను, అర్బన్ గెరిల్లా చర్యలకవసరమైన మార్షల్ ఆర్ట్స్‌లోను శ్రమకోర్చి సాధన చేసి పట్టు సంపాదించాడు. మిలటరీ సబ్జక్టులలో పట్టు సంపాదించి, బీఎంసీ, కంబాట్ స్కిల్స్, ఫార్మేషన్స్‌న అంబుష్‌లు, రెయిడ్‌లు, బూబీట్రాప్స్‌ను అర్థం చేయించి కేడర్‌కు విశ్వాసం కల్పించి మంచి ఇన్‌స్ట్రక్టర్‌గా గుర్తింపు పొందాడు. ఆ టీంలో సభ్యుడిగా చేరి, పట్టుదలగా నేర్చుకుని ఆ రంగానికే బాధ్యుడుగా ఎదిగాడు. డీకే జోన్‌తో పాటుగా ఎంఎంసీ, ఏఓబీలకు వెళ్ళి శిక్షణనిచ్చి ఆ జోన్లలోని కేడర్‌కు నాయకత్వానికి విశ్వాస పాత్రుడయ్యాడు. సూర్య శిక్షకుడుగా నిర్వహించిన అన్ని క్యాంపులు నూతనత్వంతోను, క్రమశిక్షణతోను నిర్వహించడంతో కేడరు పట్టుదల, విశ్వాసం, టెక్నిక్‌లను వంటపట్టించుకోవడంతో పాటు బోల్షివిక్ స్పిరిట్‌తో అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేవారు.

కా॥ సూర్య 13 సం॥ల పార్టీ జీవితం చూస్తే కామ్రేడ్స్ అందరితో తొందరగా కలిసిపోయి పనిచేసేవాడు. తను కొత్త కొత్త రాజకీయ, మిలటరీ పుస్తకాలు అధ్యయనం చేసి టెక్నిక్స్ పట్టుకునేవాడు. ఒక సాధారణ ఆదివాసీ కుటుంబం నుండి వచ్చి తక్కువ సమయంలో డీవీసీ స్థాయి వరకు అభివృద్ధి అయ్యి ప్రజలకు సేవ చేసాడు. సూర్య శత్రుఎత్తుగడలలో లోపాలను వెతికి ఎలాగైన శత్రువుని దెబ్బ తీయాలని చర్చించేవాడు. 2018 నవంబర్ 26 ఉదయం సాకిలేరు వద్ద 1200 మంది సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా, గ్రేహౌండ్స్ బలగాలతో జరిగిన ఫైరింగ్‌లో కా॥ సూర్య తన చివరి ప్రాణం పోయేవరకు చివరి తూటావరకు తన తోటి కామ్రేడ్స్‌ను శత్రువు చుట్టువేత మొహరింపు నుండి బయటకు తీసుకు వచ్చాడు. దృఢ సంకల్పంతో కవర్ ఫైరింగ్ చేస్తూ కొంత మంది పీఎల్‌జీఏ సభ్యులను కాపాడే క్రమంలో ఎంతో సాహసంతో పోరాడి ఇద్దరు డీఆర్‌జీ జవాన్లను నేలకూల్చాడు. మరో నలుగురిని గాయపర్చాడు. ఆ భీకర పోరులో తన విలువైన ప్రాణాన్ని ఇచ్చాడు. కా॥ సూర్యతో పాటు సీఎన్ఎం రాజే, మరో 7 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు.

## పీఎల్‌జీఏ యోధ, మహిళా కమాండర్ బందోలక్కే

## (కామ్రేడ్ రోషిణికి) ఎర్రెర్ర దండాలు!

కామ్రేడ్ రోషిణి 2018 నవంబర్ 12వ తేదీన ఛత్తీస్‌గఢ్ ఎన్నికల సందర్భంగా రాజకీయ సైనిక చర్యలో భాగంగా శత్రు బలగాలతో జరిగిన కాల్పులలో అమరత్వం చెందింది. కా.రోషిణి ఒక మంచి యోధ. కాలు ఎముక విరిగిపోయి గాయపడి కూడా కమాండర్ బాధ్యతలలో కాషన్‌లు ఇస్తూ కాల్పులు చేస్తూనే ఉన్నది. శత్రు చేతికి చిక్కకుండా సహచర కామ్రేడ్స్ కా.రోషిణిని సురక్షిత ప్రదేశానికి తీసుకువచ్చారు. కానీ అప్పటికే అధిక రక్తస్రావం జరగడంతో ప్రాణం పోయింది.



36 సంవత్సరాల క్రితం సుక్మా జిల్లా కిష్టారం ఏరియా ఎండాపాడు గ్రామంలో ఒక పేద ఆదివాసీ రైతు కుటుంబంలో లక్కే జన్మించింది. లక్కే తల్లితండ్రులు బందో ఇడిమె, లక్మాల్. కా.రోషిణి చిన్న వయసులో బాలల సంగంలో పని చేయనారంభించింది. పెరిగి పెద్దయిన తరువాత క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంగఠన్‌లో చేరింది. మహిళలపై పితృస్వామ్యానికి వ్యతిరేకంగానే కాకుండా పెద్దాల్, పెత్తందార్లు బలవంతంగా లాక్కున్న భూములు కోసం పోరాడి పేదలకు పంచిపెట్టే కార్యక్రమంలో పాలు పంచుకుంది. ఈ వర్గ పోరాట అనుభవం, చైతన్యం నుంచి 18 సంవత్సరాల వయసులో 2001లో పార్టీలో భర్తీ అయ్యింది. పాయికేగా పేరు మార్చుకున్న కా.రోషిణి సంవత్సరం తరువాత ఆయుధ విభాగానికి 2002లో బదిలీ అయింది. లెక్కలు నేర్చుకుంది. ఆయుధాల తయారీలో నైపుణ్యం సంపాదించింది. క్రమశిక్షణతో సమయపాలనతో ఆ యూనిట్ విశ్వాసం పొందింది. 4సంుులలో రాజకీయ చైతన్యంతో ఎంతో ఎదిగింది. మాడ్ ప్రజలతో కలిసిపోయింది. అక్కడి భాష నేర్చుకుంది. తుపాకులు, బాంబుల తయారీ నేర్చుకుంది. ఈ విభాగంలో పని చేస్తున్న కాలంలోనే తను ఇష్టపడ్డ కామ్రేడ్‌ను వివాహం చేసుకుంది.

కొన్నేళ్ల తరువాత తిరిగి తన ప్రాంతమైన కిష్టారంలో మహిళా సంఘ పనికి బదిలీ అయింది. ఆ పని చేస్తూ పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలిగా ఎదిగి, 2007లో కెఎఎమ్ఎస్ ఏరియా కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికయింది. మూడు సంవత్సరాల అనంతరం సైనిక రంగంలోకి 2010లో కంపెనీ-2కు బదిలీ అయింది. సైనిక రంగంలోకి వచ్చిన నాటి నుంచి తన శక్తి సమర్థతలను పెంచుకునేందుకు కృషి చేసింది. ఈ కంపెనీలో మహిళా కమాండర్‌గా ఉంటూ మహిళా కామ్రేడ్స్‌ను అభివృద్ధి చేయడంలో విశేషంగా పని చేసింది. ఈ క్రమంలో 2015లో బెటాలియన్‌కు బదిలీ అయింది. ఉన్నత ఫార్మేషన్‌కు అవసరం అయిన విధంగా తనను తాను తీర్చి దిద్దుకుంది. బెటాలియన్‌లో చేరిన రెండేళ్లకు 2017లో కంపెనీ పార్టీ కమిటీ (సివైపిసి) సభ్యురాలిగా ప్రమోట్ అయింది. అనునిత్యం కామ్రేడ్స్‌కు రాజకీయాలు చెబుతూ చైతన్యపరిచే కా.రోషిణి క్యాడర్‌ల విశ్వాసాన్ని చూరగొన్నది.

**పీఎల్‌జీఏ యోధ:** 2003లో తాకిలోడ్, 2005 డౌలా, 2011లో డోలా, 2012 షోల్నార్, 2013 నూకనపల్లి, 2014 నెర్లిఘాట్, 2015లో బెజ్జి దగ్గర, 2016 బుర్కపాల్, 2017లో తొండం, కోర్సిపల్లి, 2018 ఫిబ్రవరిలో ఏలోడుమడుగు, మెకపర్రు, తిప్పూరం, మార్చిలో గాజులగట్ట, కోమల్ లాంటి పెద్ద ఘటనలతో పాటు అనేక చిన్న చిన్న మిలటరీ చర్యల్లో క్రియాశీలకంగాను, అస్సాల్ట్ పార్టీలోను పాల్గొని వీరోచితంగా పోరాడి పోలీసులను మట్టిగరిపించింది. 2005లో నారాయణపూర్ జిల్లా డౌలా పోలీసు స్టేషన్ మీద రెయిడ్ నుంచి 2018 నవంబరులో అమరురాలయ్యే వరకు, శత్రువును గడగడలాడించిన బుర్కపాల్ వంటి ఎన్నో సైనిక ఘటనలలో ధైర్యంతో ప్రజాయుద్ధంలో పాల్గొన్న కా.రోషిణి ఒక ఆదర్శ యోధ.

---

## ఒడిశా భూమి పుత్రుడు,

## కామ్రేడ్ శంకర్ మాఝీ (బాదల్, డేవిడ్, వినయ్)కు ఎర్రెర్ర జోహార్లు!



కామ్రేడ్ శంకర్ మాఝీ (బాదల్) ఒడిశా రాష్ట్రం దేవగఢ్ జిల్లా టాంపర్‌సాయి గ్రామంలో ఆదివాసీ కుటుంబంలో జన్మించాడు. గ్రామ ముఖ్యుల కుటుంబం కావడంతో పన్నెండో తరగతి వరకు చదువుకోగలిగాడు. భర్తీ అయిన కా. శంకర్ 2006లో టాంపర్‌సాయి, మేఘపాల్ గ్రామాలలో భూపోరాటం జరిపి, 300 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఒక ప్రజా వ్యతిరేక భూస్వామిని నిర్మూలించారు. ఇందులో అక్కడి దళంతో పాటు కా.శంకర్ గణనీయమైన పాత్ర వహించాడు.

కా.శంకర్ తన 14 సంవత్సరాల విప్లవ జీవితంలో ప్రతి పనిని శత్రువుతో పోరాడుతూనే నిర్వహించాడు. 2004 నుంచి 2010 నవంబర్ వరకు ఎస్‌డిఎస్ డివిజన్‌లో జరిగిన 12 ఎన్‌కౌంటర్స్‌లో కా.శంకర్ చొరవతో శత్రువును ఎదుర్కొని బయటపడ్డారు. 2006లో సంబల్‌పూర్ జిల్లా

జమన్‌కిరా ప్రాంతంలో పిఎల్‌జిఎ జరిపిన ఆంబుష్‌లో ఒక ఎస్‌ఓజి పోలీసు చనిపోగా, 4 ఎస్‌ఎల్‌ఆర్‌లు, 500 తూటాలు స్వాధీనం అయ్యాయి. ఇందులో కా.శంకర్ పాల్గొన్నాడు.

కా. శంకర్ ఎస్‌డిఎస్‌లో ఉన్న ఆరు సంవత్సరాల కాలంలో పథకం ప్రకారం జరిపిన ఆంబుష్‌లో, ఎన్‌కౌంటర్స్‌లో దృఢ సంకల్పాన్ని, సాహసాన్నీ ప్రదర్శించాడు. ఈ ఘటనలలో మన పిఎల్‌జిఏ 15 మంది పోలీసులను మట్టి కరిపించింది. నాలుగు ఎస్‌ఎల్‌ఆర్‌లు, పిస్టల్స్, తూటాలు స్వాధీనం చేసుకుంది. ఈ సైనిక విజయాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన కృషి ఉన్నది. కా. శంకర్ ఒక మంచి డ్రైవర్. 2005-2006లో సప్లయి దళంలో కూడా పని చేశాడు. 2009 చివరిలో కా. శంకర్‌ను ఏరియా కమిటీలోకి తీసుకున్నారు. 2012లో డివిసిఎంగా ప్రమోట్ అయ్యాడు. అడవి, కొండలూ సర్వే చేసి దారులు చేశాడు. ముఖ్యంగా మహానది ఏరియా కమిటీ కార్యదర్శిగా, అక్కడి ప్రజల, కేడర్‌ల విశ్వాసం చూరగొన్నాడు. కా. శంకర్ అనునిత్యం మరొకరి నుంచి నేర్చుకోవడానికి శ్రద్ధ పెట్టేవాడు. కామ్రేడ్ శంకర్ మంచి వక్త. ప్రజలు ఆయనను ప్రేమగా గుర్తు చేసుకుంటారు. ఆర్గనైజర్‌గా, ఎంతో ఓపికగా ప్రజలలో పని చేసాడు. మహానది ఏరియాలో సత్‌కోషియా అభయారణ్యం, విస్థాపన సమస్యకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేయడంపై శ్రద్ధ పెట్టాడు. ఒడిశా నలు మూలలా ప్రజల్లో తనదైన శైలిలో విప్లవ బీజాలు నాటాడు. కామ్రేడ్ శంకర్ సహచరి 2015లో శత్రువుకు సరెండర్ అయ్యింది. పార్టీ మీద, ఆయన మీదా దుష్ప్రచారం చేసింది. దీన్ని గట్టిగా ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డాడు. రెండు సంవత్సరాల తర్వాత కా. వనీలాతో వివాహం చేసుకోవాలని అవగాహనకు వచ్చాడు. కానీ వివాహానికి వారం రోజుల ముందే 2017, సెప్టెంబర్ 10వ తేదీన మెలిషికియా (కందమాల్)లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కా. వనీలా అమరురాలైంది. ఈ విషాదాన్ని రాజకీయ చైతన్యంతో అధిగమించాడు. 2011 నుంచి 2015 చివరి వరకు ఎన్నోసార్లు పై స్థాయి నాయకత్వ కామ్రేడ్స్‌ను శత్రు దాడిని ఎదిరిస్తూ క్షేమంగా గమ్యానికి చేర్చాడు.

2018 మే 13న కందమాల్ జిల్లా సుద్రుకుంప అటవీప్రాంతంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో జరిగిన ఎదురుకాల్పుల్లో కా॥ శంకర్‌తో పాటు మొత్తం ఐదుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు.

పోరాట అనుభవంలో నుంచి ఉద్భవించిన ఒక యువ నాయకుడిని, ఒడిశా భూమి పుత్రుడినీ కోల్పోవడం ఒడిశా ఉద్యమానికి ఒక పెద్ద నష్టం. కామ్రేడ్ డేవిడ్ విప్లవ జీవితం నుంచి స్ఫూర్తి పొందుదాం. ఆ అమరుని స్వప్నాలను నెరవేర్చడానికి చివరి శ్వాస వరకు పోరాడతామని శపథం చేద్దాం.

---

## విస్తరణలో పుష్పించిన పుష్పం కామ్రేడ్ మదన్

కామ్రేడ్ మదన్ నారాయణపూర్ జిల్లా మాతలా బ్లాక్ పంచాయితీ పానీగావ్ గ్రామంలో పగ్నీ దంపతుల నలుగురు సంతానంలో మూడవవాడు. బాలల సంగంలో పని చేసాడు. వయసు పెరిగిన తరువాత 2004లో భర్తీ అయ్యాడు. డౌల ఏరియాలో ఎల్‌జిఎస్‌లో ఆ తరువాత ఇంద్రావతి ఏరియాలో 16వ ప్లాటూన్‌లో పని చేసాడు. అక్కడే పిపిసిఎంగా ప్రమోట్ అయ్యాడు. అనేక సైనిక చర్యలలో పాలు పంచుకున్నాడు. 2010లో ఒడిశా విస్తరణకు వెళ్లాలన్న పార్టీ తీర్మానం వెనువెంటనే ఆమోదించడమే కాకుండా అక్కడ బోలంగిర్, బరగఢ్ వరకు మన పార్టీని విస్తరించడంలో కా.మదన్ ఎంతో కష్టపడి పని చేసాడు. పడకపల్లి లాంటి ఎన్నో ఎదురుకాల్పుల ఘటనలలో, సపముడి ఆంబుష్ వంటి సైనిక చర్యలలోనూ పాల్గొన్నాడు. మహాసముంద్ దళానికి కమాండర్ బాధ్యతలు నిర్వహించాడు. 2010 ఫిబ్రవరిలో మహాసముంద్ ఏరియా కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు. 2014లో కా.మదన్‌ను డివిసిలోకి తీసుకున్నారు. 2015లోజరిగిన బిబిఎమ్ డివిజన్ మహాసభలో, ఒడిశా రాష్ట్ర మహాసభలో కా.మదన్ ప్రతినిధిగా పాల్గొన్నాడు. 2018లో కెకెబిఎన్‌కు బదిలీ అయ్యాడు. అక్కడకు వెళ్లిన కొద్ది రోజులకే కందమాల్ జిల్లాలో సుద్రుకుంప అడవిలో మే 13వ తేదీన శత్రువుతో జరిగిన హోరా హోరీ సమరంలో అమరత్వం చెందాడు. ఇదే ఎన్‌కౌంటర్‌లో అమరులైన ఏసీఎమ్ భీమా, పార్టీ సభ్యులు రాధ, శీలాలు కూడా దండకారణ్య ప్రాంతం నుండి విస్తరణలో భాగంగా ఒడిశాకు వెళ్ళినవారే.



## పూసుబాక నుంచి డుడుకమల్ వరకు సాగిన కామ్రేడ్ సంజీవ్ విప్లవ జీవితం



కామ్రేడ్ సంజీవ్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బాసగూడెం స్టేషన్ పూసుబాక గ్రామ పంచాయితీ చీపురుబట్టి గ్రామంలో ఒక నిరుపేద ఆదివాసీ రైతు కుటుంబంలో జన్మించాడు. తల్లి మాసె వేకో, తండ్రి బండీ దంపతులకు ఐదుగురు సంతానంలో కామ్రేడ్ సంజీవ్ మూడోవాడు. కొంతకాలం పాలేరుగా కూడా ఉన్నాడు. రెండు సంవత్సరాలు మిలీషియాలో పని చేసాడు. 2005 డిసెంబరులో పూర్తి కాలం కార్యకర్తగా మారాడు. దక్షిణ బస్తర్ డివిసి దళంలో 5 సంవత్సరాలు పాటు పని చేసాడు. అక్కడే ఎసిఎంగా ప్రమోట్ అయ్యాడు.

2010 పార్టీ తీర్మానంలో భాగంగా కామ్రేడ్ సంజీవ్ విస్తరణ ప్రాంతానికి బదిలీ అయ్యాడు. ఎటువంటి తటపటాయింపులూ లేకుండా తెలియని ప్రాంతానికి బదిలీ అయిన కామ్రేడ్ సంజీవ్ ఒడిశాలో వివిధ ప్రాంతాలలో బాధ్యతలు నిర్వహించాడు. 2012 మార్చి వరకు బిబిఎమ్ డివిజన్‌లోనే బరగఢ్ ప్లాటూన్‌లో డిప్యూటీ కమాండర్‌గా ఉన్నాడు. ఆ తరువాత బోలంగిర్ ప్లాటూన్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. 2014 మే నుంచి ప్లాటూన్ కమాండర్‌గానూ, ఏరియా కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు. 2015 అక్టోబర్‌లో అతని పనిలో అభివృద్ధి చూసి డివిసిలోకి ప్రమోట్ చేసారు. అప్పటి నుండి బిబిఎం డివిసిలో ఉండి బోలంగిర్ ఏరియా కమిటీ ఇన్‌ఛార్జిగా పని చేసాడు.

దండకారణ్యంలో ఉన్నప్పుడు మూడు ఆంబుష్‌లలో పాల్గొన్నాడు. ఒకటి చారిత్రాత్మకమైన ముకరం ఆంబుష్. ఈ ఆంబుష్‌లో 76 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు చనిపోయారు. మిలీషియాలో ఉన్నప్పుడు బాసగూడెం రోడ్‌కు మైను పెట్టి పేల్చిన చర్యలో పాలు పంచుకున్నాడు. అక్కడ ఒక ఎస్ఐ గాయపడ్డాడు. విస్తరణకు వెళ్లిన తరువాత రెండు ఆంబుష్‌లలో పాలు పంచుకున్నాడు. 2018 మే 12వ తేదీన బోలంగిర్‌లో దుడుకమల్ గ్రామంలో పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కా.సంజీవ్ అమరుడయ్యాడు.

---

## విప్లవ విద్యార్థి ఉద్యమ ఆర్గనైజర్, డాక్టర్ కామ్రేడ్ సుంకరి రాజకుమార్ (అరుణ్)కు అరుణారుణ జోహార్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, కుర్నపల్లి గ్రామం వద్ద జులై 24, 2018వ తేదీన నిరాయుధుడుగా ఉన్న కా॥ అరుణ్‌ను తెలంగాణ పోలీసులు పట్టుకొని, కత్తులతో పొడిచి ఆ తరవాత కాల్చిచంపారు.

కా॥ రాజ్‌కుమార్ అలియాస్ అరుణ్ భూపాలపల్లి జిల్లా దూదేకులపల్లి గ్రామం సుంకరి రామక్క -సమ్మయ్య దంపతులకు ఆరో సంతానంగా 35 సంవత్సరాల క్రితం జన్మించాడు. కా॥ రాజ్‌కుమార్ ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. కొన్నాళ్ళు దూదేకులపల్లి గ్రామంలో విద్యా వాలంటీర్‌గా పని చేశాడు. ప్రజల సహకారంతో విద్యా వసతులను మెరుగుపరిచాడు. పిల్లలకు పాఠాలు బోధించడంతో పాటు, గ్రామ ప్రజలకు వైద్య సేవలు కూడా అందించాడు.



దూదేకులపల్లె ప్రతి ఇల్లు విప్లవోద్యమంతో అడుగులు వేసింది. పార్టీ కార్యక్రమాలకు కేంద్ర బిందువు అయ్యింది. కా॥ రాజ్‌కుమార్ కుటుంబం కూడా విప్లవోద్యమంలో భాగమై పని చేసింది. కా॥ రాజ్‌కుమార్‌ను ఆ ఉత్సాహమే విప్లవ కారున్ని చేసింది. బాలల సంఘంలో చేరి చురుకైన పాత్ర పోషించాడు. 8వ తరగతి చదువుతున్న సమయంలోనే పార్టీతో సంబంధం ఏర్పడింది. పార్టీ పట్ల, ప్రజలపట్ల తనకున్న విశ్వాసాన్ని చూసి పార్టీ కొరియర్ బాధ్యతను అప్పగించింది. శత్రువు నిర్బంధాల మధ్య అత్యంత ధైర్యసాహసాలతో శత్రువు కండ్లు కప్పి కొరియర్ పనిని చేశాడు.

2005లో కా॥ రాజ్‌కుమార్ పార్టీ పనులపై కొరియర్‌గా వెళ్తుండగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అనేక చిత్రహింసలు పెట్టి జైళ్ళో బంధించారు. పోలీసుల క్రూర చిత్రహింసల మూలంగా తన రెండు చెవులు వినికిడి శక్తిని కోల్పోయాయి. తన ఎడమ చెయ్యి విరిగింది. అయినప్పటికీ పార్టీ రహస్యాలు మాత్రం చెప్పలేదు. ఒక సంవత్సరం పాటు జైలు జీవితాన్ని అనుభవించాడు. జైల్లో ఏనాడు నిబ్బరాన్ని కోల్పోలేదు.

జైలు నుండి విడుదల అయి వచ్చి 2006 మహాదేవ్‌పూర్ దళంలో 2007లో ప్రొటెక్షన్ ప్లటూన్‌లో చేశాడు. 2008లో ఏటూరునాగారం-మహదేవ్‌పూర్ దళంలోకి బదిలీ చేయడం జరిగింది. 2008 ఆగస్టులో ఏరియా కమిటీ బాధ్యతలు చేపట్టాడు. ఇక్కడే ఒక సంవత్సరం పని చేశాడు.

దండకారణ్యంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మద్దేడు ఏరియాలో ఏరియా కమిటీ సభ్యుడుగా 2010 నుండి 2017 వరకు ఏడు సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించాడు. ఇక్కడి ఉద్యమంలో తన వంతు కృషి చేశాడు. అనేక మంది విద్యార్థులను సంఘటితపరిచాడు.

2017లో కా॥ అరుణ్ నిర్ణయం మేరకే పార్టీ తెలంగాణకు బదిలీ చేయడం జరిగింది. 2017లో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా చర్ల-శబరి ఏరియా కమిటీలో బాధ్యతలు చేపట్టి ఉద్యమ పునర్ నిర్మాణం కోసం పాటుపడ్డాడు. ఇక్కడ కూడా విద్యార్థి సంఘాల బాధ్యతనే తీసుకొన్నాడు. అనేక మంది విద్యార్థులను కలిశాడు. సంఘాల నిర్మాణాల కోసం శ్రమించాడు.

2010లో కామ్రేడ్ నవత (సృజన)ను వివాహం చేసుకొన్నాడు. ప్రజాయుద్ధంలో కలిసి పని చేస్తూ ఒక్కరినొక్కరు అర్థం చేసుకొన్నారు.

2016 మార్చి 1వ తేదీన బొట్టెం గ్రామం వద్ద తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు చుట్టుముట్టి చేసిన దాడిలో కామ్రేడ్ సృజన అమరత్వం చెందింది. కా॥ సృజన అమరత్వం తీవ్రమైన బాధను కల్గించినప్పటికీ వర్గ కసితో ముందుకు సాగాడు.

కా॥ రాజ్‌కుమార్ సౌమ్యుడు, మృదుస్వభావి, అందరితో కలుపుగోలుపుగా ఉండేవాడు. తన క్రింది కేడరుకు క్రమశిక్షణతో పాటు, రాజకీయ, సైద్ధాంతిక అవగాహనను కల్పిస్తుండేవాడు. అమర వీరుల త్యాగాలను ఎత్తిపడుతూ సృజన కలం పేరుతో కవితలు రాస్తుంటాడు. కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడంలో తృష్ణ కలిగిన విద్యార్థిగా, ప్రజలను, క్యాడర్‌ను చైతన్య పరచడంలో రాజకీయ గురువుగా వున్నాడు.

## కామ్రేడ్ జ్యోతికి విప్లవ జోహార్లు

కా॥ జ్యోతి పశ్చిమ బస్తర్ డివిజన్, గంగులూరు ఏరియా పెద్దకొర్మా గ్రామంలో 28 సం॥ల క్రితం పుట్టింది. జ్యోతి తల్లిదండ్రులు పెట్టిన పేరు బుద్రి. జ్యోతి తల్లి గూటో, తండ్రి కోబాల్. జ్యోతికి ఒక చెల్లి, తమ్ముడు ఉన్నారు. జ్యోతి తల్లి 2008లో అనారోగ్యంతో చనిపోయింది. జ్యోతి చిన్నప్పుడు బాలల సంఘంలో పనిచేసింది. తమ గ్రామానికి దళం వచ్చినప్పుడు వారి కోసం బియ్యం, కూరగాయలు సేకరించి తీసుకువచ్చేది. జ్యోతి పాటలు, డాన్స్ చూసి చాలా ఆనందించేది.

కా. జ్యోతి పెద్దయిన తర్వాత కేఏఎమ్ఎస్ సంఘంలో పనిచేసింది. మహిళా సంఘంలో పనిచేస్తున్న క్రమంలో అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, మహిళల సమస్యలను రాజకీయంగా అర్థం చేసుకొని వాటి విముక్తి కోసం 2008 జనవరిలో పార్టీలో పూర్తికాలం పనిచేయడానికి వచ్చింది. జ్యోతి గంగులూరు ఏరియా ఎల్ఓఎస్‌లో, టైలర్ టీంలో 2 నెలలు పనిచేసింది. జ్యోతిని పార్టీ అవసరాల రీత్యా 22 పీఎల్‌కి బదిలీ చేసింది. అక్కడ ఒక సంవత్సరం పనిచేసింది. 2013 డిసెంబర్‌లో జ్యోతిని పీపీసీలోకి తీసుకున్నారు.



కా. జ్యోతి ప్లాటూన్‌లో సెంట్రీ, ఇన్‌స్ట్రక్టర్, డాక్టర్‌గా బాధ్యతలు నిర్వహించింది. జ్యోతి పార్టీలోకి వచ్చి చదువు నేర్చుకున్నది. డాక్టర్ బాధ్యతలు నిర్వహించేటప్పుడు ఇంగ్లీషులో ఉండే మందుల పేర్లను తెలిసిన కామ్రేడ్స్ వద్దకు వెళ్లి అడిగి నేర్చుకునేది. జ్యోతి పీటీ చేయించే సమయంలో కొత్త కామ్రేడ్స్‌కు తెలియనివి చేసి చూపించి నేర్చుకోవడానికి సహాయం చేసేది. జ్యోతి రాజకీయంగా, మిలటరీ పరంగా బాగా కష్టపడి నేర్చుకునేది. జ్యోతి సభ్యుల నుండి నాయకులవరకు అందరితోను ఎంతో కలివిడిగా ఉండేది. అందరితో నవ్వుతూ మాట్లాడేది. జ్యోతి పొట్టిగా చూడ చక్కగా ఉండేది. మెరిసెకళ్ళతో లేడిలా చలాకీగా ఉండేది. కొత్త విషయాలను ఆసక్తిగా విని నేర్చుకునేది. రాజకీయంగా ఎదిగి చైతన్యవంతంగా తనకిచ్చిన బాధ్యతలను నిర్వహిస్తూ ఆదర్శ గెరిల్లాగా క్రమశిక్షణతో 8 సం॥ 22 పీఎల్‌లో పనిచేసింది. నాయకత్వానికి ఆధారపడదగిన మంచి కార్యకర్తగా ఎదిగింది.

కా. జ్యోతి 2017 ఆగస్టులో దర్భ డివిజన్ కట్టకళ్యాణ్ ఏరియా పీఎల్ 31కి బదిలీ అయ్యింది. ఒక సం॥పైగా అక్కడ ప్రజల మధ్య బాధ్యతగా కృషి చేసింది.

2018 నవంబర్ 22న కా. జ్యోతి పనికోసం వెళ్తున్న క్రమంలో పోలీసులు పన్నిన వలలో చిక్కింది. జ్యోతిని పోలీసులు పట్టుకుని ఎన్నో చిత్రహింసలు పెట్టి చంపేసారు. జ్యోతిని ఎన్ని చిత్రహింసలు పెట్టినా పార్టీ రహస్యాలను కాపాడింది. ప్రజలకోసం తన విలువైన ప్రాణాన్ని అర్పించింది.

## ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడిన ఆదివాసీ ఉద్యమ నేత శిడం శంభుకు విప్లవ జోహార్లు



ఆదివాసీ ఉద్యమానికి ఊపిరిపోసి, ఆ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ, ఎదిగి ఎంతో ఆదర్శంగా నిలిచిన కార్యకర్త కా॥ శిడం శంభు. ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ ఉద్యమాలకు పురిటి గడ్డ. కొమురం భీం, రాంజీ గోండ్‌లతో పాటు ఎంతోమంది పోరాట వీరులను కన్న జిల్లా ఆదిలాబాద్. ఈ వీరుల వారసత్వ బాటలోనే కా॥ శిడం శంభు ప్రయాణించాడు. కా॥ శిడం శంభు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం లక్కారం గ్రామ పంచాయితీ పరిధిలోని మత్తడిగూడెంలో అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించాడు. ఆదివాసీ హక్కుల కోసం, చట్టాల కోసం పోరాడుతూ జులై 19, 2018 నాడు అనారోగ్యంతో రాత్రి చివరి శ్వాస వదిలాడు.

1997 జనవరి 29న ఉట్నూర్‌లోని 60 వేల మంది ఆదివాసులతో బ్రహ్మాండమైన ఊరేగింపు, మరియు బహిరంగ సభ జరిగింది. దీనికి కా॥ శిడం శంభు నాయకత్వం వహించాడు. కా॥ శిడం శంభు 1997లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) వ్యవస్థాపకుడుగా పనిచేశాడు. ఆదిలాబాద్ (ఉమ్మడి) ఆదివాసీ ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. ప్రజా సంఘాల, విప్లవ సంఘాల మద్దతును కూడగట్టాడు. ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు 5వ షెడ్యూల్ భూభాగం అంతటా తిరిగి రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమించాడు. 1/70 చట్టాన్ని అమలు చేయాలని పెసా చట్టాన్ని గ్రామ సభల అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేసాడు. 2006 అటవీ హక్కుల చట్టం లాంటి వాటిని సరిగ్గా అమలు చేయాలని పాలకులపై ఒత్తిడి తేవడం కోసం ఆదివాసీ ప్రజలను చైతన్య పరిచి కదిలించాడు.

నిర్వాసిత ఉద్యమంలో కూడా చురుకుగా పాల్గొన్నాడు. 2013న హైదరాబాద్‌లో జరిగిన సభకు అధ్యక్షత వహించాడు. ఆదిలాబాద్ జిల్లాలోని సింగరేణి ఓపెన్‌కాస్టులకు వ్యతిరేకంగా, కవ్వాల్ టైగర్ జోన్‌కు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజల పక్షాన గట్టిగా నిలబడి నాయకత్వం వహించాడు. "రాంచి డిక్లరేషన్" సభలో పాల్గొని ముఖ్య భూమిక వహించాడు. 2004లో చర్చల కాలంలో ఇంద్రవెల్లి వద్ద ఏప్రిల్ 20 నాడు భారీ బహిరంగ సభ జరిగింది. దాదాపు జిల్లా అంతటి నుండి ఒక లక్ష మంది ప్రజలు హాజరయ్యారు. ఆ సభను విజయవంతం చేయడంలో కా॥ శిడం శంభు ముఖ్య పాత్ర వహించాడు. జిల్లా రాయి సెంటర్ అధ్యక్షుడుగా, తుడుందెబ్బ అధ్యక్షుడుగా, ఆదివాసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడుగా కూడా పనిని కొనసాగించాడు.

(మిగతా 46వ పేజీలో....)

పోరాట వార్తలు

# ఏఓబీ పోరాటాలు

## మహిళలపై రాజ్యహింసకు వ్యతిరేకంగా 100గ్రామాల్లో ప్రజలకు మహిళా దినోత్సవ సందేశం

మార్చి 8 సందర్భంగా ఎంకేవీబీ డివిజన్‌లోని పెదబయలు, కటాఫ్ ఏరియాలలో 13 ప్రచార క్యాంపెయిన్ టీంల ద్వారా ప్రచారం, సభలు, ఊరేగింపులు నిర్వహించారు. కలిమెల ఏరియాలో పప్పులూరు, కుర్మనూరులో, అల్లూరుకోటలో ఊరేగింపు, సభలు జరిపారు. పెదబయలు ఏరియాలో కొండ్రు, తల్లాబు, తొల్లాలు, పప్పరమెట్ల, జాడిగూడ పాకెట్‌లలో బ్యానర్లు, ఎర్రజెండాలు ధరించి, ఊరేగింపులు, సభలు జరిపారు. కటాఫ్ ఏరియాలో తాబేరు, జొంత్రి, కొసంపుల్, దార్లబెడ, గురుశెట్టిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చివరలో కటాఫ్‌లో 50 గ్రామాలకు చెందిన 4 వేల మంది ప్రజలతో ఊరేగింపు నిర్వహించి, భారీ బహిరంగ సభ జరుపుకున్నారు. కోరుకొండ ఏరియాలో రోళ్ళగడ్డ, బలపం పంచాయితీలో 30 గ్రామాల ప్రజలు కలిసి దిగవజనబలో 3 వేల మందితో భారీ ఊరేగింపు జరిపి, చివరిగా బహిరంగ సభ జరిగింది. మార్చి నెలంతా సభలు, ఊరేగింపులు జరిగాయి. రాజ్యహింసకు వ్యతిరేకంగా ఐక్యంగా ప్రతిఘటించాలని, స్త్రీ, పురుష సమానత్వం కోసం పోరాడాలని విస్తృతంగా ప్రజల్లో ప్రచారం జరిగింది. 100కు పైగా గ్రామాల్లోని ప్రజలకు ఈ సందేశం అందింది.

## సాయుధ వ్యవసాయక విప్లవ కార్యకలాపాలు

పెదబయలు ఏరియాలోని, చిట్టెంగరువు గ్రామంలో 30-35 కుటుంబాలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామంలో కూలి, పేదరైతాంగం అధికంగానే ఉన్నారు. గ్రామ పెత్తందారు నాయక్ ఆధీనంలో ఉన్న భూమిలో 15 ఎకరాల పొలం, 20 ఎకరాల చెలక భూమిని సంఘం నాయకత్వంలో స్వాధీనం చేసుకొని, భూమిలేని 20 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఆ భూములలో ప్రజలు సమిష్టిగా వ్యవసాయం చేస్తున్నారు.

కోరుకొండ ఏరియాలోని, రోళ్ళగడ్డ ఆదివాసీ గ్రామం. ఈ గ్రామాలపై ఆదివాసేతర పెత్తందారుల, రాజకీయ నాయకుల ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. గ్రామంలోని విప్లవ రైతుకూలీ, విప్లవ మహిళా సంఘాల నాయకత్వంలో 10 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని, భూమిలేని 15 కుటుంబాలకు పంపిణీ చేసారు.

కోరుకొండ ఏరియాలోని, సువ్వపల్లి గ్రామంలో, మొత్తం కువ్వి తెగకు చెందిన ఆదివాసి ప్రజలు నివసిస్తున్నారు.ప్రజలు తెగ పెద్ద నాయక్ ఆధీనంలో ఉన్న అటవీ భూములను, చెరువులను స్వాధీనం చేసుకొని సమిష్టి శ్రమ ద్వారా వాటిని బాగుచేసుకున్నారు. చెరువులో చేపల పెంపకం కూడా చేస్తున్నారు.

కటాఫ్ ఏరియాలోని జొంత్రి గ్రామం బలిమెల రిజర్వాయర్ నీటి అంచున వుండే ఆదివాసీ గ్రామం. డ్యాం నిర్మాణంతో ఇక్కడ సాగుభూములు ముంపుకు గురికావడంతో ప్రజలు నష్టపోయారు. కొంత మంది వలసపోయారు, కొన్ని కుటుంబాలు కూలీ పనులు కోసం వెళ్ళారు. ఆ గ్రామంలో సంఘం బలపడడంతో పెత్తందారులు భయపడి గ్రామాన్ని వదిలి వెళ్లగా, మరికొందరు సంఘానికి లొంగిపోయి గ్రామంలోనే ఉండిపోయారు. పెత్తందార్లకు చెందిన 15 ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని, భూములన్నిటినీ సాగులోకి తెచ్చారు. పండిన పంటను అందరికీ సమానంగా పంచారు. 2 సంııరాలు గడిచిన తరువాత గ్రామంలో మొత్తం భూములను కలిపి, సమిష్టి వ్యవసాయ క్షేత్రంగా మార్చారు.

కటాఫ్ ఏరియాలోని ఒండ్రుపల్లి పంచాయితీ కోడిగొంది గ్రామంలో భూములను సాగులోకి తెచ్చే లక్ష్యంతో శ్రమ సహకార టీంలను ఏర్పాటు చేశారు. విప్లవ భూ సంస్కరణలలో భాగంగా సంఘ నాయకత్వంలో భూమిలేని 7 కుటుంబాలకు 7 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరించి పంపిణీ చేశారు. అదే ఏరియాలో తోటగూడ గ్రామంలో ప్రజలు సమిష్టిగా 3 సంవత్సరాల క్రితం, సాగునీటి కోసం చెక్‌డ్యాంను నిర్మించుకున్నారు. 2018లో ఒక నెల రోజులు సమిష్టిగా భూమి చదును కార్యక్రమం చేపట్టి, 15 ఎకరాలు సాగులోకి తెచ్చి, సమిష్టి వ్యవసాయ క్షేత్రంలో కలిపివేశారు. మర్రిబెడ, కొండంజరి గ్రామాలలో భూమిని చదును చేసి, సాగుకు యోగ్యంగా తయారు చేసి, భూమిలేని 6 కుటుంబాలకు పంపిణీ చేశారు.

శ్రమ సహకార గ్రూపులు ఏర్పడి చేసిన కృషి ప్రజలకు అనేక రకాల ఫలితాలను ఇచ్చింది. వ్యవసాయ ఉపకరణాల సమస్య పరిష్కరించుకున్నారు. పని గంటలు పెంచుకున్నారు. సకాలంలో పంటలు వేసుకున్నారు. దిగుబడి పెరిగింది. వలసలు పోవల్సిన అవుసరం తగ్గింది. అర్థాకలి సమస్య పరిష్కరించుకోగలిగారు. సహకార ధోరణి పెరిగి ప్రజల మధ్య ఐక్యత బలపడింది. 20 గ్రామాలకు సమిష్టి వ్యవసాయక్షేత్రాలు అభివృద్ధి చెందాయి. పంటల మార్పిడి అనుసరిస్తున్నారు. పోడు నుండి బయటకు వచ్చి భూమిని చదును చేసి, నీటిని నిల్వ ఉండే విధంగా సాగు భూములుగా మార్చారు. కూరగాయలు పండిస్తున్నారు. మార్కెట్‌పై ఆధారపడడం తగ్గింది. పశుశాలలు నిర్వహిస్తూ పశునష్టాన్ని తగ్గించుకున్నారు.

## వాకపల్లి మహిళలకు న్యాయం జరగాలనీ, దోషులను శిక్షించాలని పోరాడుతున్న ప్రజలు

వాకపల్లి మహిళలకు న్యాయం జరగాలని విప్లవ మహిళాసంఘం నాయకత్వంలో 2018 జనవరిలో 10 పంచాయితీలకు చెందిన వందలాది గ్రామాల ఆదివాసీ ప్రజలు వాకపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించి, సభ జరిపారు. ఈ ర్యాలీకి 6 వేల మంది ప్రజలు

# పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజాసంఘాలను కాపాడుకుంటున్న రాంగూడ ప్రజలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలో, నాయకత్వ నిర్మూలన లక్ష్యంతో, ఎ.పి గ్రేహౌండ్స్ బలగాలు, ఒడిశాలోని ఎస్.ఒ.జి బలగాలు, బి.ఎస్.ఎఫ్ బలగాలు సంయుక్తంగా, ఆలౌట్ ఆపరేషన్ పేరుతో, 2015 జనవరిలో భారీ సైనికదాడిని ప్రారంభించారు. ఈ దాడిని విజయవంతం చేసేందుకు, చాలా ముందునుండే, పకడ్బందిగా సన్నాహాలు చేసుకున్నారు. అయితే ఈ మొదటి ఆపరేషన్‌లో, ప్రజలు ముందే పార్టీని అప్రమత్తం చేయడంతో, పి.ఎల్.జి.ఎ కౌంటర్‌గా ముందస్తు దాడి చేయడం మూలంగా శత్రువు ప్లాను విఫలమయ్యింది. ఆ తర్వాత 2015, 2016 సంవత్సరాల మధ్య మరికొన్ని డామినేషన్లు చేపట్టారు. అయితే ఎక్కువసార్లు ప్రజల మద్దతుతో పార్టీ వాటిని విఫలం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఎ.పి.ఎస్.ఐ.బి ఈ ప్రాంతంలో ఇంటలీజెన్సీని అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా కేంద్రీకరించి పని చేసింది. గ్రామాల నుండి బహిష్కరించిన లేదా పారిపోయిన ప్రజావ్యతిరేకులు, పోలీసు ఇన్‌ఫార్మర్‌లపై లక్షలు ఖర్చు చేసి, సమాచార సేకరణపై దృష్టి పెట్టింది. అదే సమయంలో టెర్రయిన్‌పై కూడా క్రమంగా పట్టు సంపాదించింది. పార్టీ, విప్లవ ప్రజా సంఘాల కార్యకలాపాలపై, దళాల పని విధానంపై నిఘా పెట్టింది. మన బలం, బలహీనతలను అంచనా కట్టింది. ఎ.పి-ఒ.ఎస్ పోలీసు ఉన్నతాధికారులు, ప్రతి నెల ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సమన్వయాన్ని మెరుగుపర్చుకున్నారు. సుమారు 2 సంవత్సరాలు, ఎ.పి.ఎస్.ఐ.బి (ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఇంటలీజెన్సీ బ్యూరో) అధికారులు ఒక టీంగా పని చేసి, టార్గెట్ విఫలం కాకుండా ఉండేందుకు అనేక సన్నాహాలు చేసుకున్నారు. అవకాశం వచ్చేదాకా నిరీక్షించారు. అక్టోబర్ 24, 2016న అవకాశం రాగానే, అత్యంత రహస్యంగా సంఘటనా స్థలానికి చేరుకొని, ఆకస్మికంగా విరుచుకుపడి, రాంగూడలో పార్టీకి భారీ నష్టాన్ని కల్గించారు. ఈ సందర్భంగా శత్రువు మనపై పెద్ద విజయాన్నే సాధించాడు. ఈ సంఘటనపై, దేశవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసన వ్యక్తమయింది. విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు, పౌరహక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు కదిలి సంఘటనపై నిజనిర్ధారణకు ఆ ప్రాంతానికి తరలివెళ్ళారు. ప్రజలు వారిని

---

హాజరైనారు. ఈ సభలో 1. మన్యంలోని పాడేరు ప్రాంతంలోనే విచారణ చేపట్టాలి. 2. విచారణకు నిర్బంధం లేని ఒక స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి. 3. బాధితులు కోరిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌నే నియమించాలి. 4. 2009లో బల్లుదూడ గ్రామంలో నలుగురు పోలీసులు, ఆదివాసీ మహిళలపై అత్యాచారం చేసిన ఘటనపై కూడా, విచారణ చేపట్టి దోషులను శిక్షించాలి. అని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఈ సందర్భంగా ప్రజలు 30 వేల రూపాయలు, 10 క్వింటాళ్ళ బియ్యం, పెద్ద ఎత్తున బట్టలు... తదితర వస్తువులను బాధితులకందించారు. పోలీసుల కూంబింగ్ నడుమ ప్రజలు అందరూ రహస్య పద్ధతులు పాటిస్తూ, ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ప్రజారక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకుని, సభను విజయవంతంగా జరుపుకున్నారు. బాధిత మహిళలు మీడియా ముందు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా మాట్లాడారు. ఈ సభ అనంతరం పోలీసులు ఏరియాలో భారీ సైనిక అభియాన్ చేపట్టారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసారు. వాకపల్లి పక్కనే నుర్మతి గ్రామంలో కొత్త పోలీసు క్యాంపు ఏర్పాటుచేసారు.

### విశాఖజిల్లా కోరుకొండ ఏరియా ప్రజల నిర్వహించిన మీడియా సమావేశం

విశాఖ జిల్లా, కోరుకొండ ఏరియాలోని రాళ్ళగడ్డ, బలపం పంచాయితీలకు చెందిన సుమారు 50 గ్రామాలకు చెందిన 3వేల మంది ప్రజలు మార్చి 12న చెరువూరు గ్రామం వద్ద ఒక భారీ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి పత్రికా విలేకరులనూ, ఎలక్ట్రానిక్ మీడియాను పిలిపించి, వారి సమక్షంలోనే ప్రజలు తమ వైఖరిని బహిరంగంగా ప్రకటించారు. మా ప్రాథమిక అవసరాలను ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తీర్చడం లేదు. కాఫీ తోటలు, అడవి మీద హక్కు మాదే, హాస్పటల్, స్కూల్స్, మా ఉత్పత్తులను సంతకు తీసుకుపోయి అమ్ముకోవడానికి వీలుగా సింగిల్ రోడ్ నిర్మాణం చాలన్నారు. వనరులను కొల్లగొట్టే భారీ రోడ్డు నిర్మాణాలు అవసరం లేదన్నారు. ప్రజల ప్రత్యామ్నాయ అభివృద్ధిని అడ్డుకోవద్దని హెచ్చరిక చేసారు.

### 'ఆపరేషన్ వింజరి' పేరుతో పోలీసులు చేస్తున్న దాడులని అడ్డుకున్న పెదబయలు ప్రజలు

ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ, జాంగూడ, వింజరి, గిన్నెలకోట పంచాయితీలలోని అనేక గ్రామాల ప్రజలు 2018, ఎప్రిల్ 16న తల్లాబు అనే గ్రామం వరకు ఊరేగింపుగా తరలివెళ్ళి 5వేల మంది ప్రజలతో బహిరంగ సభ జరిపి నిర్బంధాన్ని ఖండించారు. అక్రమ అరెస్టులను, గ్రామాలపై దాడులను నిలిపి వేయాలన్నారు. పోలీసు క్యాంపులు ఎత్తివేయాలన్నారు. కూంబింగులు చేయకూడదన్నారు. మహిళలపై అత్యాచారాలను వ్యతిరేకించారు.

పంట పొలాలకు కాలవలు, చెక్‌డ్యాంలు నిర్మించాలన్నారు. ఆస్పత్రులు, పాఠశాలలు కావాలన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. అడవిపై అధికారం ఆదివాసులదే, పీడిత ప్రజలదే అంటూ నినదించారు. మిలీషియా రక్షణ ఏర్పట్లతో సెంట్రీ, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఈ సభను విజయవంతం చేసారు. ✦

సాదరంగా ఆహ్వానించి, అక్కున చేర్చుకొని, వాస్తవాలను నిర్భయంగా వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక వాదుల మద్దతుకు అభినందనలు తెలియజేశారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున అన్ని వర్గాల, సెక్షన్ల ప్రజలనుండి పార్టీని రక్షించుకోకుంటే ప్రజలకు నాయకత్వం వుండదనే భావన బలంగా వ్యక్తీకరించబడింది. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు సెక్షన్ల నుండి నిరసనలు వ్యక్తమయినాయి. ఇదే స్ఫూర్తితో, ఉద్యమ ప్రాంతంలోని ద్రోహులను గుర్తించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కొద్దినెలల కాలంలోనే ప్రజా వ్యతిరేకులు, విప్లవ ద్రోహులను గుర్తించి, ప్రజా పంచాయితీలు నిర్వహించి, శతృవు చేసిన కుట్రలను బహిర్గత పరిచి, ద్రోహులను శిక్షించారు. ఈ క్రమంలోనే రాజ్య వ్యతిరేక చైతన్యాన్ని పెంచుకుంటున్న ప్రజలు, ఒడిశా ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల (పంచాయితీ, బ్లాక్, జిల్లా) ఎన్నికలను పూర్తిగా బహిష్కరించారు. అమరుల స్మారకార్థం, అనేక గ్రామాలలో స్థూపాలు నిర్మించారు. స్మారక భవనాలను నిర్మించి, వాటిలో అమరుల ఫోటోలను ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేశారు. వేలాది మంది ప్రజలు కదిలి, రాంగూడ అమరుల సంస్మరణ సభలు జరిపారు. అమరుల కుటుంబాలను ఆర్థికంగా, హార్ధికంగా ఆదుకున్నారు. స్థానిక శతృవులను రాజకీయంగా ఒంటరి చేశారు. దీనితో మొత్తం ప్రజలలో మరింత విప్లవ స్థైర్యం పెరిగింది.

శతృవు రాంగూడలో పొందిన విజయాన్ని నిలబెట్టుకోవడం, స్వంత బలగాలను దెబ్బతినకుండా రక్షించుకోవడం, దెబ్బతిన్న ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను పునర్నిర్మించుకోవడం వగైరా కారణాల రీత్యా కొంత సమయం ఎలాంటి కూంబింగ్‌లకు దిగలేదు. అంటే మరో దాడికి సన్నాహాలు చేసుకునే పనిలో నిమగ్నం అయ్యాడు. 2017 నవంబర్‌లో కటాఫ్ ఏరియాలోని, గొనబెడ గ్రామంలో దళంతో పాటు, పై స్థాయి నాయకత్వం వుందనే పక్కా సమాచారంతో ఎ.పి గ్రేహౌండ్స్ బలగాలు రాత్రికిరాత్రే గ్రామాన్నీ, దళం మకాంను చుట్టుముట్టారు. ఒకవేళ దళం తప్పించుకుంటే, తిరిగి దెబ్బ తీసేందుకు, ఏరియా అంతా బలగాలను మోహరించారు. ఈ సందర్భంగా, అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసుల రాకను గమనించిన ప్రజలు, ఆ రాత్రికి రాత్రే అన్ని గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి, దళం కోసం వెదికారు. ఈ విషయాలు దళానికి తెలియనప్పటికీ, తన రోజువారి పద్ధతులలో తెల్లవారుజామున 4 గంటలకే మకాం ఖాళీ చేసింది. శతృవు ఈ విషయాన్ని పసిగట్ట లేకపోయాడు. ఉదయాన్నే గ్రామంపైన, మకాంపైన దాడి చేశాడు. కానీ దళం తప్పించుకుందని అర్థమయి ఖంగుతిన్నాడు. తెల్లవారేసరికి దళాన్ని ప్రజలు కలుసుకోగలిగారు. అప్పటికే ఆ ప్రాంతమంతా (చిన్న పాకెట్) శతృవు బలగాలు మొహరించి వున్నాయి. ఏ కొంచెం ఆలస్యం చేసినా దాడి జరుగుతుందని భావించిన ప్రజలు, దళాన్ని ఆ ప్రాంతం నుండి దూరంగా తీసుకెళ్ళాలని నిర్ణయించుకున్నారు. వందలాది మంది ప్రజలు రక్షణవలయంగా ఏర్పడి, తమ మధ్యలో దళాన్ని పెట్టుకొని, మైదానం దాటించి, మరో ప్రాంతానికి చేర్చారు. అదే రోజు ఉదయం, దారిలో వెళుతున్న ముగ్గురు మిలీషియా సభ్యులను ఎ.పి పోలీసులు అరెస్టు చేసి, ఈ విషయం ప్రజలకు అర్థం కానివ్వకుండా జాగ్రత్తపడ్డారు. ఒకరోజు తర్వాత పోలీసులు వాపస్ అవుతున్నప్పుడు వారి వెంట తీసుకెళ్ళారు. ఇది కొందరు ప్రజలు గమనించి ప్రజలందర్నీ అప్రమత్తం చేశారు. అప్పటికే పోలీసులు వెళ్ళిపోవడంతో, సుమారు 2వేల మంది ప్రజలు కుంతిలిపొద్దూరులో వున్న ఐ.ఆర్.బి (ఇండియన్ రిజర్వ్ బెటలియన్) పోలీసు క్యాంపు ముందు బైఠాయించి, అరెస్టు చేసిన వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఐ.ఆర్.బి క్యాంపు పోలీసు అధికారులు మాత్రం, ఆ అరెస్టుతో మాకు సంబంధం లేదనీ, ఎ.పి వాళ్ళకే తెలుసని దబాయించారు. మీకు సంబంధం లేకుంటే ఇక్కడ నుండి ఖాళీ చేసి వెళ్ళాలని ప్రజలు మరో డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. పోలీసులు గేట్లు మూసుకొని బయటకు రాకుండా ఒక రోజంతా వున్నారు. ఆ తర్వాత ప్రజలు, ఈ క్యాంపు పోలీసులకు నదిగుండా పడవల ద్వారా వచ్చే సరుకుల సప్లైలను నిలిపివేశారు. స్థానిక సంతలలో, దుకాణాలలో క్యాంపు పోలీసులకు సరుకులు అమ్మకూడదని నిర్ణయించి, అమలు చేశారు. దానితో ప్రభుత్వం, ఈ క్యాంపు బలగాలకు కోట్లు ఖర్చు చేసి, హెలికాప్టర్ ద్వారానే సప్లైలు అందించాల్సిన పరిస్థితికి నెట్టబడింది. ఈ సందర్భంగా, దళాన్ని తమ దాడి నుండి రక్షించారనే కోపంతో, ఎ.పి గ్రేహౌండ్స్ పోలీసులు దకడపొద్దూరు గ్రామంపై దాడి చేసి, అక్రమంగా ఒక యువతిని పట్టుకొని తరలిస్తుండగా, ప్రజలు పోలీసులను 7,8 కిలోమీటర్ల వరకు వెంబడించి, ఆమెను విడిపించుకున్నారు.

2018 మే నెలలో, జొడాంబ పంచాయితీలోని, పాన్‌పొద్దూరు, పనస పొద్దూరు పరిసర గ్రామాలలో నాయకత్వం, దళం కదలికలు వున్నాయనే సమాచారం అందుకున్న ఎ.పి-ఒ.ఎస్ ప్రత్యేక పోలీసు బలగాలు మే 16, రాత్రి 12 గంటల సమయంలో (ప్రజలందరు నిద్రపోతున్నప్పుడు) ఎ.పి సరిహద్దుల వరకు వాహనాలలో వచ్చి దిగి, అక్కడి నుండి అనేక బ్యాచీలుగా విడిపోయి, వేరు వేరు దిశల గుండా ఈ ప్రాంతంలోకి ప్రవేశించాయి. ఈ విషయాన్ని మిలీషియా సెంట్రీలు గమనించి, ప్రజలను అప్రమత్తం చేశారు. దళం ఎక్కడుందో వారికి నిర్దిష్టంగా తెలియదు కానీ, పోలీసుల ప్రయాణ దిశను బట్టి, దళం పనసపొద్దూరు దిశలో వుండి వుంటుదని అంచనా వేసుకొని, వేగంగా సమాచారం అందించడానికి మోటారు సైకిళ్ళపై బయలు దేరారు. అయితే దారిలో అప్పటికే ముందుకు వెళ్ళిన పోలీసులు, వీరిని అడ్డుకొని వెనక్కి పంపారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజలు ట్రాక్టర్‌కు నాగళ్ళు అమర్చుకొని దుక్కిదున్నే పేరుతో బయలుదేరారు. వీరిని మరో బ్యాచీ అడ్డగించింది. అయినా ప్రజలు వారి ప్రయత్నం ఆపకుండా, మరో ట్రాక్టర్‌కు ట్రాలీ బిగించుకొని ఇసుక తీసుకువచ్చే పేరుతో బయలుదేరారు. ఇంకొక దిశలో మరికొందరు రిజర్వాయర్ గుండా పడవలు తీసుకొని

బయలుదేరారు. ఈ ప్రయత్నాల ద్వారా ఉదయం 6 గంటలకు పనసపొద్దూర్ గ్రామ పరిసరాలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి, నదికి ఇరువైపుల మోహరించి వున్నారు. ట్రాక్టర్‌లో వచ్చిన ప్రజలలో కొద్దిమంది మట్టి తవ్వుతున్నట్లుగా నటిస్తుండగా, మరికొందరు ముందుకు కదిలారు. అయితే వీరిని కూడా పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. శతృవు కల్పించిన ఆటంకాల మూలంగా సకాలంలో పార్టీకి సమాచారం అందించలేకపోయారు. అక్కడికి 30 నిమిషాల దూరంలో వున్న పాన్‌పొద్దూరు గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో మన మకాం వుంది. మన మకాం సమాచారం నిర్దిష్టంగా శతృవుకు లేకపోయినప్పటికీ, ఒక బ్యాచ్ పాన్‌పొద్దూరు గ్రామాన్ని దాని పక్కనే వుండే మకాంను కవర్ చేస్తూ, 6:30 నిమిషాలకు మన సెంట్రీపోస్ట్ ముందుకు చేరుకుంది. శతృవు రాకను ముందే గమనించిన మన సెంట్రీ అప్రమత్తమై ఫైరింగ్ ప్రారంభించింది. దానితో పోలీసులు తేరుకొని ఫైరింగ్ చేస్తూనే, మన మకాం వైపు దూసుకు వచ్చారు. మరింత సమీపానికి రాగానే మనం మైన్‌పేల్చి, ఫైరింగ్ ఓపెన్ చేయగా శతృవు అడ్వాన్స్ అవ్వడం ఆగిపోయింది. దీనిని అవకాశంగా తీసుకొని మన బలగాలు సురక్షితంగా అక్కడి నుండి వెనక్కి తగ్గాయి. అప్పటికే మనకు సమాచారం ఇచ్చేందుకు బయలుదేరిన ఒక టీం రిట్రీట్‌లో వున్న మనకు కలిసింది. శతృవు ఏ దిశగుండా వచ్చింది? ప్రస్తుతం ఎక్కడ మోహరించి వున్నారనే సమాచారం ఇచ్చారు. మనకు త్రాగడానికి జావ, వండుకోవడానికి బియ్యం, వంట పాత్రలు సమకూర్చారు. మనం రిట్రీట్ అవుతున్న క్రమంలోనే మనపై హెలిక్యాప్టర్లు చక్కర్లు కొడుతూ, మన రిట్రీట్ దిశగా బలగాలను దింపడం ప్రారంభించాయి. అదే సమయంలో మన ఆచూకీని కనిపెట్టేందుకు డ్రోన్లు మనపై తిరగసాగాయి. ఈ సమయంలో బయట వున్న మన కామ్రేడ్స్ ప్రోద్బలంతో, మనకు ఆహారం అందించేందుకు ప్రజలు అనేక టీంలుగా అడవిలోకి వచ్చారు. అప్పటికే మనకు కలిసిన టీం ద్వారా సురక్షితంగా ప్రజల మద్దతుతో తప్పుకొనేందుకు అవకాశం వుందని తెలిసినప్పటికీ, ఆ మార్గంలో శతృవు సులువుగా అడ్డగిస్తాడనే అంచనాతో రిట్రీట్‌కు కఠినమైన మార్గాన్ని ఎంచుకున్నాము. ఈ మార్గంలో ఎత్తయిన కొండలు, గుట్టలు వుండటంతో, అనుకున్న సమయానికి, అనుకున్న ప్రాంతానికి చేరలేకపోయాము. అప్పటికే రాత్రి 9 గం॥లయ్యింది. మనం చేరిన ప్రాంతం పోలీసు క్యాంపుకు 40 ని॥ల దూరంలో వుంటుంది. అప్పటికే అక్కడ ఒక పోలీసు బ్యాచీ మోహరించి వుంది. ఈ విషయాన్ని మన ఫార్మేషన్‌లో ముందున్న మిలీషియా కామ్రేడ్స్‌కు సంబంధించిన కుక్కలు పసిగట్టి, అనుమానాస్పదంగా పెద్దఎత్తున మొరిగాయి. మిలీషియా కామ్రేడ్స్ అదేమిటో నిర్ధారించుకోవడానికి రాళ్ళు విసిరారు. దానితో అక్కడ ఏవో కదలినట్లు అనిపించింది. ఒక ఎర్రని లైట్ వెలుగుతున్నట్లు కూడా అనుమానం కల్గింది. కాని అవి ఏమిటనేవి ఒక నిర్ధారణకు రాలేకపోయారు. వెనక్కి తిరిగి వెళ్ళటం చాలా కష్టంతో కూడుకున్న పని కావటంతో పాటు, మనం చేరుకునే ప్రాంతంలో పోలీసుల కూంబింగ్ జరిగే అవకాశం వుండటంతో తిరిగి అక్కడ నుండి రిట్రీట్ అవ్వాలనే ఆలోచనను ఉపసంహరించుకున్నాము. అనుమానం వచ్చిన విషయాలను క్లియర్ చేసుకోవాలనుకున్నాము. ఇందుకనుగుణంగా ఒక టీంను శతృవు విషయం క్లియర్ చేసేందుకు పంపాము. ఆ టీంను రెండుసార్లు పంపినప్పటికీ, ముందుకు పోకపోవటంతో సభ్యులను కొద్దిగా మార్చి, మరోసారి పంపడం జరిగింది. అప్పటికే రాత్రి 2 గం॥ల సమయం అయింది. ఈ ప్రయత్నాలన్నింటిని గమనిస్తూ, ఆంబుష్‌లో కూర్చొన్న పోలీసులు మన టీం దగ్గరకు రాగానే ర్యాఫిడ్ ఫైర్ ఓపెన్ చేసారు. అప్పుడు మన టీంలోని ఒకరు అమరులు కాగా, మిగిలిన వాళ్ళు రిట్రీట్ అయ్యారు. దానితో వెనుదిరిగి అనివార్యంగా దిగిన కొండనే ఎక్కాల్సి వచ్చింది. నిద్రలేకపోవడం, అలసట, ముందురోజు అన్నం తినకపోవడంతో ఏర్పడిన నీరసంతోనే మన బలగాలు శక్తినంతా కూడగట్టుకొని వచ్చిన మార్గాన్నే వెనక్కి వెళ్ళాల్సి వచ్చింది. సాయంత్రానికి ఒక గ్రామానికి చేరుకొని, నిరాయుధంగా వున్న మిలీషియా కామ్రేడ్స్‌ను ఆ గ్రామంలోనే ప్రజలలో భాగంగా, కలిసివుండే విధంగా ఏర్పాటు చేసి, తెల్లవారి దళం మరికొంత ముందుకు వెళ్ళి ఆగింది. అప్పటికే మూడురోజులయ్యింది. ఆ ప్రాంతమంతా పోలీసు బలగాలతో నింపివేసి, దారులు మూసివేసి, నీటి స్థలాల వద్ద బలగాలను మోహరించి, గ్రామాలను చుట్టుముడుతూ, మూడవరోజు సాయంత్రానికి పోలీసులు దళం మకాం సమీపం వరకు చేరుకున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, అప్రమత్తం చేయడంతో, అక్కడి నుండి దళం తప్పుకుంది. మనం వదిలి వచ్చిన మిలీషియా వున్న గ్రామాన్ని పోలీసులు చుట్టుముట్టారు. అప్పటికే దళానికి ఆహార ఏర్పాట్లకోసం అక్కడికి వచ్చిన మరో ఎ.సి.ఎమ్ కూడా అదే గ్రామానికి చేరుకొని శతృవు చుట్టివేతలో యిరుక్కుంది. ఆ రాత్రంతా పోలీసులు అక్కడే వుండి, ఉదయం గ్రామంలోకి వెళ్ళి, అందరినీ పరిశీలించి, అనుమానా స్పదంగా వున్న మిలీషియా సభ్యులను, ఎ.సి.ఎమ్‌ని అరెస్ట్ చేశారు.

గ్రామస్తులను ఎవరిని బయటకు వెళ్ళకుండా నిర్బంధించారు. అరెస్టు చేసిన వారిని సాయంత్రం వరకు అడవిలోనే ఇంటరాగేషన్ చేశారు. ఆ రోజు అడవిలోనే పడుకున్నారు. మరుసటిరోజు ఉదయానికి ఈ అరెస్టు వార్త అన్ని గ్రామాలకు చేరిపోయింది. కొన్ని గంటలలోనే ప్రజలు పనులు మానుకొని, మహిళలు వంటలు చేయడం కూడా బంద్ చేసి, అనేక గ్రామాల నుండి పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులు సుమారు 3వేల మంది పరుగెత్తుకుంటు వెళ్ళి, పోలీసులు వాపస్ కావడానికి (ఎ.పి-ఒ.ఎస్ సరిహద్దు) అవకాశం వున్న దిశలలో మోహరించారు. ఈ విషయాలు అర్థం అయిన పోలీసులు, విడివిడిగా వున్న బ్యాచీలను ఒకే చోటుకు పిలిపించుకొని, తొందరగా ఆ ప్రాంతం నుండి రిట్రీట్ కావడానికి వీలుగా ప్లాన్ చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని వెనకాల పెట్టుకొని, దారులను విడిచి, ప్రజలు లేని దిశ నుండి

# ఒడిశాలో ప్రజా పోరాటాలు – నిర్బంధం – ప్రతిఘటన

**బాసధార-ఘుంసరా-నాగావళి (బిజిఎన్)లో**

**స్థానిక పంచాయితీ ఎన్నికల బహిష్కరణ (2017 ఫిబ్రవరి)**

రాయగఢ్-కలహండి జిల్లాలోని నియంగిరి ప్రాంతంలో నిర్బంధం, ఎన్‌కౌంటర్స్‌కి నిరసనగా, జైలులోని కామ్రేడ్స్ విడుదల కోరుతూ, త్రిలోచన్‌పూర్-పార్సెల్లీ పంచాయితీల్లోని 15 గ్రామాల్లో ఎన్నికలను బహిష్కరించారు. ఈ గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వ సంస్కరణలను వ్యతిరేకించారు. ప్రజలు విప్లవ ప్రజా కమిటీల్లో సమీకృతం అవుతున్నారు.

కలహండీ జిల్లా మూసనాల్ పంచాయితీలోకి 8 వార్డ్‌ల ప్రజలు తమ రోజువారీ సమస్యలను ముందుంచి, ఎన్నికలను బహిష్కరించారు.

ఫిబ్రవరి 15న రాయగఢ్, కలహండీ జిల్లాల్లో ఇచ్చిన బంద్ పిలుపు సఫలమైంది. రాయగఢ్ జిల్లా డొంగని గ్రామం నుంచి పోలింగ్ బూత్‌కు వెళుతున్న పోలీసులపై పిఎల్‌జిఎ జరిపిన ఆంబుష్‌లో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు.

**ప్రజా సమస్యలపై పోరాటాలు**

2017లో ప్రజలను విస్థాపితం చేయడాన్ని, నిర్బంధాన్ని, నిరసిస్తూ, విస్థాపన వ్యతిరేక పోరాటంలో పాల్గొంటున్న ప్రజలపై నియంగిరి, కుండ్వల్‌మాలీలో రోడ్ల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ, నూతనంగా పోలీసు క్యాంపుల నిర్మాణం ప్రతిపాదనలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజలు, వివిధ ఐక్యకార్యాచరణల ద్వారా పలు మీటింగ్‌లు నిర్వహించారు. ఇందులో 500 నుంచి 5 వేల మంది వరకు ప్రజలు పాల్గొన్నారు.

2017 సెప్టెంబర్-అక్టోబర్ తుఫాన్, వరదల్లో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కలహండీ జిల్లాలో ఆరు పంచాయితీల్లో 2000 మంది ప్రజలు కలెక్టరు ఆఫీస్‌ను ఘెరావ్ చేశారు. మరొకసారి 2 పంచాయితీల్లో 300 మంది ప్రజలు బ్లాక్ ఆఫీస్‌ను ఘెరావ్ చేశారు. కలహండీ జిల్లాలోని

---

వేగంగా వెళ్ళడానికి ప్రయత్నం చేశారు. ఈ విషయం గమనించిన ప్రజలు కూడా అందరూ ఒక దగ్గరకు చేరుకున్నారు. రాళ్ళు, కర్రలు తీసుకొని పోలీసుల వెంట పడ్డారు. అదే సమయంలో ఎ.పి సరిహద్దు గ్రామల ప్రజలు కూడా, పోలీసులకు అడ్డు తిరిగారు. ఇలా అన్ని వైపుల నుండి ప్రజలు పోలీసులను చుట్టుముట్టి, "ఆగండిరా! మా ప్రాంతానికి ఎ.పి పోలీసులు ఎందుకు వచ్చారు? మా పిల్లలని అరెస్టు చేసే అధికారం మీకెవరిచ్చారు?" అంటూ పోలీసులపై దాడికి దిగారు. దీంతో భయపడ్డ పోలీసులు, ముందుగా టియర్ గ్యాస్‌షెల్స్ వేసి, ప్రజలను భయపెట్టి చెల్లాచెదురు చేయాలని చూసారు. కాని వాళ్ళు ఊహించిన దానికి భిన్నంగా, ప్రజలు మరింత కొపోద్రిక్తులై 'మార్ పోలీస్‌కో మార్' (చంపండి పోలీసులను) అంటూ ఒక్కసారిగా నినదిస్తూ రాళ్ళవర్షం కురిపించారు. ఖంగుతిన్న పోలీసులు తుపాకులు లోడ్ చేసి, ఫైరింగ్ ఓపెన్ చేశారు. ప్రజలు మరింత తెగింపుతో ముందుకు పరుగెత్తి వెంటపడటంతో, పోలీసులు కాలికి బుద్ధి చెప్పక తప్పలేదు. ఈ ప్రజల ప్రతిఘటనను చూసిన పోలీసులు, అరెస్టు చేసిన మిలీషియాను ముందే వదిలి వేశారు. వారితోపాటు అరెస్టయిన ఎ.సి.ఎమ్ అప్పటికే ఊగిసలాటతో ఉద్యమంలో కొనసాగుతున్నది. ఈ సందర్భంగా, రాజకీయంగా మరింత పతనమై, ప్రజలు లాక్కువచ్చినా రాకుండా, పోలీసులతోనే వెళ్ళి, ఆ తర్వాత సరెండర్ అయ్యింది. ఇది ప్రజలను కొంత నిరాశపర్చింది. అయితే తమకోసం పోరాడేవాళ్ళు, త్యాగం చేసేవాళ్ళే అసలైన నాయకులనీ, అటువంటివారికి మనపార్టీలో కొదవ లేదని సమాధానపడి, ధైర్యంగా, విజయంతో వెనుదిరిగారు.

ఈ సందర్భంగా లోపలికి వచ్చిన సాయుధ బలగాలను తిరుగు ప్రయాణంలో దెబ్బ తీసేందుకు, మన మిలీషియా కొన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, శత్రువు తృటిలో తప్పించుకున్నాడు. ఈ విధంగా ప్రజల నుండి, మిలీషియా నుండి ఎదురైన తీవ్ర ప్రతిఘటనను ఎ.పి. పోలీసు బలగాలు జీర్ణించుకోలేపోయాయి. దానితో వారి ఏజెంట్ల ద్వారా ప్రజలు సంతలకు కానీ, ఎ.పికి కాని వస్తే అరెస్టు చేస్తామని ప్రచారాలకు దిగారు. ఈ సంఘటన జరిగి వారం తిరగకముందే సరిహద్దుల్లో (ఒ.ఎస్-ఎ.పి) వున్న ముంచింగ్‌పుట్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ, బరడా గ్రామానికి చెందిన పోలీసు ఏజెంటు, గంజాయి వ్యాపారి ద్వారా కటాఫ్ ఏరియాలోని కొజ్జరిగూడ గ్రామ సంఘ నాయకుడిని, ఆయన తమ్ముడికి ఇవ్వాల్సిన గంజాయి డబ్బులను, తానే వస్తే ఆయన సమక్షంలో ఇస్తామని నమ్మించి మోసగించి, ఇంటికి రప్పించి పట్టుకున్నారు. ఈ వార్త కొన్ని గంటల్లోనే ఆంధ్ర-ఒడిషా గ్రామాలకు చేరిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కొద్ది మంది ప్రజలు, అదే రోజు స్టేషన్ గేటు ముందు బైఠాయించారు. మరుసటి రోజు ఉదయమే కటాఫ్ ఏరియా నుండి 700 మంది ప్రజలు 25 కిలోమీటర్ల దూరంలో వున్న ముంచింగిపుట్ పోలీసుస్టేషన్‌కు బయల్దేరారు. రాబోయే ప్రమాదాన్ని పోలీసులు ముందుగానే పసిగట్టి, ప్రజలు పోలీస్‌స్టేషన్‌కు చేరడానికి కొద్ది నిమిషాల ముందే అరెస్టయిన వారిని బేషరతుగా విడుదల చేశారు. శత్రువు ఎంతో బలసంపన్నుడుగా కనబడినా, సంఘటిత ప్రజల శక్తి ముందు వ్యూహాత్మకంగా కాగితపు పులేనని ఋజువు అయ్యింది. పార్టీని, పి.ఎల్.జి.ఎ.ని, ప్రజా నిర్మాణాలను కంటికి రెప్పలా కాపాడుకోవడంలో ప్రజలే నిజమైన ఉక్కుకోట అని ఈ సంఘటనలు ఋజువు పరుస్తున్నాయి. వారే రేపటి చరిత్రను నిర్మిస్తారు కూడా. ✦

ఒక బ్లాక్‌లో 300 మంది ప్రజలతో హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా బహిరంగ సభ నిర్వహించారు.

2017 డిసెంబర్‌లో నియంగిరిలో ప్రజలు భాజపా గోమాంస నిషేధాన్ని వ్యతిరేకిస్తూ, మూడు వందల మందితో బీఫ్ ఫెస్టివల్ జరుపుకున్నారు. నియంగిరి ప్రజలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, మోడీ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాట్లాడారు. ఆదివాసీ సంస్కృతి, ఆహారపు అలవాట్లను రక్షించుకునేందుకు పోరాడతామని ప్రకటించారు.

ఆదివాసీ ప్రాంతాల్లో, అధిక విస్థాపన సమస్య ఉన్న రాయగఢ్, కలహండి జిల్లాల్లో ప్రకృతి సంపదలను దోచుకోవడానికి పాలక వర్గాలు రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నాయి. కడు పేదరికం ఉండి, సాంస్కృతికంగా ఎలాంటి మార్పులు చోటు చేసుకోని ఈ ప్రాంతాల్లో వందల కిలోమీటర్ల విశాలమైన నాలుగు లైన్ల రహదార్ల నిర్మాణాన్ని చేపట్టాయి. ఈ రోడ్ల నిర్మాణం వల్ల లోతట్టు ఆదివాసీ ప్రాంతాల్లో అడవి తరిగిపోవడం, ప్రకృతి సంపద నష్టపోవడం లాంటి వినాశకర పరిణామాలపై పార్టీ వైపు నుండి విస్తృతంగా ప్రజల్లో ప్రచార క్యాంపెయి జరిగింది. చాలా చోట్ల ప్రజలు రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకున్నారు. కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణాన్ని వాహనాలు ధ్వంసం చేయడం ద్వారా అడ్డుకున్నాం.

రాయగఢ్ జిల్లా నియంగిరిలో తాత్కాలిక పోలీసు క్యాంపు నిర్మాణం చేసి, పార్సెల్లీ నుండి కళ్యాణ్‌సింగ్‌పూర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీన్ని ప్రజలే కదలి నిరసన తెలిపారు. తాత్కాలిక పోలీసు క్యాంపును ధ్వంసం చేశారు.

2017 మార్చిలో కుంద్వల్‌మాలీలో రోడ్డు నిర్మాణంలో ఉన్న 7 వాహనాలను దగ్ధం చేసి అడ్డుకున్నారు.

2018 జనవరిలో కలహండి జిల్లా కాన్‌కుట్రు పంచాయితీలో ఉన్న రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అయినా, రోడ్డు నిర్మాణాన్ని ఆపకపోవడంలో 8 వాహనాలను దగ్ధం చేశారు.

2017 ఏప్రిల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఒడిశా రాకకు నిరసనగా రాయగఢ్ జిల్లా అంబదొలా రైల్వే స్టేషన్‌లో రైల్వే బోగిని ప్రజా గెరిల్లాలు ధ్వంసం చేశారు. రైల్వే మాస్టర్ దగ్గర నుండి 2 వాకీటాకీలను స్వాధీనం చేసుకున్నారు.

**కర్ర మాఫియా, ఎ1 కాంట్రాక్టర్, ప్రజావ్యతిరేకి టునాదాస్‌ను అంతమొందించిన పిఎల్‌జిఎ**

కలహండి జిల్లాలో, భవానీపట్న, చుట్టుపక్కల జరుగుతున్న రోడ్ల నిర్మాణంపై టునాదాస్ అజమాయిషీ ఉండేది. పెద్ద కర్ర మాఫియా వ్యాపారి. కర్లపాట్, కుంద్వల్‌మాలిలో మన ఉద్యమం ఉంటే వాడికి ప్రమాదం కాబట్టి అక్కడి గ్రామాల్లో మనకు సహకరించే వారిని బెదిరించేవాడు, దాడులు చేయించేవాడు. పని చేసే లేబర్‌కు డబ్బులు కూడా చెల్లించేవాడు కాదు. అలాగే చిన్న కాంట్రాక్టర్‌లను వేధించేవాడు. వీడి వేధింపులకు చిన్న వ్యాపారులు, చిన్న కాంట్రాక్టర్‌లు, పీడిత ప్రజలు విసిగిపోయారు.

వీడిపై రెండు సార్లు పిఎల్‌జిఎ దాడి చేసింది కానీ తప్పించుకున్నాడు. ప్రజల సహకారంతో 2018 ఫిబ్రవరిలో వీడిని మన పిఎల్‌జిఎ కర్లపాట్ అటవీ ప్రాంతంలో చంపివేసింది. దీనితో పీడిత ప్రజల్లో సంతోషం వ్యక్తమైంది. పోలీసు నిర్బంధానికి నిరసనగా, బడా కాంట్రాక్టర్‌లు, బడా వ్యాపారుల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు సంఘటితం అవుతున్నారు.

**కుందిలీ బాలికపై పోలీసుల అత్యాచారం - హత్యకు నిరసనగా ధర్నా**

కోరాపుట్ జిల్లా ఎస్‌ఓజి పోలీసులు కుందిలీ గ్రామ బాలికపై అత్యాచారం చేశారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాపితంగా నిరసన వ్యక్తం అయింది. పోలీసుల వేధింపులకు తట్టుకోలేక ఆ బాలిక ఆత్మహత్య చేసుకున్నది. ఇది ముమ్మాటికీ పోలీసుల హత్యేనంటూ దీనికి ప్రభుత్వం, ఎస్‌ఓజి పోలీసులే బాధ్యత వహించాలని, దీనికి బాధ్యులైన వారిని శిక్షించాలనీ కోరుతూ, 2018 జనవరి 29న నియంగిరి మహిళా సంఘం నాయకత్వంలో మున్నీగుడాలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలో 500 మంది ప్రజలు హాజరయ్యారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ రెండు గంటల సేపు రోడ్డుపై బైఠాయించారు.

నియంగిరిలో 2018 మార్చి-ఏప్రిల్‌లో ప్రతిఘటనతో పాటు, ఇన్‌ఫార్మర్‌స్‌ను శిక్షించే క్యాంపెయిన్ జరిగింది. ఇందులో భాగంగా 2018 ఏప్రిల్ 8న జరిపిన ఆంబుష్‌లో 1 డివిఎఫ్ (డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్) పోలీసు మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు. ఇది ప్రజల్లో మంచి ప్రభావం వేసింది. కొంత వెసులుబాటు లభించింది. నియంగిరిలో ఇన్‌ఫార్మర్‌స్‌ను అరెస్ట్ చేసి, 16 గ్రామాల ప్రజల ముందు ఉంచారు. ఈ సభకు 200 మంది వరకు ప్రజలు హాజరయ్యారు. ఇన్‌ఫార్మర్స్‌లో కొందర్ని దేహశుద్ధి చేశారు. నలుగురిని గ్రామ బహిష్కరణ చేసి, మిగతా వారిని హెచ్చరించారు.

మన ప్రతి చిన్న కదలిక కూడా శత్రువుకు వెంటనే చేరేంతగా ఉన్న పకడ్బందీ శత్రు ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్ కళ్ళుగప్పి పటిష్టమైన, నిర్దిష్ట ప్లానింగ్‌తో 10,15 గ్రామాల్లో మన పీఎల్‌జీఏ బలగాలు విస్తరించి ఏకకాలంలో ప్రచార క్యాంపెయిన్ నిర్వహించి, నియంగిరిలో 2018 మే1న మార్క్స్ ద్విశత జయంతి, మేడే జరిపారు. ఇందులో 500 మంది ప్రజలు పాల్గొన్నారు.

**రాజకీయ ప్రచారం**

మహానది జలాలపై అక్టోబర్ 21న కలహండీ, కందమాల్, బౌద్ధ్, రాయగఢ్, నయాగఢ్ జిల్లాల్లో బంద్‌కు పిలుపునిచ్చారు. మహానది జలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని బహిర్గతపరుస్తూ ఛత్తీస్‌ఘడ్-ఒడిశాల్లో మహానది నీళ్లను పరిశ్రమలకు కాకుండా, సాగు, తాగు కొరకు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

ఈ విషయాన్ని పోస్టర్లు, కరపత్రం, బ్యానర్ల ద్వారా ప్రచారం చేసాం. బంద్ చాలా ప్రాంతాల్లో సఫలం అయ్యింది.

రాష్ట్రవ్యాపితంగా రైతాంగం వివిధ రైతాంగ సంస్థల ద్వారా తమ సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నారు. కొన్ని చోట్ల మిలిటెంట్ ఆందోళనలు కూడా జరిగాయి. ఈ పోరాటాలకు మద్దతిస్తూ ప్రచారం జరిగింది.

**మైన్‌పూర్ – నువపడా డివిజన్‌లో పెరిగిన నిర్బంధం**

ఈ డివిజన్‌లో గతంతో పోల్చితే నిర్బంధం పెరిగింది. 'సమాధాన్' వ్యూహాత్మక దాడిలో భాగంగా పార్టీని నిర్మూలించే లక్ష్యంతో ప్రజలపై, దళాలపై విచ్చలవిడిగా కాల్పులు జరుపుతున్నారు. ప్రజలను అరెస్టులు చేస్తున్నా. మే 11న గోబ్రా ఏరియా కమిటీ కార్యదర్శి కా.సేవక్‌ను పట్టుకుని చందన్‌బారా గ్రామంలో (గరియాబంద్ జిల్లా) కాల్చి చంపారు. దీనికి నిరసనగా మైన్‌పూర్–నువపడా డివిజన్‌లో పోస్టర్‌లు, బ్యానర్‌ల ద్వారా ప్రచారం చేశారు. మార్చి 26న బోడెన్ సంతకు వెళ్లివస్తున్న సున్నబేడా గ్రామస్తులు సుమిత్ర, మోక్రమ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌లకు నిరసనగా 200 మంది ప్రజలు ధర్నా చేశారు. ఆ తదుపరి మోక్రమ్‌ను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. సుమిత్రను సరెండర్‌గా చూపించి, పోలీసులతో ఉంచుకున్నారు. ఈ బూటకపు సరెండర్‌ను వ్యతిరేకిస్తూ, సుమిత్రను విడుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. పార్టీకి సహకరిస్తున్నారనే నెపంతో సున్నబేడాలో కుడిపేను గ్రామ దుకాణదారు పచాన్‌ను 2018 మార్చి8న అరెస్ట్ చేసి జైలుకు పంపారు. జంగల్–జమీన్ కమిటీ సభ్యుడు చచేన్ మాజీని నవంబర్ 2017లో అరెస్ట్ చేసి తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపారు. నూతనంగా వచ్చిన నువపడా యస్.పి సున్నబేడాలో 116 మంది మావోయిస్టులు ఉన్నారని ప్రకటించాడు. ఇందులో డాక్టర్లు, టీచర్లు, వ్యాపారస్తులు, యువకులు, ఇతర ప్రజా సంస్థల్లో పని చేస్తున్న వారి పేర్లను ప్రకటించి భయభ్రాంతికి గురి చేస్తున్నాడు. ఈ క్రమంలో బోడెన్ గ్రామంలో, ఇతర గ్రామాల్లో ప్రజల్ని కొట్టారు.

**సుక్కాల్‌ను పోలీసులు అరెస్టు చేసి హత్య చేసారు**

ఏప్రిల్ 19 (2018)న బైసదని గ్రామస్తుడు సుక్కాల్ సాయిని ఎస్‌పి పిలిచి అరెస్ట్ చేశారు. ప్రజలు పోలీసు అధికారులను ప్రశ్నించగా, సుక్కాల్ సాయి ఆచూకీని చెప్పకుండా, మావోయిస్టులే తీసుకువెళ్లారని ప్రచారం చేశారు. 40 సంవత్సరాల వయస్సు కలిగిన సుక్కాల్ సాయి కమ్మర్ సమాజ్ సంస్థ నాయకుడు. ఎంతో కాలంగా కమ్మర్ సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. అలాగే ప్రభుత్వం నియమించిన మలేరియా వర్కర్, ప్రజలకు వైద్యం చేసే ప్రజల డాక్టర్‌గా మన్ననలను పొందాడు. ఇతనికి భార్య, పది నెలల పాప ఉంది. సుక్కాల్‌సాయిని మాయం చేసిన పోలీసులపై ఎస్‌పిపై ఆయన కుటుంబ సభ్యులు ప్రజల సహకారంతో కేసు పెట్టారు. దీన్ని పోలీసులు స్వీకరించలేదు. సుక్కాల్‌సాయిని పోలీసులు మాయం చేయడానికి నిరసనగా, ఆయన ఆచూకీని తెలపాలనీ, చంపితే, శవాన్ని తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2018 ఏప్రిల్ 30న కమ్మర్ సమాజ్ ప్రజలు 500 మంది బోడెన్ బ్లాక్‌లో ధర్నా చేశారు. మే నెలలో నువపడలోని 5 బ్లాక్‌లకు చెందిన ప్రజలు వెయ్యి మంది నువాపడా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. జూన్ 7న ఆయన కుళ్లిపోయిన శవం సున్నబేడాలో లభ్యమయింది. పోలీసులే విపరీతంగా చిత్రహింసలు పెట్టి చంపి, పడవేశారు. ఆ తర్వాత, కూంబింగ్ సమయంలో కుళ్లిన శవం దొరికింది అని పోలీసులు ప్రకటించారు. ప్రజల ప్రతిఘటన వల్ల భీతిల్లిన పోలీసులు చివరికి సుక్కాల్ సాయి ఆచూకీ చెప్పక తప్పలేదు. ప్రజా పోరాటం ద్వారా పోలీసుల హత్యాకాండ బహిర్గతమయింది.

2017 మే 20న కోయల్‌బీతర్ (నువపడా) గ్రామ ప్రజలపై ఎస్‌ఓజి పోలీసులు విచ్చలవిడిగా కాల్పులు జరిపి ఇద్దరు గ్రామస్తుల్ని తీవ్రంగా గాయపర్చారు. వీరిని మిలీషియా కమాండర్‌లుగా తప్పుడు ప్రచారం చేశారు. బిద్యో చిందాకు ఛాతీలో, శత్రుఘ్న చిందాకు నడుముకు తూటా తగిలి గాయం అయ్యింది. వీరి అరెస్ట్‌కు నిరసనగా బోడెన్ బ్లాక్‌లో వందలాది మందితో నువపడాలో వెయ్యి మంది ప్రజలతో ప్రదర్శన జరిగింది.

**ప్రజల ప్రతిఘటన**

2018 ఏప్రిల్ 16వ తేదీన దోబాఘచ్ గ్రామస్తుడు, బైసదని పంచాయితీ మాజీ సర్పంచ్ ప్రజా వ్యతిరేకి అయిన హీరా సింగ్ మాజీని పిఎల్‌జిఎ కాల్చి చంపింది. వీడు ఆ పంచాయితీలో ఎంతో మందిని ఇన్‌ఫార్మర్స్‌గా తయారు చేసి, పోలీసులకు సమాచారం ఇచ్చే ఒక వ్యవస్థను తయారు చేశాడు. వీడి తమ్ముడు గజపతి మాజీ కూడా ఇన్‌ఫార్మర్. వీడిని 2015లో చంపారు.

నిర్బంధానికి నిరసనగా, అరెస్టులు, బూటకపు హత్యలకు నిరసనగా పిఎల్‌జిఎ ప్రతిఘటించింది. ఇందులో 2018 ఫిబ్రవరి 25న కోయల్‌బీతర్‌లో ఆంబుష్ చేసింది. ఈ ఆంబుష్‌లో ఇద్దరు ఎస్‌ఓజి పోలీసులు గాయపడ్డారు.

2018 మే 1వ తేదీన ఆమమోరా ఘాటీపైన (ఛత్తీస్‌ఘడ్) పిఎల్‌జిఎ జరిపిన ఆంబుష్‌లో ఇద్దరు సీఆర్‌పిఎఫ్ పోలీసులు చనిపోయారు. 7మంది పోలీసులకు గాయాలయ్యాయి.

తీవ్ర నిర్బంధం మధ్య ఈ చర్యలు ప్రజల్ని ఎంతో ఉత్తేజపరిచాయి.

**బోలాంగిర్–బరగఢ్–మహాసముంద్ (బిబిఎం)**

2017లో బోలాంగిర్ జిల్లా సాలేపల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కామ్రేడ్స్ అమరత్వానికి కారణం అయిన సాలేపల్లి గ్రామ దుకాణదారుడు, ఇన్‌ఫార్మర్ విజయ్ సాహును 2018 మార్చ్ 18న పిఎల్‌జిఎ కాల్చి చంపింది. రైతాంగ సమస్యలకు మద్దతుగా, నిర్బంధానికి నిరసనగా, దళితులపై బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదుల దాడులకు వ్యతిరేకంగా బోలంగిర్, బర్గఢ్, మహాసముంద్‌లో పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాల ద్వారా రాజకీయ ప్రచారం చేశారు. 2018 మే 13వ తేదీన దుడుకమల్ (బోలంగిర్ జిల్లా)లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జూన్ 25వ తేదీన బోలంగిర్, బర్గఢ్, మహాసముంద్ జిల్లా బంద్‌ను నిర్వహించారు. బంద్ సఫలం అయ్యింది.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్

2018 అక్టోబర్ నుండి డిసెంబర్ మధ్య వరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్ జరిగింది. రాజకీయ ప్రచారంతో పాటు టి.సి.ఓ.సి అమలయ్యింది. కార్యక్రమాల అమలు, రాజకీయ ప్రచారం కోసం విడిగానే ఆర్గనైజేషన్ టీమ్స్ ఏర్పడ్డాయి.

రాజకీయ ప్రచారం కోసం కొన్ని టీమ్‌లుగా, పొలిటికల్ యాక్షన్ కోసం కొన్ని టీమ్‌లుగా వెళ్ళి మిగిలిన బలగాలన్ని సాయుధ శతృవు కోసం కేంద్రీకరించి పనిని చేపట్టారు.

అక్టోబర్ 20న ఎన్నికల బహిష్కరణ పిలుపు ప్రచారం ఆరంభమై ఎన్నికలు ముగిసే వరకు కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో సర్క్యులర్, కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లు, ప్రకటనలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల ద్వారా ఎన్నికల బహిష్కరణ ప్రచారం జరిగింది. డిసెంబర్ 2 పీఎల్‌జీఏ వార్షికోత్సవాలను కూడా కలుపుకుని ఈ కార్యక్రమం కొనసాగింది. అన్నీ డివిజన్‌లలో, ఏరియాలలో కమిటీల పేరుతో పత్రిక ప్రకటనలు ఇచ్చారు. వివిధ గ్రామాలు, పట్టణ, మండల, ప్రధాన రహదార్ల వెంట మైదాన ప్రాంతాలలో కూడ బ్యానర్స్, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో వెంకటాపురం, వాజేడు, ఏటూర్ నాగారం, చిట్యాల ముఖ్య పట్టణ, మండల సెంటర్లతో పాటు అనేక గ్రామాలలో ప్రచారం జరిగింది. దినపత్రికలలో ముఖ్యంగా జిల్లా ఎడిషన్స్‌లో వార్తలు బాగా కవరయ్యాయి. కొద్ది మంది ప్రజలను శత్రువు అరెస్టులు చేసి కొంత మేరకు ప్రచారాన్ని అడ్డుకున్నాడు. మొత్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలపై ప్రభావాన్ని వేసే విధంగా రాజకీయ ప్రచారం సాగింది.

తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున బలగాలను దించింది. మరోపక్క యాక్షన్ టీమ్‌లు ఎంగేజ్ అయిన విషయాన్ని పోస్టర్లను రోడ్లవెంట, దుకాణాల, బస్టాండు, ముఖ్య కూడలిలలో అతికించాడు. ఏజెన్సీలో బూర్జువా పార్టీల ఎన్నికల ప్రచారం పరిమితంగానే సాగింది. శత్రు వర్గాలలో కలవరం కలిగింది. ఏఓబీలో విశాఖజిల్లాలో ఎంఎల్‌ఏలను ఖతం చేయడంతో వచ్చిన ప్రభావం కూడా తెలంగాణ ఎన్నికలపై పడింది.

2018 నవంబర్ 4వ తేదిన డి.కే బలగాలతో కలిసి ఛత్తీస్‌ఘడ్ ఎన్నికలు మొదలుకొని (డిసెంబర్ 7) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వరకు జాయింట్ గానే టి.సి.ఓ.సి కొనసాగింది. ఛత్తీస్‌ఘడ్ అసెంబ్లీ ఎన్నికల రోజు (12 నవంబర్ 2018 నాడు) జారంపాడు గ్రామం వద్ద కోబ్రా పోలీసులపై ఒక ఆంబుష్ చేశాయి. ఈ దాడిలో 5 మంది పోలీసులు గాయపడ్డారు. ఇద్దరు పోలీసులు చచ్చారు. మనవైపు బెటాలియన్‌కు చెందిన సీవైపీసీ కామ్రేడ్ రోస్ని అమరురాలైంది. ఇరువురికి గాయాలయ్యాయి.

కుర్నపల్లి గ్రామం దగ్గర నవంబర్ 13వ తేదిన మిలిషియా మైన్ పేల్చడంతో తెలంగాణ పోలీసులు ఒక్కడు చచ్చి ఇద్దరు పోలీసులు గాయపడ్డారు.

బయట విప్లవ ప్రజలు, ప్రజాసంఘాలు 'రాజకీయ పార్టీలను నిలదీయండి', 'ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడండి' అనే నినాదంతో తెలంగాణాలోని 1500 గ్రామాలలో నెలరోజులకు పైగా ప్రచారం చేశారు.

ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్ విజయవంతమయ్యింది. ఉద్యమ ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు బహిష్కరించారు. ఈ ప్రాంతాలలో అధికార పార్టీ అనుసరించిన ప్రజావ్యతిరేక, నిర్బంధ విధనాలకు వ్యతిరేకంగా ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేశారు.

ప్రధాన కూడళ్ళలోను, పోలీసు క్యాంపులలోను ఎన్నికల బూతులు పెట్టి మాజీ నక్సల్స్‌ను, స్థానిక ప్రజలను కవర్‌గా ఉపయోగించుకుని బలవంతంగా ప్రజలతో ఓట్లు వేయించారు.

---

**కలహండి-కందమాల్-బోధ్-నయాగఢ్ (కెకెబిఎన్)**

2017 చివర్లో ఉర్లదని పోలీసు క్యాంపు ఏర్పాటుకు నిరసనగా గ్రామప్రజలు ధర్నా చేశారు. కలహండీ జిల్లా ఉర్లదని పంచాయితీ గ్రామంలో కొద్ది దూరం తేడాలతో రెండు నూతన సీఆర్‌పిఎఫ్ పోలీసు క్యాంపులను పెట్టారు. క్యాంపులో పోలీసులు కూంబింగ్స్ పేరుతో మహిళల్ని, ఆదివాసులను వేధించడానికి నిరసనగా, పోలీసు క్యాంపును ఎత్తివేయాలనీ కోరుతూ 2017 డిసెంబర్‌లో ఉర్లదని పంచాయితీ రోడ్డుపై వంద మంది ప్రజలు ధర్నా చేశారు.

2018 మే 13వ తేదీన సుద్రుకుంప (కందమాల్)లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కామ్రేడ్స్ అమరులైనారు. వీరి హత్యాకాండకు నిరసనగా జూన్ 26వ తేదీన కెకెబిఎన్ బంద్‌కు పిలుపు ఇవ్వగా, కందమాల్ జిల్లాలో బంద్ జరిగింది. బలిగుడా-మదన్‌పూర్ రాంపూర్ రోడ్డును చెట్లు నరికి అడ్డుకున్నారు.

విస్థాపన వ్యతిరేక ఉద్యమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దాడులు, అణచివేత, అరెస్టులకు నిరసనగా 2018 జూన్ 25వ తేదీన ఒడిషా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, బిబిఎం, ఎంఎన్, కెకెబిఎన్, బిజిఎన్‌లలో బంద్ విజయవంతం అయ్యింది. ప్రధాన పట్టణాల్లో అన్ని షాపులు, బస్సులను బంద్ చేశారు. బంద్ సందర్భంగా పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్‌ల ద్వారా ప్రజల్లో రాజకీయ ప్రచారం చేయగలిగాం. ఈ రాష్ట్రవ్యాపిత బంద్ ద్వారా ఒడిశాలలో కొనసాగుతున్న అనేక విస్థాపిత వ్యతిరేక ఉద్యమాల మధ్య సంఘీభావం పెరిగింది. స్థానికంగా ఉన్న విస్థాపిత వ్యతిరేక పోరాట ప్రజలు అనేక ప్రాంతాల్లో సభలు నిర్వహించుకున్నారు. ✦

## భద్రాద్రి కొత్తగూడెం తూర్పు గోదావరి డివిజన్‌లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్

అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ ప్రచారం డివిజన్‌వ్యాప్తంగా విస్తృతంగానే ప్రచారం జరిగింది. చర్ల మండలంలోని చెన్నపురం, ఎర్రంపాడు, బత్తినపల్లి, గాలిచెరువు, రాళ్ళగట్ట, కాటేపాడు, కుర్నపల్లి, బోదినెల్లి, కొరుకోడుపాడు, బూర్గుపాడు, కమలాపురం, ఎర్రబోరు, వీరాపురం, కిష్టారంపాడు, కోనెవాయి, రాంపురం, బక్కచింతలపాడు, పదిన్‌గుబ్బల్, తిప్పాపురం గ్రామాలలో ఎన్నికల బహిష్కరణ పిలుపునిస్తూ ప్రజా మీటింగ్స్ నిర్వహించారు. పోస్టర్లు, కరపత్రాలు కూడా వేశారు. ప్రధాన రోడ్ల వెంట, దుమ్ముగూడెం, చర్ల మండలంలో సెంటర్లతో పాటు ఉయ్యాల మడుగు, ముసిలేరు, సత్యనారాయణపురం గ్రామాలలో పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. శబరి ఎల్‌ఓఎస్ పరిధిలో సర్వేల్, పేగా, సూరకుంట, నర్సంపేట మల్లెంపల్లి ఇంకా అనేక గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది.

కాంకేర్ ఆర్‌పీసీ పరిధిలో ఛత్తీస్‌గఢ్ ఎన్నికల సందర్భంగా 2 దఫాలుగా ప్రజా మీటింగ్స్ పెట్టడం జరిగింది. మణుగూర్, ఇల్లెందు భద్రాచలం వంటి పట్టణ ప్రాంతల్లో కూడా పోస్టర్లు, వెలిసాయి. కరపత్రాలు పంపిణీ జరిగింది. ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్‌లో ప్రజలు-ప్రజా మిలీషియా పిఆర్‌లు టీంలుగా ఏర్పడి ప్రచారంలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం-తూర్పు గోదావరి డివిజన్, చర్ల శబరి ఏరియా కమిటీల కార్యదర్శుల పేరుతో పత్రిక ప్రకటనలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల బహిష్కరణ పిలుపులతో ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. ప్రజల మౌళిక సమస్యలను పరిష్కరించమని ఓట్ల పార్టీలను నిలదీశారు. ఓట్ల బహిష్కరణ ఒక మేరకు జరిగింది. అన్ని గ్రామాలలో ప్రజలు ఓట్లు వేయలేదు. ఎన్నికల బహిష్కరణ పిలుపుతో ఎన్నికల సంఘం అనుమతి ద్వారా కొన్ని పోలింగ్ బూతులను ఎత్తివేసి రోడ్లపై గ్రామాలకు, పోలీసుస్టేషన్‌కు పరిమితం చేశారు. చర్ల పరిధిలో లోతట్టు పోలింగ్ బూతులు ఎత్తివేశారు. మణుగూరు ఏరియాలో పోలీస్‌స్టేషన్‌కే పరిమితం చేశారు.

## జెఎండబ్ల్యూపి డివిజన్‌లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్

జెఎండబ్ల్యూపి డివిజన్‌లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్ డివిజన్‌లోని వాజేడు, వెంకటాపురం ఏరియా కమిటీ పరిధిలో ఎన్నికల బహిష్కరణ ప్రచారం విస్తృతంగా జరిగింది. వాజేడు మండలంలో జగన్నాథ్‌పురం మురుమురు, ముర్‌మూర్‌కాలనీ, పడిగాపురం, బర్లగూడెం, మామిడిగూడెం, చిరుతపల్లి, వెంకటాపురం మండలంలో వెంకటాపురం, చొక్కాల వీరభద్రాపురం, రాంచంద్రపురం, ఆల్‌బాక రోడ్ సైడ్ గ్రామాలలో బ్యానర్లు, పోస్టర్లు వేశారు. ప్రధాన రహదారి పొడవున కరపత్రాలు వేశారు. బ్యానర్లకు డమ్మి మైన్స్ పెట్టడం మూలంగా ప్రచారానికి ప్రాధాన్యత కలిగింది. ఈ మొత్తం ప్రచార కార్యక్రమాలలో ప్రజలు పాల్గొన్నారు. ఏటూరునాగారం, మహాదేవ్‌పూర్‌లో పోస్టర్లు, కరపత్రాలు వేశారు. మైదాన ప్రాంతంలో చిట్యాల పరిధిలో అనేక గ్రామాలలో కరపత్రాలు వేశారు. కొంత మందిని శత్రువు అరెస్టులు చేసి ప్రచారాన్ని అడ్డుకొన్నాడు. జెఎండబ్ల్యూపి డివిజన్ ఏరియా కమిటీల కార్యదర్శుల పేరుతో పత్రిక ప్రకటనాలు ఇచ్చారు.

## పి.ఎల్.జీ.ఎ. వార్షికోత్సవాలులో భాగంగా ఎన్నికల బహిష్కరణ ప్రచారం

డిసెంబర్ 2, 2018 నుండి 8వ తేదీ వరకు పి.ఎల్.జీ.ఎ వార్షికోత్సవాలు జరుపుకొన్నారు. కాంకేర్ ఆర్‌పిసి పరిధి గ్రామాల ప్రజలందరితో డిసెంబర్ 4వ తేదీన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. దాదాపు 6 గ్రామాల ప్రజలు 200 మందికి పైగా ప్రజలు పిఎల్‌జిఎ వార్షికోత్సవాలలో పాల్గొన్నారు. జిల్లా కమిటీ మెంబర్, ఎసి కార్యదర్శి, ఎసిఎం, ఆర్‌పిసి అధ్యక్షుడు ఆర్‌పిసిఎం ప్రజలను ఉద్దేశించి ఉపన్యసించారు. పిఎల్‌జిఎ ప్రాముఖ్యత చెపుతూ ప్రతి ఇంటా ఒక గెరిల్లా కావాలని అప్పుడే గెరిల్లా యుద్ధం పురోగమిస్తుందని పిలుపునిచారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధాన్ పేరుతో సంయుక్తంగా పాశవిక దాడులు కొనసాగిస్తున్నారు. ఈ దాడిని ప్రజలంతా ఐక్యంగా సాయుధమై ప్రజా యుద్ధంలో భాగస్వామ్యం అయితేనే శత్రువు సమాధాన్ దాడిని ఓడించగలుగుతామని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు వుండడంతో బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి. ప్రజల రాజ్యాధికారం కొరకు పిఎల్‌జిఎలో భర్తీ అయ్యి ప్రజా యుద్ధాన్ని కొనసాగించండని పిలుపునివ్వడం జరిగింది.

పిఎల్‌జిఎ వార్షికోత్సావాల నేపథ్యంలో గ్రామాలలో పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా రాజకీయ ప్రచారం చేశాయి. ప్రధాన రహదారి వెంట, సత్యనారాయణపురం, ముసిలేరు, తిప్పాపురం, ఆర్. కొత్తగూడెం చర్లలో ప్రచారం జరిగింది.

టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రభుత్వ బూటకపు సంస్కరణలను, గత ఎన్నికల వాగ్ధానాల బూటకత్వాన్ని ప్రజల దైనందిన సమస్యలను జోడించి రాజకీయ ప్రచారం చేపట్టాము. దీనితో అధికార పార్టీకి వ్యతిరేక ఓటే కాకుండా ఓటు శాతం కూడా తగ్గింది. ఎన్నికల బహిష్కరణ కొంత మేరకు జరిగింది. ఆదివాసీలు 1/70 చట్టాన్ని అమలు చేయాలని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని హరితహారాన్ని బంద్ పెట్టాలన్ని డిమాండ్లతో ఓట్ల పార్టీల ముందుంచారు.

## మంచిర్యాల, కొమరంభీం, సింగరేణి కోల్‌బెల్ట్ జిల్లాల్లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్

కొమరంభీం-మంచిర్యాల డివిజన్ కమిటీ, సింగరేణి కమిటీ పేరుతో ఎన్నిలను బహిష్కరించాలని స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసీఫాబాద్, నిర్మల్ పట్టణాలలో కొన్ని గ్రామీణ ప్రాంతాలలో బూటకపు ఎన్నికలను బహిష్కరించాలి. ప్రజల సమస్యల హరితహారాన్ని, ఓసిలను బంద్ పెట్టి, 1/70 చట్టాన్ని అమలు చేస్తూ పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి. ఆదివాసుల-లంబాడీల మధ్య సమస్యను పరిష్కరించాలి. సింగరేణిలో నిరుద్యోగ సమస్యను, అసంఘటిత కార్మికుల సమస్యలను కార్మికుల సమస్యను, వారసత్వ ఉద్యోగాలను కల్పించాలి తదితర డిమాండ్స్‌తో ప్రచారం చేశారు.

## ఓట్ల పార్టీలను నిలదీయాలని కొనసాగిన ప్రజాసంఘాల చైతన్య యాత్ర

ప్రజా సంఘాల నాయకత్వాన ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను, పార్టీలను నిలదీద్దాం. ప్రజాస్వామిక తెలంగాణ సాదిద్దాం. అనే నినాదాలతో నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 5 వరకు జరిగే ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. అమరవీరుల స్థూపం గన్‌పార్క్ వద్ద అమర వీరులకు నివాళులు అర్పిస్తూ బస్సు యాత్రను ప్రారంభించారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌ను, టీఆర్ఎస్ పార్టీని, ఓట్ల కోసం వచ్చే వివిధ రాజకీయ పార్టీలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు కల్గించినప్పటికి 35 రోజుల పాటు 1500 గ్రామాలు బస్తీలు, పట్టణ కేంద్రాలలో ప్రజాచైతన్య యాత్రను కొనసాగించి ప్రజలలో చైతన్యాన్ని కల్గించారు. ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ప్రజా అసెంబ్లీ అనే మీటింగ్‌ను నిర్వహించి పరిచయ పత్రాన్ని విడుదల చేశారు.

దీనితో మావోయిస్టు ప్రభావిత 13 నియోజక వర్గాలైన భద్రాద్రి కొత్తగూడెం జయశంకర్, మహబూబాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో పోలీసులు మావోయిస్టులకు సహకరిస్తున్నారని ఒత్తిళ్ళు బెదిరింపులతో ప్రజలతో బలవంతంగా ఓట్లు వేయించారు. ఓట్ల బ్యాలెట్ల రక్షణగా మానవ కవచాలుగా ఆదివాసీ ప్రజలను, సంఘ సభ్యులను, మాజీ నక్సలైట్స్‌ను బలవంతంగా వుంచారు. ఓటు వేయకుంటే రేషన్ బియ్యం ఇతర సంస్కరణలు అందవనే ప్రచారం కల్పిస్తూ ప్రజలను అభద్రతకు గురి చేసి ఓట్లు వేయించుకొన్నారు. ప్రజలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం వుండి ప్రజల మౌళిక సమస్యలను పాలకులు పరిష్కరిస్తారనే భ్రమతో ఓట్లు వేయలేదు. ప్రజలకు ఈ వ్యవస్థపై నమ్మకం పోయి ఓట్ల బహిష్కరణ రాష్ట్రవ్యాప్తంగా పెరిగింది. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ జిల్లా మహబూబాబాద్‌లలో 55 శాతం మల్కాజ్‌గిరి జిల్లా (హైదరాబాద్)లో 40 శాతం మాత్రమే ఓట్లు పడ్డాయి. చివరికి రాష్ట్ర వ్యాప్తంగా 65 శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. గత సం॥ కంటే ఈ సంవత్సరం తక్కువ ఓట్లు పోలైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. మళ్లీ అదే ఎన్నికల సంఘం తెల్లవారగానే 73 శాతం ఓట్లు నమోదైనట్లుగా అనుమానాస్పదంగా ప్రకటించింది. ✦

---

(....36వ పేజీ తరువాయి)

కామ్రేడ్ శిడం శంభు 1996 నుండి 2018 వరకు ఉద్యమ కాలంలో అనేక నిర్బంధాలను, చిత్రహింసలను నిర్భయంగా ఎదుర్కొంటూ తన తుదిశ్వాస వరకు ప్రజల పక్షాన ఉండి పనిచేసాడు.

## ఆదివాసుల ఉద్యమ నేత జవ్వాజి లక్ష్మీనారాయణకు విప్లవ జోహార్లు అతని ఆశయాన్ని కొనసాగిద్దాం

ఆదివాసుల, పీడిత ప్రజల నాయకుడు కామ్రేడ్ జవ్వాజి లక్ష్మీనారాయణ 6-9-2018 నాడు తీవ్రమైన గుండె పోటుతో తుదిశ్వాస విడిచాడు.

ఆదివాసుల పీడిత ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే పరిష్కారమవుతాయనే దృఢ విశ్వాసంతో 1994లో అప్పటి పీపుల్స్‌వార్ పాండవ దళంలో సభ్యునిగా భర్తీ అయినాడు. ఒక సంవత్సర కాలం పీ.ఎల్.జి.ఎ. సభ్యునిగా పని చేశాడు.

అనారోగ్య సమస్యతో దళంలో తిరగలేని పరిస్థితిలో ఇంటికి పోయాడు. విప్లవ రాజకీయాలను పునికిపుచ్చుకున్న కా॥ జవ్వాజి లక్ష్మీనారాయణ శత్రువుకు తలవంచకుండా ఆదివాసుల హక్కుల కోసం తుదిశ్వాస వరకు పని చేయడానికి నిశ్చయించుకున్నాడు. ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ)ని స్థాపించడంలో ప్రధాన భూమికను పోషించాడు. తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శిగా, ప్రచార కార్యదర్శిగా పని చేసాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివాసి ఉద్యమాలకు నాయకత్వం వహించాడు.

తుడుందెబ్బ ఆధ్వర్యంలో జల్, జంగల్, జమీన్ కోసం, 5వ షెడ్యూల్ ప్రాంతంలో స్వయం పాలన కోసం హైదరాబాద్, వరంగల్, భద్రాచలం, ఆదిలాబాద్, ఇల్లందు కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో వేలాది మంది ఆదివాసులతో భారీ బహిరంగ సభలు నిర్వహించాడు. 300 గ్రామాలను, 3 లక్షల మంది ఆదివాసులను సమాధి చేయబోతున్న పోలవరం ప్రాజెక్టు మాకువద్దని అనేక పోరాటాలు కొనసాగించాడు.

1995 నుండి 2018 వరకు పార్టీ సభ్యునిగా కొనసాగుతూ పార్టీ ఇచ్చిన అన్ని పిలుపులను అమలు చేసాడు.

కా॥ జవ్వాజి గురించి చెప్పుకోవడమంటే 1995 నుండి 2018 వరకు ఆదివాసి ప్రాంతాలలో జరిగిన అన్ని పోరాటాల గురించి చెప్పుకోవడమే అతని చరిత్ర అవుతుంది. ✦

(....48వ పేజీ తరువాయి)

జాతి పోరాటాన్ని అణచడంలో భాగంగా మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కాశ్మీర్‌లో కథువాలో సంచార తెగకు చెందిన ఎనిమిదేళ్ళ బాలిక అసిఫాపై బీజేపీ కార్యకర్తలు ఆ తెగ ప్రజల్ని భయపెట్టి పారదోలడం లక్ష్యంగా అత్యాచారం చేసి హత్య చేసారు. ఈ సంఘటన దేశ వ్యాపితంగా సంచలనం రేపింది. ఒడిస్సాలో కుందిలిలో సీఆర్‌పీఎఫ్ పోలీసులు ఒక యువతిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన లాంటివి నిత్యం ఎక్కడో ఒక చోట వింటూనే ఉన్నాం.

ఒక పక్కన ఎస్‌సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి తూట్లు పొడిచి వారికి రక్షణను లేకుండా చేస్తూ మరో పక్కన అత్యాచారాలను అధికం చేస్తున్నారు. హర్యానాలో దళిత బిడ్డల సజీవ దహనం, దేశమంతా జరుగుతున్న దళిత స్త్రీలను అవమానించి అత్యాచారాలు చేయడం లాంటివి సాధారణంగా మారాయి. ముజఫర్‌నగర్‌లో ముస్లిం కుటుంబాలపై దాడులు చేసి 42 మందిని హత్యచేసారు. ఎందరో స్త్రీలపై లైంగిక అత్యాచారాలు చేసారు. పసిపిల్లలను చంపేశారు. 50 వేల మంది ముస్లిం కుటుంబాలకు చెందిన వాళ్ళు నెలల తరబడి ప్రాణభయంతో ఇల్లువాకిలి వదిలి బిక్కు బిక్కు మంటూ బతకాల్సి వచ్చింది.

తమ భావాలకు భిన్నమైన భావాలను మాట్లాడితే జాతి వ్యతిరేకులుగా రాజద్రోహులుగా ముద్రలు వేసి శిక్షలు విధించే స్థితికి హిందూ మతోన్మాద శక్తుల చర్యలు పెరిగిపోయాయి. సంఘ్ పరివార్ శక్తులను గౌరీ లంకేశ్ సాహసోపేతంగా ఎదుర్కొన్నందుకు ఆమెను హత్యచేసారు. మేధావుల హత్యలు, ఉద్యమకారుల నిర్బంధం, వారిపై కుట్ర కేసులు అన్నీ హిందూ మతోన్మాద చర్యలే.

మన దేశంలో హిందూమతం ప్రబల మతమే అయినప్పటికీ అనేక మతాలకు నిలయమైన మన దేశంలో దాదాపు రెండువేలకు పైగా కులాలు, పలు జాతులు, నాలుగు వందలకు పైగా ఆదివాసీ తెగలు సహజీవనం చేస్తున్నాయి.

శ్రామిక కులాల మహిళలు సామాజిక శ్రమలో ఎంతగా పురుషులతో పాలుపంచుకుంటున్నప్పటికీ రాజకీయ, మత, సాంస్కృతిక విషయాలలో మాత్రం వారి పాత్ర తక్కువేనని చెప్పవచ్చు. శ్రామిక మహిళలలో వుండే స్వతంత్రతను, వ్యక్తిత్వాన్ని వెలికి తీసి వారిలో అణచబడి ఉండే ఆత్మవిశ్వాసాన్ని తెగింపుగా మలచాలంటే హైందవం బిగించిన సంకెళ్ల గుట్టు వారికి విప్పి చెప్పాలి. శ్రామికుల మధ్య వర్గ ఐక్యతకు భంగకరంగా ఉన్న హిందుత్వ కుట్రలను బట్టబయలు చేయాలి. వర్తమాన పార్లమెంటరీ రాజకీయాల పంచాయితీ వ్యవస్థలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పటికీ మహిళలను ఆ రాజకీయాలలో నియంత్రించేది పురుషులే.

భారత పాలకవర్గాలు రాజ్యాంగంలో ఏం రాసుకున్నా అవన్నీ హిందూమతాన్ని ఆచరించేవేనన్న విషయం జగద్విదితమే. రాజ్యాంగ పీఠికలో లైంగిక సమానత్వంతో పాటు సామ్యవాదం, లౌకికవాదం పేర్కొన్నప్పటికీ హైందవాన్ని ఆచరించే పాలకవర్గాలు, ఎంతో చలాకీగా సెక్యులర్‌కు "సర్వమత సమభావన" అనే వ్యాఖ్యానాన్ని చేర్చి ఆచరణలో బ్రాహ్మణీయ హిందుత్వను ఎత్తి పడుతున్నాయి. 2014లో కేంద్రంలో ఎలాంటి దాపరికాలు అవసరం లేని కరుడుగట్టిన హిందుత్వ శక్తులు అధికారంలోకి వచ్చాయి. బీజేపీ పాలనలో దేశం హిందుత్వ శక్తుల దాడులతో అట్టుడుకిపోతోంది.

పీడిత ప్రజలపై రాజకీయ ఆధిపత్యం, తెగ ఆధిపత్యం, మత ఆధిపత్యం వుండగా మహిళలపై అదనంగా పురుషాధిపత్యం కొనసాగుతోందని కా.మావో చెప్పాడు. మన దేశంలో తెగ వ్యవస్థలోనూ, కులవ్యవస్థలోనూ పితృస్వామ్య సంకెళ్లలో మహిళ బందీగా వుంది. వర్తమాన పాలకులు చాతుర్వర్ణ వ్యవస్థను ఎత్తిపట్టిన భగవద్గీతను రాజ్యాంగంగా ప్రకటించే కుట్రలలో నిమగ్నమై వున్నారు. 80 శాతం హిందువుల భారతాన్ని వందశాతం హిందువుల భారతంగా మార్చాలని సంఘ్ పరివార్ శక్తులు పదేపదే రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తూనే ఉన్నాయి. ఇవన్నీ మత మైనారిటీల అస్తిత్వానికి ఎంతటి ప్రమాదకరంగా తయారయ్యాయో 2002లో గుజరాత్ ముస్లిం ప్రజలపై సాగిన మారణకాండ, దేశంలో ఏదో ఓ మూల నిరంతరం జరిగే దాడులు తెలియజేస్తున్నాయి.

హిందూ మహిళలను పిల్లలు కనే యంత్రాలుగా, ఇంటి చాకిరి చేసే యంత్రంగా పరిగణించే ఈ కరడుగట్టిన హిందుత్వవాదులు మరోవైపు ఇస్లాం మహిళల ఉద్ధరణ ముసుగులో ప్రజాస్వామిక చర్చ అంటూ ముమ్మారు తలాక్‌పై చట్టాన్ని రూపొందించడానికి ఎడతెగని ప్రయత్నాలు చేస్తున్నారు.

వర్గసమాజం అంతమైతేనేగాని మతం అంతరించిపోదు. భారత సమాజంలో హిందుత్వం ఊడలు దిగిన మతం. దోపిడి కొనసాగినంత వరకూ మతం కొనసాగుతుంది. సామాజికంగా మహిళ దోపిడీ వ్యతిరేక పోరాటంలో ప్రధానంగా పాల్గొంటూ పితృస్వామ్య వ్యతిరేక చైతన్యాన్ని పెంచుకోవాలి, పితృస్వామ్యంతోనూ పోరాడాలి.

ఎదుగుతోన్న బిడ్డల రెక్కలను కత్తిరించకుండా ఎగురనివ్వాలనీ, ఆడపిల్లలను కాపాడాలనీ, వారిని చదివించాలనీ, పురుషులతో సమాన హోదా ఇవ్వాలనీ ప్రచార, ప్రసార సాధనాలతో ఊదరగొడుతూనే, సామ్రాజ్యవాద అనుకూల భారత పాలక హిందుత్వ శక్తులు మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలలో నవయవ్వన ప్రాయంలోకి అడుగిడుతున్న ఆడబిడ్డల జీవితాలను చిదిమేస్తున్నాయి. అయినా ఆ ఆదివాసీ వీరాంగనలు వెరవడం లేదు. పురుషులకు దీటుగా విప్లవోద్యమంలో చేరుతూ రోజు రోజుకూ తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ నేడు సరిసమానంగా నిలుస్తున్నారు.

ఇది పోరాడే సమయం. నిన్నటి కన్నా మరింత దృఢంగా పోరాడే సమయమిది. పోరాడకుండా విముక్తి లేదని గట్టిగా నినదిద్దాం. భూస్వామ్య-సామ్రాజ్యవాదానికి గోరీ కడుదాం. బ్రాహ్మణీయ హిందుత్వ సంకెళ్లను తెంచుకుందాం. ✦

# బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడికి వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళదాం!

దోపిడీ పీడనల నుంచి విముక్తి కోసం పోరాడిన శ్రామిక మహిళల సంకల్ప దినం మార్చ్ 8. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఫ్యాక్టరీలలో కార్మికులయిన శ్రామిక మహిళలు తమ హక్కుల సాధన కోసం ప్రదర్శనలు చేయనారంభించారు. మహిళా కార్మికుల ప్రథమ మహాసభ 1909 ఫిబ్రవరి 28వ తేదీన జరిగింది. 1910లో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాయకురాలు కామ్రేడ్ క్లారా జెట్కిన్ నాయకత్వంలో కోపెన్‌హాగెన్‌లో 17 దేశాల నుంచి వచ్చిన 99 మంది ప్రతినిధులతో సోషలిస్టు మహిళల అంతర్జాతీయ మహాసభ జరిగింది. ఈ మహాసభలో మార్చ్ 8ని అంతర్జాతీయ దినంగా జరపాలని నిర్ణయించారు.

మన దేశంలోనూ మహిళల పోరాటానికి సుదీర్ఘ చరిత్ర వుంది. నేడు మహిళలు పితృస్వామ్య వ్యతిరేక పోరాటాల్లోనే కాక, అనేక ప్రజాస్వామిక, జాతి విముక్తి పోరాటాల్లోనూ చురుకైన పాత్ర వహిస్తున్నారు. అన్నింటికంటే మించి నిజమైన మహిళా విముక్తి సమసమాజ స్థాపనలోనే సాధ్యమనే సైద్ధాంతిక అవగాహనతో వర్గ పోరాటంలో భాగమై, సాయుధ మార్గాన తమ వర్గ సోదరులతో భుజం భుజం కలిపి ముందుకు నడుస్తున్నారు. ఉద్యమించే మహిళలకు మార్చి 8 అంటే ఒక ప్రేరణ, స్ఫూర్తి, ఉత్తేజం. అందుకే ప్రతి సంవత్సరం మార్చి 8ని సమరోత్సాహంతో జరుపుకుంటూ ఆ వారసత్వాన్ని ఎత్తిపడుతామని ప్రతిన పూనుతున్నారు. ఈ సంవత్సరం మార్చి 8 సందర్భంగా సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఎక్కుపెట్టాల్సిందిగా పిలుపునిచ్చింది.

మనుస్మృతి బ్రాహ్మణీయ హిందూ మతోన్మాద రాజ్యం మనుస్మృతి భావజాలంతో దళిత, ఆదివాసీ, మహిళల మీద పెత్తనం, దౌర్జన్యాలకు పూర్తిగా అవకాశం ఇస్తూ, 'దళితులు, ఆదివాసులు, మహిళలు పీడన కోసమే ఉన్నారు' అంటూ వారి మీద జులుం, అత్యాచారాలను పూర్తిగా అనుమతించింది. వేదకాలం నుంచి నేటి వరకు శ్రామిక ప్రజల మీద బ్రాహ్మణీయ కుల పీడన అమలవుతున్నది. మనువు వారసులైన మోహన్ భాగవత్, నరేంద్ర మోదీ, అమిత్‌షా త్రయం భారతీయ సమాజాన్ని పూర్తిగా కాషాయీకరణ చేస్తూ మనుస్మృతిని భారత రాజ్యాంగంగా, భారతదేశాన్ని హిందూ రాజ్యంగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా సంఘటితమై ఉద్యమించవలసిన అవసరం ఉంది.

వర్గ సమాజం ఆవిర్భవించిన నాటి నుంచి మహిళను ద్వితీయ స్థానానికి తోసివేశారు. క్రమేపీ సామాజిక శ్రమకు మహిళ దూరమయింది. ఈ క్రమంలోనే ఆస్తితో పాటుగా సంతానం మీద కూడా హక్కు కోల్పోయింది. మనువు రూపొందించిన సూత్రాల ప్రకారం స్త్రీ పుట్టుకతో అబల. ఆమె స్వతంత్రంగా ఉండరాదు. పురుషుని గొడుగు నీడలోనే ఆమె జీవితం సాగాలి. పురుషుడికి అన్ని విధాల సేవ చేయాలి. అదే ఆమె ధర్మం, విధి. మనుస్మృతి వర్ణవ్యవస్థని ఒక పటిష్టమైన సిద్ధాంతంగా చేసింది. ఆనాటి రాజ్యాంగయంత్రం వర్ణవ్యవస్థకి దివ్యత్వాన్ని కల్పించింది. స్త్రీలు ఆయా వర్ణధర్మాన్ని అనుసరించి పూర్తిగా మగపెత్తనంలో ఉండాలి. శీలమే ఆమెకు ప్రాణం. ఆమెకు ఏ పనీ స్వతంత్రంగా చేసే అర్హత లేదు. స్త్రీలు సంతానం కోసమే సృష్టించబడ్డారు.

భారతీయ సమాజం మీద హిందుత్వ ఆధిపత్యం ఉన్నది. ఇది వేళ్లూనుకుని ఉన్నది. దోపిడీ ఉన్నంత కాలం మతం కూడా కొనసాగుతుంది. మతం మనిషి విశ్వాసాల మీద ఆధారపడి ఉంటుంది. దోపిడీ వర్గం మతాన్ని సాధనంగా ఉపయోగించుకుంటుంది. మతం మత్తు నుంచి బయటకు తీసుకురావడానికి ప్రజలను ముందుగా దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో సంఘటితం చేయాలి. మహిళలు ప్రధానంగా దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో భాగమై పితృస్వామ్యానికి వ్యతిరేకంగా చైతన్యం పెంపొందించుకోవాలి. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి.

నేడు భారతదేశంలో పీడిత ప్రజల మీద అమలవుతున్న ఆర్థిక, భావజాల దోపిడీకి సైద్ధాంతిక పునాది మనుస్మృతే. మహిళల కట్టూ-బొట్టూ విషయంలో మనువు చాలా విషయాలే రాసిపెట్టాడు. స్వంత ఆస్తిని నిలపడంలో భాగంగా మహిళల పవిత్రతకు, నైతికతకు పెద్ద పీట వేశాడు. బాల్య వివాహాలను ఎత్తిపట్టాడు. స్త్రీ-పురుష సంబంధాలలో కుల కట్టడులను అతిక్రమించిన వారికి భయంకరమైన శిక్షాస్మృతిని రూపొందించాడు.

శ్రామిక కులాల ముఖ్యంగా అంటరానివిగా పరిగణించబడే కులాల మహిళలపై బహిరంగంగానే భూస్వాముల లైంగిక దోపిడి జరిగేది. అగ్రకుల దొరబాబులకు తమ లైంగిక వాంఛలు తీర్చుకోవడంలో కులం-అస్పృశ్యత అడ్డొచ్చేది గాదు. ఇప్పుడు రాజ్యం అండదండలతో జల్, జంగల్, జమీన్, ఆత్మగౌరవం, అధికారం కొరకు పోరాడుతున్న వందలాది ఆదివాసీ యువతులూ, మహిళలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు అసంఖ్యాక అత్యాచారాలకు పాల్పడుతున్నారు. కాశ్మీర్

*(మిగతాది 47వ పేజీలో...)*